www.velthuru.com

RNI TEL TEL/ 2019 / 78609

రంగారెడ్డి

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

మంగళవారం 22 ఏప్రిల్ 2025

సంపుటి :06 సంచిక : 321 , పేజీలు : 12 వెల:రూ.5/-

తెలుగు దినపత్రిక

TELANGANA, ANDHRA PRADESH



## తెలుగు రాష్ట్రాల జడ్జీల బదిలీ

**హైదరాబాద్,ఏప్రిల్21( వెలుతురు):** ఏపీ, తెలంగాణ హైకోర్టుల న్యాయమూర్తుల బదిలీ జరిగింది. ఈమేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సుల మేరకు తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ కె.సురేందర్ మద్రాస్ హైకోర్టుకు.. జస్టిస్ పి.శ్రీసుధ కర్ణాటక హైకోర్టుకు బదిలీ అయ్యారు. ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.మన్మథరావును కర్ణాటక హైకోర్టుకు బదిలీ చేశారు.

## పోప్ ఫ్రాన్సిస్ కన్నుమూత

- ఇటీవలే ఆస్పత్రి నుంచి విడుదల
- సంతాపం తెలిపిన ప్రపంనేతలు
- ప్రధాని మోడీ, తెలుగు రాష్ట్రాల సిఎంల సంతాపం



**న్యూఢిల్లీ,ఏప్రిల్21( వెలుతురు):** వాటికన్ సిటీలో పోప్ ఫ్రాన్సిస్ సోమవారం ఉదయం మృతి చెందారు. కేథలిక్‌ల అత్యున్నత మత గురువు పోప్ ఫ్రాన్సిస్ (88) ఇటలీ కాలమానం ప్రకారం సోమవారం ఉదయం 7.35కు కన్నుమూశారు. ఆయన గత

2 లో..

## ప్రజాసంక్షేమం లక్ష్యంగా నిర్ణయాలు

- ప్రజల జీవితాలు ప్రభావితం చేసేలా చర్యలు
- సివిల్ సర్వీసెస్ డేలో ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ,ఏప్రిల్21( వెలుతురు):** తమ ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు దేశ ప్రజల వెయ్యేళ్ల భవిష్యత్తును ప్రభావితం చేస్తాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. తాము తసీఉకుంటున్న నిర్ణయాలు దేశాభివృద్ధిని కాంక్షించి తీసుకుంటున్నాయేనని అన్నారు. సమగ్ర అభివృద్ధి అంటే దేశంలోని ఏ గ్రామం, కుటుంబం, ఒక్క పౌరుడు కూడా వెనకబడి ఉండకూడదని అర్థం. ఎన్డీయే ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు

2 లో..

## మజ్లిస్ కోసమే పోటీకి బీఆర్ఎస్ దూరం

- ఏ ప్రాతిపదికన పోటీకి దూరంగా ఉన్నారో చెప్పాలి
- మీడియా సమావేశంల కిషన్ రెడ్డి విమర్శలు



**హైదరాబాద్,ఏప్రిల్21( వెలుతురు):** నగరంలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలో భారాస ఎందుకు పోటీ చేయడంలేదో ఆ పార్టీ అధినేత కేసీఆర్ చెప్పాలని కేంద్రమంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. అత్యధిక ఓట్లు ఉన్నా ఏ ప్రాతిపదికన పోటీ చేయడం లేదో చెప్పాలన్నారు. నాంపల్లిలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. కెసీఆర్‌కు తమ పార్టీ కార్పొరేటర్లపై నమ్మకం లేదని.. ఎమ్మెల్సీ ఎన్నికల ఓటింగ్‌కు వెళ్లొద్దని వారికి చెబుతున్నార న్నారు. మజ్లిస్‌తో కాంగ్రెస్ కుమ్మక్కైందని

3 లో..

## భారత్ చేరుకున్న జెడి వాన్స్

- ప్రధాని మోడీతో ప్రత్యేకంగా సమావేశం



**న్యూఢిల్లీ,ఏప్రిల్21( వెలుతురు):** భారత పర్యటనకు వచ్చిన అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ దిల్లీ వేదికగా

2 లో..



2 లో..

## మధిర లో భారీ ఉద్యోగ మేళా

-పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి భట్టి

- 5 వేల మందికి ఉద్యోగ అవకాశాలు

# రాష్ట్రంలో పెట్టు బడులకు అపార అవకాశాలు

- జపాన్ లో జరిగిన వరల్డ్ ఎక్స్‌పో-2025
- రాష్ట్రంలో పెట్టు బడి అవకాశాలను ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి
- రాష్ట్రంలో ఫ్యూచర్ సిటీ ని 30 వేల ఎకరాల్లో అభివృద్ధి



**(రాపర్తి భాస్కర్ గౌడ్)**
**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఏప్రిల్ 21:**

తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడుల ఆకర్షణలో మరొక మైలురాయిగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జపాన్‌లో జరిగిన వరల్డ్ ఎక్స్‌పో 2025 వేదికగా రాష్ట్ర పెట్టుబడి అవకాశాలను ప్రపంచానికి చాటి చెప్పారు. ఒసాకాలో జరిగిన ప్రతిష్ఠాత్మక ఎక్స్‌పో 2025 లో ముఖ్యమంత్రి సారథ్యంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం భాగస్వామిగా



పాల్గొంది. వివిధ రంగాలకు చెందిన వ్యాపారవేత్తలు, పారిశ్రామిక వేత్తలతో విడివిడిగా సమావేశ మయ్యారు. పెట్టుబడులకు రాష్ట్రంలో ఉన్న అపార అవకాశాలను వారితో సుదీర్ఘంగా చర్చించారు. ఈ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, వరల్డ్ ఎక్స్‌పో 2025లో భారతదేశం నుంచి మొట్టమొదటిగా పాల్గొన్న రాష్ట్రంగా తెలంగాణ

2 లో..

## అదిలాబాద్ రిమ్స్ సూపర్ స్పెషాలిటీలో గ్యాస్ట్రాలజీ ఓపి సేవలను ప్రారంభించిన పార్లమెంట్ సభ్యులు గేడం నగేష్, శాసనసభ్యులు పాయల్ శంకర్



3 లో..

## జూన్ 2 నాటికి భూభారతి పైలట్ మండలాల్లో భూ సమస్యల పరిష్కారం

- వచ్చేనెల నుంచి గ్రామపరిపాలనా అధికారులు
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**వెలుతురు హైదరాబాద్ / నల్గొండ/ రంగారెడ్డి ఏప్రిల్ 21:**

భూభారతి చట్టం ద్వారా రాష్ట్రంలోని భూ సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. భూభారతి పేదలు, బడుగు, బలహీన వర్గాలు, రైతులకు, భూములున్న ఆసాముల కోసం తీసుకొచ్చిందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన తెలంగాణ భూ భారతి- 2025 చట్టంపై నిర్వహిస్తున్న అవగాహన సదస్సులలో భాగంగా సోమవారం నల్గొండ జిల్లా చందంపేట మండలం, రంగారెడ్డి జిల్లా ఇబ్రహీం



పట్నం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులకు మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ భూ

2 లో..

## అవమానాలే సోపానాలుగా మార్చుకున్న మహనీయుడు

# అంబేద్కర్ ... మనందరికీ దేవుడు

- దళితులకే పరిమితం చేయడం సరికాదు
- ఆయన జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకం
- అంబేద్కర్ పడినన్ని అవమానాలు మరెవరూ ఎదుర్కోలేదు
- అన్నీ అధిగమించి అనుకున్న లక్ష్యానికి చేరిన మహనీయుడు
- చదువునంతా దేశానికి ధారపోసిన గొప్పనేత
- అంబేద్కర్ ను అడుగడుగునా అవమానించిన పార్టీ కాంగ్రెస్



**కరీంనగర్ వెలుతురు ఏప్రిల్ 21:** భారతదేశ చరిత్రలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఎదుర్కొన్న అవమానాలు మరెవరూ ఎదుర్కోలేదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఎన్ని అవమానాలు ఎదురైనా, అడుగడుగునా హేళనకు గురైన వాటినే సోపానాలుగా చేసుకుంటూ అనుకున్న లక్ష్యానికి చేరుకోవడంతోపాటు తన చదువునంతా సమాజ శ్రేయస్సుకు, అణగారిన వర్గాల అభ్యున్నతికి ధారపోసిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. చిన్న సమస్య, అవమానాలు ఎదురైతే లక్ష్య సాధన నుండి పక్కకు తప్పుకుంటున్న నేటి తరానికి అంబేద్కర్ జీవితమే స్ఫూర్తిదాయకమన్నారు. అంబేద్కర్ ను దళిత జాతికే పరిమితం చేయాలని కాంగ్రెస్ కుట్ర చేసిందన్నారు. నిజానికి భరత జాతికి అంబేద్కర్ దేవుడని అభివర్ణించారు. ఆ మహనీయుడి చరిత్రను నేటి తరానికి తెలియజేసేందుకే సామాజిక సమరసత దినోత్సవాల పేరుతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని బీజేపీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్ లోని శుభమంగళ గార్డెన్స్ లో నిర్వహించిన 'సెమినార్' లో బండి సంజయ్ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో బండి సంజయ్ తోపాటు మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, మాజీ మేయర్ సునీల్ రావు, మానేరు అనంతరెడ్డి, దేవేందర్ రావు, అడవి కుమార్, డాక్టర్

2 లో..

## తెలంగాణను కాపాడుకోవడమే మన లక్ష్యం

- కెసిఆర్‌కు, కార్యాకర్తలకు మధ్య వారధిగా ఉంటా
- ఖమ్మం నుంచి ముగ్గురు మంత్రులున్నా సున్నా
- ఎమ్మెల్సీ కవిత వెల్లడి



2 లో..



## మేడిగడ్డ బ్యారేజీ పై డ్రోన్ ఎగుర వేసిన కేసు లో కేటీఆర్ ఊరట

- కేసు ను కొట్టి వేసిన హైకోర్టు
- బీఆర్ఎస్ నేతల హర్షం

**(రాపర్తి భాస్కర్ గౌడ్)**
**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఏప్రిల్ 21:**

మేడిగడ్డ బ్యారేజీపై డ్రోన్ ఎగురవేసినందుకు కేటీఆర్ పై పెట్టిన కేసును కొట్టివేసిన రాష్ట్ర హైకోర్టు దీంతో బీఆర్ఎస్ పార్టీ నేతలు హర్షం వ్యక్తంచేశారు, కాగా మేడిగడ్డ

3 లో..

## చిన్న పిల్లల అక్రమ రవాణాపై సుప్రీం ఆగ్రహం

- ఆచూకీ లేకుండా పోయిన పిల్లలను కనిపెట్టండి
- ఢిల్లీ పోలీసులకు సుప్రీం ఆదేశాలు

**న్యూఢిల్లీ,ఏప్రిల్21( వెలుతురు):** దేశ రాజధాని ఏరియాలో ఇటీవల అదృశ్యమైన ఆరుగురు పిల్లలను రక్షించాలని ఢిల్లీ పోలీసులను సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ సందర్భంగా పిల్లల అక్రమ రవాణా పై సర్వోన్నత న్యాయస్థానం కీలక



3 లో..

## 23న టెన్త్ ఫలితాల విడుదల

**విజయవాడ,ఏప్రిల్21(ఆర్ఎన్ఎ):** పదవ తరగతి పరీక్ష ఫలితాల విడుదలకు రంగం సిద్ధమైంది. ఏప్రిల్ 23వ తేదీన ఈ పరీక్ష ఫలితాలు విడుదల చేస్తామని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ విజయ రామరాజు వెల్లడించారు. సోమవారం విజయవాడలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. అధికారిక వెబ్ సైట్, వాట్సాప్, లీప్ యాప్‌లలో ఫలితాలు చూసుకోవచ్చని వివరించారు. మార్చి 2025, ఎస్ఎస్సీ పబ్లిక్ పరీక్షల ఫలితాలు, ఓపెన్ స్కూల్ పదో

3 లో..

(మొదటి పేజీ తరువాయి..)

# పోప్ ఫ్రాన్సిస్ కన్నుమూత

కొంతకాలంగా శ్వాసకోశ సమస్యలు, డబుల్ న్యూమోనియా, కిడ్నీ సమస్యలతో తీవ్రంగా బాధపడ్డారు. ఫిబ్రవరి 14 నుంచి ఆయన 38 రోజుల పాటు ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం గత నెల డిశ్చార్జి అయ్యారు. ఆయన మృతి విషయాన్ని వాటికన్ వర్గాలు ధ్రువీకరించాయి. 2013లో పోప్ బెనిడెక్ట్ తర్వాత ఫ్రాన్సిస్ ఈ బాధ్యతలు చేపట్టారు. ఫ్రాన్సిస్ 1938లో అర్జెంటీనాలో జన్మించారు. దక్షిణ అమెరికా నుంచి ఈ పదవిని అందుకొన్న తొలి వ్యక్తి ఆయనే. తరచూ సామాజిక అంశాలపై కూడా పోపం వ్యాఖ్యలు చేస్తుంటారు. 2016లో రోమ్ బయట ఇతర మతానికి చెందిన శరణార్థుల పాదాలు కడిగారు. దీనిని ఆయన వినయం, సేవాతత్పరతకు చిహ్నంగా భావిస్తారు. పోప్ ఫ్రాన్సిస్ తన మరణానికి కొన్ని గంటల ముందు కూడా ఈస్టర్ పర్వదినాన భక్తులకు సందేశం ఇచ్చారు. వాటికన్ నగరంలోని పీటర్స్ స్క్వేర్‌లో దాదాపు 35,000 మందిని ఉద్దేశించి ఆయన ప్రపంచం కోసం సందేశం ఇచ్చారు. 'బ్రదర్స్ అండ్ సిస్టర్స్, హ్యాపీ ఈస్టర్..!' అని పోప్ స్వయంగా చెప్పారు. అనంతరం ఆయన సందేశాన్ని ఆర్చి బిషప్ డియాగో రావెలి చదివి వినిపించారు. సంక్షోభాలతో రగులుతున్న గాజా, ఉక్రెయిన్, కాంగో, మయన్మార్‌లలో శాంతి నెలకొనాలని ఆకాంక్షించారు. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ తన భార్య ఉషతో కలిసి ఈస్టర్ సందర్భంగా పోప్‌ను కలిశారు. ఈ సందర్భంగా పోప్ మూడు పెద్ద చాకొలెట్ ఈస్టర్ ఎగ్స్‌ను వాన్స్ దంపతులకు బహూకరించారు. ఆయన అనారోగ్యం పాలైన తర్వాత అంతమంది జనాల్లోకి రావడం ఇదే తొలిసారి. ప్రత్యేక వాహనంలో ప్రజల మధ్య నుంచి ఆయన ప్రయాణించడం విశేషం. మధ్యలో ఆగి పసికందులను, చిన్నారులను ఆశీర్వదించారు. ఆదివారం జరిగిన ఈస్టర్ వేడుకల్లో సైతం ఆయన పాల్గొన్నారు. ఈ మేరకు వాటికన్ సిటీ- వర్గాలు వెల్లడించాయి. పోప్ ఫ్రాన్సిస్ తన 12 ఏళ్ల వయస్సు నుంచే చర్చి, సమాజం, అట్టడుగు వర్గాల కోసం అంకితభావంతో పని చేశారు. 1936,డిసెంబర్ 17వ తేదీన అర్జెంటీనాలో పోప్ ఫ్రాన్సిస్ జన్మించారు. 2013 మార్చి 13న 266వ పోప్‌గా ఫ్రాన్సిస్ ఎంపికయ్యారు. ఆయన మృతి పట్ల ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పోప్ ఫ్రాన్సిస్ మృతికి ఆయన సంతాపాన్ని తెలిపారు. ఆయన మరణం తనను తీవ్రంగా కలత పెట్టిందన్నారు. భారత ప్రజలపై పోప్ ఫ్రాన్సిస్ ప్రేమాభిమానాలు నిత్యం నిలిచి ఉంటాయని ఆయన వ్యాఖ్యానించారు. కాథలిక్ సమాజానికి ఈ సందర్భంగా ఆయన తన సంతాపాన్ని తెలిపారు. అలాగే చిన్ననాటి నుంచి క్రీస్తు ఆదర్శాలను పోప్ ఫ్రాన్సిస్.. తనను తాను అంకితం చేసుకున్నారని వివరించారు. పేదలు, అణగారిన ప్రజలకు ఆయన సేవలందించారని గుర్తు చేశారు. దేవుని ఆలింగనంలో ఆయన ఆత్మకు శాశ్వత శాంతి లభిస్తుందని ఈ సందర్భంగా ప్రధాని మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రపంచవ్యాప్తంగా 1.4 బిలియన్ల మంది కాథలిక్కులు.. పోప్ ఫ్రాన్సిస్‌ను ఆరాధిస్తున్న సంగతి తెలిసిందే. గతేడాది ఇటలీలో జీ7 శిఖరాగ్ర సమావేశం జరిగింది. ఈ సమావేశం వేదికగా పోప్‌ను ప్రధాని మోదీ కలిసి సంగతి తెలిసిందే. అలాగే పోప్ ఫ్రాన్సిస్‌తో తనకు ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా ప్రధాని మోదీ గుర్తు చేసుకున్నారు. పోప్ మరణ వార్త ఇప్పుడే తెలిసింది. నేను ఆయన్ను నిన్నే కలిశాను. కొవిడ్ తొలినాళ్లలో ఆయన ప్రసంగాలను నేను మర్చిపోలేను. అవి చాలా అద్భుతమైనవని అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ అన్నారు. పోప్ ఫ్రాన్సిస్ మరణానికి ప్రపంచం సంతాపం తెలియజేస్తోంది. విధివంచితుల విషయంలో ఆయన ప్రేమ, మానవత్వం కేథలిక్ ప్రపంచానికి వెలుపల కూడా కొన్ని లక్షల మందిని ప్రభావితం చేసిందని ఐరోపా సమాఖ్య అధ్యక్షురాలు ఉర్సులా వాన్‌డెర్ లెయెన్ అన్నారు. పోప్ ఫ్రాన్సిస్ మరణం ప్రపంచానికి తీరని లోటు-. ఆయన కరుణ, ప్రేమకు ప్రతిరూపం. సత్యం కోసం ఎప్పుడూ నిలబడ్డారు. అన్యాయాలపై నిర్భయంగా మాట్లాడారు. పేదలు, అణగారిన వర్గాలపై చాలా శ్రద్ధ చూపించారు. మరింత శాంతియుత, దయామయ ప్రపంచాన్ని కోరుకొనే లక్షల మందికి ఆయనో స్ఫూర్తిదాత అని ప్రియాంకా గాంధీ వాద్రా అన్నారు. పోప్ ఫ్రాన్సిస్ మృతి మానవాళికి తీరని లోటు-. ఆయన మహోన్నత ఆధ్యాత్మిక వ్యక్తి. తన జీవితాన్ని చర్చి, మానవాళి సేవకు అంకితం చేశారు. సామాజిక న్యాయం కోసం అవిశ్రాంత కృషి చేశారు. ప్రపంచ శాంతి స్థాపకుడిగా పోప్ ఫ్రాన్సిస్ పాత్ర అద్భుతం అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. పోప్ ఫ్రాన్సిస్ మృతి నన్ను ఎంతో బాధించింది. ఆధ్యాత్మిక నాయకుడిగా కోట్ల మందిలో స్ఫూర్తి నింపారు. శాంతి సందేశంగా నిలిచారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల తరపున ప్రపంచ క్యాథలిక్ కమ్యూనిటీకి ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానని ఏపీ సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## ప్రజాసంక్షేమం లక్ష్యంగా నిర్ణయాలు

ప్రజల వెయ్యేళ్ల భవిష్యత్తుపై సానుకూల ప్రభావం చూపుతాయనడంలో సందేహం లేదన్నారు. టెక్నాలజీ పరుగులు తీస్తున్న ఈ కాలంలో పరిపాలన అంటే వ్యవస్థలను నిర్వహించడం కాదని వ్యాఖ్యానించారు. రాబోయే అవకాశాలను కూడా అంచనా వేయగలగాలని పేర్కొన్నారు. సివిల్ సర్వీసెస్ డే సందర్భంగా ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. దేశ యువత, రైతులు, మహిళల ఆకాంక్షలు నెరవేర్చుతూ ఉన్నతస్థాయికి ఎదిగేందుకు ఉపయోగపడతాయి. వారి అసాధారణ ఆకాంక్షలు నెరవేర్చ డానికి సాధారణంగా కృషి చేస్తే సరిపోదు. అంతే వేగంతో ప్రభుత్వం పని చేయాల్సి ఉంటుందని ప్రధాని పేర్కొన్నారు. టెక్నాలజీ పరుగులు తీస్తున్న ఈ కాలంలో పరిపాలన అంటే వ్యవస్థలను నిర్వహించడం కాదు. కొత్త అవకాశాలు సృష్టించడం. పథకాలు ప్రజలపై ఎంత ప్రభావం చూపుతాయనేది కీలకం. దాని ఆధారంగా నాణ్యమైన పాలన కొనసాగించడం సాధ్యమవుతుంది. ఈ పదేళ్లలో భారత్‌లో ఎన్నో మార్పులు జరిగాయి. పాలన పారదర్శకత, ఆవిష్కరణ ఇలా ఎన్నో రంగాల్లో కొత్త మార్క్‌ను నెలకొల్పుతోందని అన్నారు. 2023లో లో జీ20 భారత్ అతిథ్యమిచ్చిన సంగతి తెలిసిందే. నాడు 'జనభాగిదారి' విధానం ఈ కార్యక్రమాన్ని ప్రజా ఉద్యమంగా మార్చింది. యావత్ ప్రపంచ దృష్టి మన దేశంపై పడింది. కార్యక్రమాల్లో పాల్గొనడం మాత్రమే కాదు.. పలు కార్యక్రమాలను నడిపించే స్థాయికి మన దేశం చేరింది. అగ్రగామిగా నిలుస్తోంది. ఈసందర్భంగా సివిల్ సర్వెంట్లకు ఓ విజ్ఞప్తి చేయాలనుకుంటున్నా. పేదల సమస్యలను ఓపిగ్గా వినండి. వారితో సున్నితంగా వ్యవహరించండి. వారిని గౌరవించండి. పేదల సమస్య పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు.

## భారత్ చేరుకున్న జెడి వాన్స్

ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ- అయ్యారు. ఇరునేతల మధ్య వాణిజ్యం, సుంకాలు, ప్రాంతీయ భద్రతతోపాటు పలు ద్వైపాక్షిక అంశాలు చర్చకు రానున్నట్లు- సమాచారం. అమెరికా ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత జేడీ వాన్స్ భారత్ పర్యటనకు రావడం ఇదే తొలిసారి. ఆయన వెంట భార్య ఉషా వాన్స్, ముగ్గురు పిల్లలతో పాటు- ఆ దేశ ఉన్నతస్థాయి ప్రతినిధులు ఉన్నారు. సోమవారం ఉదయం దిల్లీలో దిగిన జేడీ వాన్స్ దంపతులకు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్, ఇతర అధికారులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వాన్స్ పిల్లలు మీడియా దృష్టిని ఆకర్షించారు. కుమారులు ఇవాన్, వివేక్, కుమార్తె మీరాబెల్ భారతీయ సంప్రదాయ దుస్తుల్లో కన్పించారు. అనంతరం వారు దిల్లీలోని అక్షర్‌ధామ్ ఆలయాన్ని సందర్శించారు. భేటీ అనంతరం వాన్స్ దంపతులు, అమెరికా అధికారులకు ప్రధాని మోదీ ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు. ట్రంప్ టారిఫ్ దూకుడు వేళ.. ఈ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది.

## మధిర లో భారీ ఉద్యోగ మేళా

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఏప్రిల్ 21:**

మధిర నియోజకవర్గంలో నిరుద్యోగ యువత కోసం ఉద్యోగ మేళా నిర్వహించడం జరిగిందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు,ఈ మెగా ఉద్యోగ మేళాలో పాల్గొన్న కంపెనీలకు ఉద్యోగం పొందిన యువతీ యువకులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అభినందనలు తెలియజేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధిర యువత ప్రపంచానికి నాయకత్వం వహించాలన్నారు,మధిరలో ఒక అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కళాశాల, జనరల్ పాలిటెక్నిక్ కళాశాల ఉంది వీటికి తోడుగా స్థానికంగా ఉన్న ITI కేంద్రాన్ని అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్ గా తీర్చిదిద్దుతున్నామనీ భట్టి తెలిపారు,కోరి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో గత పదేండ్లలో నిరుద్యోగుల ఆశలు ఆవిరైపోయాయని ఆయన పేర్కొన్నారు,ప్రజా ప్రభుత్వంలో మూడంచల్లో ఉద్యోగాల కల్పన చేస్తున్నామన్నారు ఒకటి ప్రభుత్వ ఉద్యోగాలు. రెండు బహుళ జాతి సంస్థలకు వనరులు ఏర్పాటు చేసి రాష్ట్ర యువతకు పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు.మూడు ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు రాజీవ్ యువ వికాసం, జాబ్ మేళాలు అని భట్టి విక్రమార్క ప్రకటించారు,5 లక్షల మంది యువతకు ఉపాధి కల్పించేందుకు హైదరాబాద్ నగరంలో మరో నాలెడ్జ్ సిటీ ఏర్పాటు చేస్తున్నామనీ చెప్పారు మధిర నియోజకవర్గంలో జాబ్ మేళా ద్వారా 5,000 మందికి ఒకేరోజు ఉపాధి కల్పన కార్యక్రమం నిర్వహించి నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడం జరిగిందని భట్టి విక్రమార్క తెలిపారు, ఈ కార్యక్రమంలో నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించి ఉద్యోగాల నియామక ప్రక్రియను చేసినట్లుగా తెలిపారు,

# అవమానాలే సోపానాలుగా మార్చుకున్న మహనీయుడు అంబేద్కర్ ... మనందరికీ దేవుడు

- భారతరత్న ఇవ్వకుండా, ఎన్నికల్లో ఓడించిన దుర్మార్గమైన పార్టీ కాంగ్రెస్
- అంబేద్కర్ చనిపోతే ఢిల్లీలో అంత్యక్రియలకు అభ్యంతరం చెప్పిన పార్టీ కాంగ్రెస్
- డెడ్ బాడీని ముంబయికి పంపి విమాన ఛార్జీలు చెల్లించాలని బిల్లు పంపిన నీచమైన పార్టీ కాంగ్రెస్
- అంబేద్కర్ చరిత్రను కనుమరుగు చేసేందుకు కాంగ్రెస్ కుట్ర
- రిజర్వేషన్లను వ్యతిరేకించిన కాంగ్రెస్ ఓట్ల కోసం ముస్లిం రిజర్వేషన్లకు కుట్ర చేసింది
- అంబేద్కర్ ఆశయాలను అమలు చేస్తున్న పార్టీ బీజేపీ
- అంబేద్కర్ చరిత్రను ప్రజలకు తెలియజేసేందుకు సామాజిక సమరత దినోత్సవాలు

గంగాధర్, రాజేందర్ రెడ్డి, సోమిడి వేణు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ చేసిన ప్రసంగ పూర్తి పాఠం వివరాలు....

అంబేద్కర్ పడిన అవమానాలు ఎవరూ పడలే. అవమానాలను అధిగమించి ఉన్నత విద్యను అభ్యసించి సమాజ మార్పుకు తీవ్రంగా యత్నించారు. అంబేద్కర్ ను దళితులకే పరిమితం చేయాలని కాంగ్రెస్ కుట్ర చేసింది. కానీ అంబేద్కర్ కొందరివాడు కాదు, అందరివాడు. సమాజానికి ఆరాధ్య దైవమయ్యాడు. అంబేద్కర్ ది అత్యున్నత గొప్ప చరిత్ర. చిన్న సమస్య వస్తే అసహనానికి లోనై లక్ష్య సాధనలో వెనక్కు వెళుతున్న నేటి తరానికి అంబేద్కర్ జీవితం స్పూర్తిదాయకం. ఆర్థిక శాస్త్రంలో పీహెచ్ డీ చేసిన తొలి భారతీయుడు మన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్. దేశానికి అద్భుతమైన రాజ్యాంగాన్ని అందించి యావత్ ప్రపంచమే గర్వించదగ్గ అత్యున్నత ప్రజాస్వామ్యానికి బాటలు వేసిన గొప్ప మేధావి. ఇయాళ మనం ఇక్కడ ఇంత స్వేచ్ఛగా మాట్లాడుకోగలుగుతున్నామంటే అది అంబేద్కర్ రాసిన రాజ్యాంగం చలువే. దళిత, బడుగు, బలహీనవర్గాల బిడ్డలంతా రిజర్వేషన్ల ఫలాలు అనుభవిస్తున్నారంటే ఆయనే కారణం. రాష్ట్రపతి, ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి పదవులుసహా ఉన్నత పదవుల్లో దళిత, బహుజన బిడ్డలు కొనసాగుతున్నారంటే ఆ మహానుభావుడు పెట్టిన భిక్షే. ఆయన లేకుంటే మనం ఏమై పోతుంటిమో, ఎంతటి దుర్భర జీవితాలను అనుభవిస్తుంటిమో తలుచుకుంటేనే భయమేస్తోంది. ఒక్క మాటలో చెప్పాలంటే.... ఆయన ఒక జ్ఞాన శిఖరం. భారతదేశ భవిష్యత్తు. ఆయన జీవితమే దేశ ప్రజలందరికీ గొప్ప సందేశం. ఆయన రాసిన రాజ్యాంగమే మనందరికీ నిరంతరం రక్ష. అంతటి గొప్ప మహనీయుడి పుట్టకనుండి చనిపోయేదాకా జీవితమంతా కష్టాలే. అడుగడుగునా అవమానాలే. అత్యంత నిరుపేద దళిత కుటుంబంలో పుట్టి తినడానికి తిండలేక అల్లాడిండు. పస్తులున్నడు. అంటరానివాడికి చదువెందుకని సమాజమంతా హేళన చేసింది. స్కూల్ వెలివేసినా, అడగడుగునా అవమానించింది. అయినా కుంగిపోలే. అదరలే. బెదరలే. అంతకంటే కసితో చదువుకున్నడు. కరెంట్ లేకపోయినా వీధి దీపాల కింద, గుడ్డి దీపాల కింద చదువుకున్నడు. ఒక్క పూట తిండి తింటూ చదువుకున్నడు. ఉన్నత విద్యకు పైసల్లేకుంటే బరోడా మహారాజ్ దగ్గర 10 ఏళ్లపాటు పనిచేస్తానంటేనే ఆ సదువుకు పైసలిస్తామంటే ఒప్పుకున్నడంటే చదువు మీద ఎంత మక్కువే అర్థమైతది. ఇయాళ ఆ చదువే మనందరికీ దారి చూపిస్తోంది. మన జీవితాల్లో వెలుగులు నింపుతోంది. అంతటి మహనీయుడిని కాంగ్రెస్ పార్టీ జీవితాంతం అనేక అవమానాలకు గురిచేసింది. బ్రిటీష్ పాలనను మించి అవమానించింది. అంబేద్కర్ ను చరిత్రను తెరమరుగు చేసేందుకే అడుగడుగునా యత్నించింది. ఆ జ్ఞాన శిఖరాన్ని దళిత జాతికే పరిమితం చేయాలని చూసింది. చరిత్ర అంటే డూప్లికేట్ గాంధీ కుటుంబానిదే అన్నట్లుగా విపరీతమైన ప్రచారం చేసుకుని ఆయనను తక్కువ చేసింది. ఆర్టికల్ 370 దేశానికి మంచిది కాదని, ఒకే దేశానికి రెండు చట్టాలు కరెక్ట్ కాదని అంబేద్కర్ తీవ్రంగా వ్యతిరేకిస్తే ఆయనను అవమానిస్తూ ఆ ఆర్టికల్ ను ఆమోదించింది. హిందూ స్మృతి బిల్లును ఆమోదించింది. హిందూ కోడ్ బిల్లును ప్రవేశపెడితే అడ్డు తగిలి అవమానించింది. కాంగ్రెస్ తీరుతో విసిగిచెంది రాజీనామా చేసి బయటకొచ్చి ఎన్నికల్లో పోటీ చేస్తే కమ్యూనిస్టులతో కలిసి రెండుసార్లు అంబేద్కర్ ను ఓడించింది. డూప్లికేట్ గాంధీ కుటుంబ సభ్యులైన నెహ్రూ, ఇందిరా, రాజీవ్ గాంధీలకు భారతరత్న ఇచ్చుకుంది. కానీ ఆ అంబేద్కర్ మహాశయుడికి ఇవ్వకుండా, ఆయనను ఓడించిన కజ్రోల్కర్‌కు పద్మభూషణ్ అవార్డు ఇచ్చి తీవ్రమైన మానసిక క్షోభకు గురి చేసింది. దళితుడిగా పుట్టడమే పాపమైందనే బాధతో బౌద్ధ మతాన్ని స్వీకరించేలా చేసింది. చివరకు అంబేద్కర్ చనిపోతే కూడా దేశ రాజధాని ఢిల్లీలో అంత్యక్రియలు జరగనీయకుండా అడ్డుకుంది. మృతదేహాన్ని ముంబయికి తరలించింది. ఆ మృతదేహాన్ని పంపినందుకు విమాన చార్జీలు చెల్లించాలంటూ పుట్టెడు దు:ఖంలో ఉన్న అంబేద్కర్ కుటుంబ సభ్యులకు రశీదు పంపి ఘోరంగా అవమానించింది. పార్లమెంట్ సెంట్రల్ హాల్లో అంబేద్కర్ చిత్రపటాన్ని ఉంచేందుకు కూడా నిరాకరించింది. ఎందుకంటే అంబేద్కర్ కు పేరొస్తది, భావితరాలు ఆయననే స్మరించుకుంటే డూప్లికేట్ గాంధీ కుటుంబ చరిత్ర తెరమరుగైపోతుందనే భయంతోనే కాంగ్రెస్ ఇదంతా చేసింది.

**ఎస్సీ, ఎస్టీ, బీసీలకు కాంగ్రెస్ చేసిన ద్రోహం...**

కాంగ్రెస్ పాలనలోనే ఎస్సీ, ఎస్టీలపై అనేక అఘాయిత్యాలు జరిగాయి. అంబేద్కర్ రిజర్వేషన్లను ప్రతిపాదిస్తే ఇది సరికాదని నెహ్రూ అన్నడు. విద్యా, ఉద్యోగాల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని మండల్ కమిషన్ చేసిన సిఫార్సులను ఆమోదించుండా బీసీలను అవమానించింది. "రిజర్వేషన్లు మన సమాజాన్ని అస్తవ్యస్తం చేస్తాయని చెప్పడమే కాకుండా లోక్ సభలో ఈ రిజర్వేషన్లను రాజీవ్ గాంధీ తిరస్కరించారు. ఓబీసీ రిజర్వేషన్లను ప్రతిపాదించిన కాకా కలేల్కర్ కమిషన్ సిఫార్సులను కాంగ్రెస్ తిరస్కరించింది. ఆశ్చర్యమేందంటే రిజర్వేషన్లను వ్యతిరేకించిన కాంగ్రెస్ పార్టీ ముస్లింలకు మతపరమైన రిజర్వేషన్లు కల్పించేందుకు కుట్రలు చేసింది. మైనారిటీ సంతుష్టీకరణ కోసం మైనారిటీ విద్యా సంస్థలకు అనేక మినహాయింపులిచ్చింది. మైనారిటీ విద్యా సంస్థల్లో అందులో ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లను నిషేధించింది.

**అంబేద్కర్ పట్ల బీజేపీకి ఉన్న నిబద్ధత...**

అంబేద్కర్ కు భారతరత్న అవార్డు వచ్చేలా చేసిన పార్టీ బీజేపీ. అంబేద్కర్ జయంతి రోజు రాష్ట్రీయ సమరసత దినంగా ప్రకటించి 120 దేశాల్లో జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నాం. పంచతీర్థాలను అభివృద్ధి చేసినం. పార్లమెంటులో అంబేద్కర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసినం. సుప్రీంకోర్టు, న్యాయమంత్రిత్వ శాఖలో విగ్రహం ఏర్పాటు చేసినం. నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవంగా ప్రకటించినం. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ నారీ శక్తి వందన్ బిల్లును ప్రవేశపెట్టినం. ఆర్టికల్ 370ని రద్దు చేసినం. (జాతీయ బీసీ కమిషన్) కి రాజ్యాంగ బద్ధత కల్పించినం. దళిత, ఆదివాసీలకు రాష్ట్రపతిగా చేసినం. 12 మంది దళితులకు, 27 మంది ఓబీసీలకు, 8 మంది మహిళలకు కేబినెట్ లో చోటు కల్పించినం. ఏటా 1.25 లక్షల మంది దళితులను పారిశ్రామికవేత్తలుగా మారుస్తున్నం. అంబేద్కర్ ఆశయాలను అమలు చేస్తూ ఆయన అడుగు జాడల్లో నడుస్తున్న ఏకైక పార్టీ కూడా బీజేపీయే.

# జూన్ 2 నాటికి భూభారతి పైలట్ మండలాల్లో భూ సమస్యల పరిష్కారం

సమస్యల పరిష్కారానికై రాష్ట్రంలోని 4 మండలాలను పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకోవడం జరిగిందని, ఈ నెలాఖరునాటికి ఈ పైలెట్ ప్రాజెక్టు పూర్తవుతుందన్నారు. వచ్చే నెల 1 నుంచి గ్రామపరిపాలనాధికారుల నియామక చర్యలు ప్రారంభమవుతాయని మంత్రి గారు తెలిపారు. జూన్ 2 నుండి ఈ పైలెట్ మండలాలలో వ్యవసాయ భూముల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించనున్నామని తెలిపారు. మే 1 నుండి అన్ని జిల్లాలలో ఒక మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకోనున్నామని, అత్యంత వెనుకబడిన చందంపేట మండలాన్ని కూడా పైలెట్ మండలంగా తీసుకునే విషయమై ఆలోచిస్తామని తెలిపారు. జూన్ 2 నుండి ప్రతి గ్రామానికి తహసిల్దార్ స్థాయి అధికారులు గ్రామానికి వచ్చి భూ సమస్యల పై దరఖాస్తులు తీసుకుంటారని, రైతులు ఒక రూపాయి కూడా చెల్లించకుండా రెవెన్యూ సమస్యలను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. రైతుల భూముల సర్వే కోసం 6000 మంది లైసెన్స్ సర్వేయర్లను నియమించనున్నామని, ప్రతి గ్రామానికి ఒక గ్రామ పరిపాలన అధికారి చొప్పున 10695 మందిని వచ్చే నెల మొదటివారం నుండి పంపించనున్నామని ఆయన వెల్లడించారు. ప్రతి మనిషికి ఆధార్ లాగే భూదార్ కార్డు ను ఇచ్చి ఖాతా నెంబర్ ను ఇవ్వనున్నమన్నారు. గతంలో భూములు అమ్మిన, కొన్న మ్యాపింగ్ లేదని, ఇకపై రాష్ట్రవ్యాప్తంగా భూమి రిజిస్ట్రేషన్ సమయంలోనే సర్వే మ్యాప్ ను తప్పనిసరిగా ఏర్పాటు చేసేలా చట్టంలో తీసుకురావడం జరిగిందని వెల్లడించారు. సాదా బైనామాలకు ధరణిలో ఎలాంటి అవకాశం లేదని,భూ భారతిలో దీనిని పరిష్కరించనున్నామని, తొమ్మిది లక్షల 26 వేల సాదా బైనామా దరఖాస్తులున్నాయని ,వాటిలో న్యాయమైన వాటిని పరిష్కరిస్తామని తెలిపారు. ప్రతి పేద వాడి కన్నీళ్లు తుడిచేందుకు తీసుకువచ్చిన చట్టం భూ భారతి చట్టం అని, ఈ చట్టాన్ని అధికారులు పకడ్బందీగా అమలు చేయాలని, చట్టాన్ని బాగా అమలు చేసి ప్రజలకు ఉపయోగపడే చట్టంగా చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. గతంలో పట్టాలిచ్చిన డి- లిమిటేషన్ ఫారెస్ట్ భూములను పరిశీలించి, ఎవరికి ఎంత భూమి ఉందో నిజంగా సాగులో ఉన్న రైతులకు పట్టాలు ఇస్తామని తెలిపారు. పునరావాసకాలనీల ఏర్పాటు సందర్భంగా, ఒక చోట నుండి మరోచోటికి రైతులు వెళ్లిన సందర్భంలో రైతులకు ఇచ్చిన భూముల డీ లిమిటేషన్ విషయంలో ఇప్పటివరకు ఇబ్బందులు పడ్డారని, అలాగే డీ నోటిఫికేషన్ భూముల విషయంలో కూడా ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ధరణి సమయంలో ప్రభుత్వం వద్దకు ప్రజలు వెళ్లాల్సి వచ్చేదని, వీటన్నిటికీ పూర్తిగా న్యాయం జరిగేలా భూ భారతి లో ప్రణాళికలు రూపొందించడం జరిగిందని ఆయన తెలిపారు. తమది సమస్యలను పరిష్కరించే ప్రభుత్వమని చేతల ద్వారా నిరూపిస్తున్నామని మంత్రి వెల్లడించారు. సమాశంలో క శాసనసభ్యులు బాలునాయక్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం , జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తదితరులు ప్రసంగించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి ,జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ ,దేవరకొండ అదనపు ఎస్ పి మౌనిక, ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# రాష్ట్రంలో పెట్టు బడులకు అపార అవకాశాలు

నిలిచిందని, ఇది గర్వకారణమని తెలిపారు. తెలంగాణ %-% జపాన్ మధ్య ఉన్న చారిత్రక స్నేహ బంధాన్ని దీర్ఘకాలిక భాగస్వామ్యంగా తీర్చిదిద్దుకుందా మని పిలుపునిచ్చారు. కొత్త ఆవిష్కరణలతో భవిష్యత్తు ప్రణాళికలను రూపుదిద్దుకునే దిశగా కలిసి పనిచేయాలనే ఆకాంక్షను వ్యక్తం చేశారు.సులభతర పారిశ్రామిక విధానం, స్థిరమైన పాలన, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు తెలంగాణకు పెట్టుబడులకు ఆకర్షణగా నిలుస్తున్నాయని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. "హైదరాబాద్‌కు రండి, మీ ఉత్పత్తులు ఇక్కడ తయారు చేయండి. భారత మార్కెట్‌తో పాటు ప్రపంచ దేశాలకు తెలంగాణను గమ్యస్థానంగా ఎంచుకోండి" అంటూ జపాన్ కంపెనీలను ఆహ్వానించారు.తెలంగాణ – జపాన్ మధ్య ఉన్న మంచి సంబంధాలను మరింత బలోపేతం చేస్తూ, ఒసాకా బేలో సూర్యోదయం లాంటి కొత్త అధ్యాయానికి ఇది నాంది కావచ్చని అభిప్రాయపడ్డారు. తెలంగాణ, ఒసాకా, అంతర్జాతీయంగా మిగతా భాగస్వాములతో కలసి అద్భుత భవిష్యత్తును నిర్మిద్దామని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లో 30,000 ఎకరాల విస్తీర్ణంలో 'ఫ్యూచర్ సిటీ' నిర్మాణం జరుగుతోందని పేర్కొన్నారు. ఇది ఎకో, ఎనర్జీ, స్మార్ట్ మొబిలిటీ, సర్క్యులర్ ఎకానమీ కేంద్రంగా అభివృద్ధి చెందుతుందని చెప్పారు. ఇందులో భాగంగా జపాన్‌కు చెందిన మరుబెని కార్పొరేషన్‌తో కలిసి ఒక ఇండస్ట్రియల్ పార్క్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్ చుట్టూ 370 కిలోమీటర్ల పొడవైన రీజనల్ రింగ్ రోడ్ , రేడియల్ రోడ్లు, ఔటర్ రింగ్ రోడ్ మధ్య ఉన్న జోన్‌లో ఎలక్ట్రిక్ వాహనాలు, ఎనర్జీ స్టోరేజ్, ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్లు, ఏరోస్పేస్ పరిశ్రమలకు అనుకూల వాతావరణం ఉందని తెలిపారు. అంతర్జాతీయ ఎగుమతుల కోసం సమీప ఓడరేవుతో అనుసంధా నించే డ్రై పోర్ట్‌ను తెలంగాణలో ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. మూసీ నది పునరుజ్జీవంలో భాగంగా నది పొడవునా 55 కిలోమీటర్ల అర్బన్ గ్రీన్ వే అభివృద్ధికి జపాన్ నగరాలైన టోక్యో, ఒసాకాల శ్రేష్ఠమైన అనుభవాల నుంచి నేర్చుకోవాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ, తెలంగాణ ఇప్పటికే ఐటీ, బయోటెక్నాలజీ రంగాల్లో ప్రత్యేక గుర్తింపు సాధించిందని గుర్తుచేస్తూ, ఏరోస్పేస్, ఎలక్ట్రానిక్స్, టెక్స్‌టైల్స్ రంగాల్లో పెట్టుబడులకు అనువైన వాతావరణం రాష్ట్రంలో నెలకొన్నదని వివరించారు. పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ జయేశ్ రంజన్ మాట్లాడుతూ, నైపుణ్యాల శిక్షణతో పాటు నాణ్యత, క్రమశిక్షణకు అద్దం పట్టేలా 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీ'ని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలిపారు. ఇది ఉపాధి, వ్యాపార అవకాశాలను రెట్టింపు చేస్తుందన్నారు.

# తెలంగాణను కాపాడుకోవడమే మన లక్ష్యం

**ఖమ్మం,ఏప్రిల్21( వెలుతురు):**

తెలంగాణను కాపాడటమే బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ప్రథమ కర్తవ్యమని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నుంచి తెలంగాణను కాపాడే బాధ్యత బీఆర్ఎస్ పార్టీకే ఉంటుందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు, పార్టీ కార్యకర్తలకు వారధిగా ఉంటానని స్పష్టం చేశారు. సోమవారం జరిగిన సన్నాహక సమావేశంలో కార్యకర్తల సమస్యలను కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానని, ఏ చిన్న అవసరమున్నా తనను కార్యకర్తలు సంప్రదించవచ్చని పేర్కొన్నారు. కార్యకర్తలను కాపాడు కోవడాన్ని బాధ్యతగా భావిస్తానని స్పష్టం చేశారు. అన్ని రంగాల్లో తెలంగాణను నెంబర్ వన్‌గా నిలబెట్టిన ఘనత కేసీఆర్‌ది అని ఎమ్మెల్సీ కవిత కొనియాడారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ఒక్క సెకండ్ కూడా విశ్రాంతి తీసుకోకుండా కేసీఆర్ పని చేశారని తెలిపారు. సీతారామ ప్రాజెక్టును నిర్మించి 3.5 లక్షల ఎకరాలకు కేసీఆర్ నీళ్లు అందించారని పేర్కొన్నారు. తెలంగాణకు బీఆర్ఎస్ పార్టీనే శ్రీరామ రక్ష అని అన్నారు. తెలంగాణ ఉద్యమం పుట్టిందే ఖమ్మం జిల్లా నుంచి అని చెప్పారు. 1969లో ఖమ్మంలో మొదలైన తెలంగాణ ఉద్యమం రాష్ట్రమంతా పాకిందని అన్నారు. భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్‌లో చేరిన ద్రోహి అని విమర్శించారు. భద్రాచలంలో ఉప ఎన్నిక వస్తే గెలుపు బీఆర్ఎస్ పార్టీదే అని చెప్పారు. అలాంటి ద్రోహులను చాలామందిని చూశామని.. కుట్రలను చూశామన్నారు. ఖమ్మం జిల్లా నుంచి ముగ్గురు మంత్రులున్నా మూడు పైసలు తేలేదని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఆత్మీయ భరోసా కింద నిరుపేదలకు డబ్బులు ఇవ్వకుండా కాంగ్రెస్ సర్కార్ మోసం చేసిందని విమర్శించారు. మన కళ్ల ముందే మన తెలంగాణ ఆగమవుతుంటే చూస్తూ ఊరుకోవద్దని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలను సమీకరించాల్సిన అవసరం ఉందని అన్నారు. అప్పులపై ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క విపరీతమైన అబద్దాలు చెబుతున్నారని తెలిపారు. 2004లో చచ్చిన పీనుగులా ఉన్న కాంగ్రెస్ పార్టీ బీఆర్ఎస్ తో పొత్తు పెట్టుకొని అధికారంలోకి వచ్చిందని పేర్కొన్నారు. 2004లోనే తెలంగాణ ఇచ్చేస్తామని చెప్పిన కాంగ్రెస్ పదేళ్లు ప్రజలను ఏడిపించిందని అన్నారు. వందలాది మంది బిడ్డలను పొట్టనపెట్టు-కొని తెలంగాణ ఇచ్చారు తప్పా



ఉట్టిగా ఇవ్వలేదని అన్నారు. లక్షా 60 వేల కోట్లకుపైగా అప్పు తెచ్చిన సర్కారును ప్రశ్నిస్తే బుకాయిస్తున్నారని తెలిపారు. తెచ్చిన రుణాన్ని ఏం చేశారని అడిగితే చెప్పబోమని అంటు-న్నారని పేర్కొన్నారు. తెచ్చిన అప్పులను ఎక్కడ ఖర్చు చేశారో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. 40 వేల కోట్ల విలువైన భూములను 10 వేల కోట్లకు ప్రభుత్వం తాకట్టు-పెట్టిందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. 10 వేల కోట్లతో రైతు భరోసా, రుణమాఫీ చేశామని మంత్రులు చెబుతున్నారు కానీ ఇప్పటికీ 60 శాతం మందికి రుణ మాఫీ కాలేదు, 50 శాతం మందికి రైతు భరోసా రాలేదని పేర్కొన్నారు. మరి ఈ 10 వేల కోట్లు- ఎక్కడ పోయినట్లు- అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎక్కడికక్కడ నిలదీయాలని సూచించారు. ప్రస్తుత పాలకులు చూడటానికి తెలంగాణ వ్యక్తుల్లా ఉంటారు... కానీ పనిచేసేది తెలంగాణకు వ్యతిరేకంగా అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అనేక కల్లిబొల్లి మాటలు చెప్పింది.. లేనిపోని హామీ ఇచ్చిందని తెలిపారు. అధికారంలోకి వచ్చి 16 నెలలు గడిచినా ఒక్క హామీని కూడా పూర్తిగా అమలు చేయలేదని విమర్శించారు.

# ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలు

## - మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్



**చౌటుప్పల్ వెలుతురు ఏప్రిల్ 21:**
తూప్రాంపేట్ కే ఆర్ సి ఫంక్షన్ హాల్ లో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు చెన్నూరు నరసింహారావు పదవి విరమణ అభినందన సన్మానోత్సవ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర అని మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ అన్నారు. విధి నిర్వహణలో భాగంగా మా స్వగ్రామం సంస్థాన్ నారాయణపురం గ్రామంలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేసి విద్యార్థుల, గ్రామస్తుల మన్ననలను నరసింహారావు గారు పొందారనీ అన్నారు. విద్యార్థుల మేధాశక్తిని పెంచే ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలని అన్నారు. పాఠశాల అభివృద్ధి కొరకు, పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు వారు తీసుకున్న ప్రత్యేక శ్రద్ధ, విద్యార్థులపై నిరంతరం ప్రత్యేక దృష్టి వహించిన తీరు నిజంగా అభినందనీయమని, వారి పనితీరును గుర్తించి అప్పటి ప్రభుత్వం రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రధానోపాధ్యాయ అవార్డు ఇవ్వడంతో వారి బాధ్యత మరింత పెంచిందని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు.నరసింహ రావు గారు ఎనాడు తన వ్యక్తిగత పనుల కొరకు కలిసేవాడు కాదని, నిరంతరం పాఠశాల మౌలిక వసతుల కొరకు, పాఠశాల అభివృద్ధి కొరకు,పాఠశాలకు కావలసిన సౌకర్యాల కొరకు, విద్యార్థులకు అందించాల్సిన వసతుల కొరకు మాత్రమే కలిసేవాడని తెలిపారు. చెన్నూరు నరసింహారావుని ఆదర్శంగా తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీలో కొత్త ప్రణాళికలు

## - మంత్రి సీతక్క




(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఏప్రిల్ 21:**
రాష్ట్రంలో కొత్తగా ఈ ఏడాది ఉపాధి హామీ పథకం ద్వారా రూ.2708.3 కోట్లు నిధుల మంజూరు తో పాటు 6.5 కోట్ల పనిదినాల లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని మంత్రి సీతక్క తెలిపారు, అయితే ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని జిల్లాల వారీగా పనుల అమలు కార్యాచరణ సిద్ధం చేసిందని మంత్రి పేర్కొన్నారు, అయితే రాష్ట్రంలో వేతనాలకు - రూ.1625 కోట్లు,మెటీరియల్‌కు - రూ.1083 కోట్లు ఖర్చు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి సీతక్క తెలిపారు,మహిళా శక్తి ఉపాధి బరోసా, పోలం బాటలు, ఫల వనాలు, వనమహోత్సవం, జలనిధి, గ్రామీణ పారిశుద్ధ్యం వంటి పనులు త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభం కానున్నాయని మంత్రి సీతక్క తెలిపారు,అలాగే వరంగల్ జిల్లా హరిత కాకతీయ రిసార్ట్‌లో జై బాపు ఎ జై భీమ్ ఎ జై సంవిధాన తెలంగాణ ఆదివాసీ కాంగ్రెస్ బునియాది కార్యకర్తల సమ్మేళన్ , శిక్షణ శిబిరాలు విజయవంతంగా కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్రంలో సంఘటనను మార్పు సాధించే శక్తిగా మార్చే దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు,ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఏఐసీసీ సభ్యులు కొప్పుల రాజు మరియు ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్ హాజరు అయ్యారు,

# మజ్లిస్ కోసమే పోటీకి బీఆర్ఎస్ దూరం

ఆరోపించారు. ఆ మూడు పార్టీల నిజస్వరూపం బయట పెట్టాలనే భాజపా పోటీ- చేస్తోందన్నారు. ఎన్నికల్లో తమ పార్టీ విజయం సాధిస్తుందని కిషన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. భారాస, కాంగ్రెస్, మజ్లిస్ పార్టీల కుమ్మక్కు రాజకీయాలను ప్రజలు అర్థం చేసుకున్నారని చెప్పారు. హైదరాబాద్ నగరంలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు పోటీ- చేయకుండా మజ్లిస్‌కు అండగా నిలబడుతున్నాయని కిషన్ రెడ్డి అన్నారు. ఎన్నికైన కార్పొరేటర్‌లను ఓటు- వేయకుండా బీఆర్ఎస్ బెదిరుస్తుందన్నారు. అత్యధిక ఓట్లు ఉన్నా ఏ ప్రాతిపదికన పోటీ- చేయడం లేదో చెప్పాలన్నారు. పచ్చి మతోన్మాద, రజాకారు మజ్లిస్‌కు సపోర్ట్ చేస్తున్న ఈ రెండు పార్టీలు సెక్యులర్ పార్టీలు ఎలా అవుతాయని ప్రశ్నించారు. నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో హైదారాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పరిధిలోని కాకార్పొరేటర్‌లతో కిషన్ రెడ్డి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు పోటీ- చేయకుండా మజ్లిస్‌కు అండగా నిలబడుతున్నాయి. ఎన్ని-కై-న కార్పొరేటర్‌లను ఓటు- వేయకుండా బీఆర్ఎస్ పార్టీ బెదిరుస్తుంది. ఇది తమకు ఓటు- వేసి గెలిపించిన ప్రజలను అవమానించడమే. ఎంఐఎం కోసం ప్రజలు కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు ఓటు- వేయలేదు. బీజేపీని ఓడించేందుకు ఈ రెండు పార్టీలు పోటీ- చేస్తాయి. పచ్చి మతోన్మాద, రజాకారు మజ్లిస్‌కు సపోర్ట్ చేస్తున్న ఈ రెండు పార్టీలు సెక్యులర్ పార్టీలు ఎలా అవుతాయి. సెక్యులర్ అని రాహుల్ గాంధీ ఏ ముఖం పెట్టు-కుని ప్రచారం చేస్తున్నారు. మజ్లిస్ పార్టీ రజాకర్ పార్టీ అవునా? కదా? రాహుల్ గాంధీ చెప్పాలి.మజ్లిస్ పార్టీ మోచేతి నీళ్లు ఎందుకు తాగుతున్నారు. గత జీహెచ్ఎంసీ ఎన్నికల్లో మజ్లిస్‌కు వ్యతిరేకంగా ప్రజలు తీర్పు ఇచ్చారు. 15 నిమిషాల సమయం ఇస్తే వందకోట్ల హిందువుల సంగతి చూస్తామన్న మజ్లిస్ పార్టీకి ఎందుకు మద్దతు ఇస్తున్నారో చెప్పాలి. బయట ఈ రెండు పార్టీలు పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతారు కానీ ఓవైసీ దగ్గర వంగి వంగి సలాంలు కొడతారు' అని కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఏ ప్రాతిపదికన కేసీఆర్ పోటీ- చేయడం లేదో చెప్పాలి. ఎవరిని గెలిపించడం కోసం ప్రయత్నం చేస్తున్నారు. కార్పొరేటర్‌లను పిలిచి ఓటు- వేయొద్దని ఎందుకు బెదిరిస్తున్నారు. మీకు చీము నెత్తురు ఉంటే ఎంఐఎంకు బహిరంగంగా ఎందుకు ఓటు- వేయరు. మీ బాస్ (ఒవైసీ)ను బుజగించేందుకు దూరంగా ఉండాలని నిర్ణయం. కాంగ్రెస్ పార్టీ పాత బస్తీలో డిపాజిట్ రాదని తెలిసినా పోటీ- చేసింది.. ఇప్పుడు ఎందుకు పోటీ- చేయడం లేదో చెప్పాలి. మజ్లిస్ పార్టీని తెలంగాణకు ముఖ్యమంత్రిని చేయడానికి ఈ రెండు పార్టీలు పోటీ-పడుతాయి. ఇప్పటికే హైదారాబాద్ నగరంను ఎంఐఎంకు అప్పగించాయని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

# పసుపుబోర్డు ఘనత మాదే

**బోర్డు పనులు ఇంకా ప్రారంభించని కేంద్రం**

**కాళేశ్వరంతో రాష్ట్రం దివాళా**

**ప్రాణహిత చేవెళ్ల చేపట్టివుంటే నిజామాబాద్‌కు నీరందేది**

**నిజామాబాద్ రైతు మహోత్సవ సభలో మంత్రిఉత్తమ్**

**పామాయిల్ సాగుతో మంచి లాభాలన్న మంత్రి తుమ్మల**




**నిజామాబాద్,ఏప్రిల్21( వెలుతురు):**
పసుపు బోర్డు తెచ్చిన ఘనత తమదేనని, దానికోసం తాను పోరాటం చేశానని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బోర్డు ఏర్పాటు చేశారు కానీ ఇంకా పనులు ఎందుకు ప్రారంభించలేదని కేందరాన్ని ఆయన ప్రశ్నించారు. గత పదేళ్లలో ప్రాణహిత చేవెళ్లను పట్టించుకోలేదని విమర్శించారు. 22వ ప్యాకేజికి వెంటనే నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. నిజామాబాద్‌లో రైతు సభలో మాట్లాడుతూ ..నిర్లక్ష్యం చేసే అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గన్నీ బ్యాగుల కొరత లేకుండా చూడాలని సూచించారు. కాళేశ్వరంతో కొత్తగా ఆయకట్టు పెరగలేదని అన్నారు. నిజాంసాగర్ ప్రాజెక్టును ఆధునీకరిస్తామని స్పష్టం చేశారు. పూడికతీత పనులకు వచ్చే నెలలో టెండర్లు పిలుస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. పెండింగ్‌లో ఉన్న ధాన్యం బోనస్ డబ్బులను త్వరలోనే విడుదల చేస్తామని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు నిర్మించి ఉంటే ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు ఎంతో ఉపయోగం ఉండేదన్నారు. గత ప్రభుత్వం సాగునీటిపై రూ.లక్ష కోట్లకు పైగా ఖర్చు చేసినా.. అదనంగా ఒక్క ఎకరానికీ నీరు ఇవ్వలేదని విమర్శించారు. నిజాంసాగర్, ఎస్సారెస్పీ ప్రాజెక్టులను నిర్మించింది కాంగ్రెస్ హయాంలోనేనని చెప్పారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు మరిన్ని చెక్ డ్యామ్‌లు మంజూరు చేస్తాం. రైతు పక్షపాతిగా ఈ ప్రభుత్వం సాగుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటోందని అన్నారు. రాష్ట్రాన్ని తాకట్టుపెట్టి రూ.లక్ష కోట్లు అప్పు తెచ్చి కాళేశ్వరం నిర్మించారు. భారాస నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లకే కూలిపోయిందని ఉత్తమ్‌కుమార్ రెడ్డి విమర్శించారు. పసుపు పంటకు మద్దతు ధర వస్తేనే.. పసుపు రైతు తలెత్తుకుని ఉండగలడని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రైతు సంక్షేమ కార్యక్రమాల్లో తెలంగాణకు సాటి వచ్చే రాష్ట్రం మరొకటి లేదన్నారు. రాష్ట్రానికి పసుపుపారాణి లాంటిది నిజామాబాద్ జిల్లా అని పేర్కొన్నారు. రైతులకు రూ.2 లక్షల వరకు ఒకే విడతలో రుణమాఫీ చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని పేర్కొన్నారు. గత ప్రభుత్వం రైతుబంధు ఇచ్చి మిగతా అన్ని పథకాలను నిలిపివేసింది. అకాల వర్షాలకు పంట నష్టపోయిన వారికి త్వరలోనే పరిహారం అందజేస్తాం. భారాస హయాంలో పదేళ్ల పాటు- వ్యవసాయ యంత్ర పరికరాలను ఇవ్వలేదు. ఈ ప్రభుత్వం మళ్లీ వాటి పంపిణీని పునరుద్ధరించింది. ప్రతి జిల్లాలో ఆయిల్‌పామ్ పరిశ్రమ ఏర్పాటు చేసే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంది. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో ఈ సాగు పెరగాల్సి ఉంది. 4 ఎకరాల వరిసాగుతో వచ్చే లాభం ఎకరం ఆయిల్‌పామ్ తోటతో వస్తుందని తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. అయితే జిల్లాలో పసుపు బోర్డు ఏర్పాటు చేసినందుకు కేంద్ర ప్రభుత్వానికి వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు. పసుపు బోర్డు రైతులకు ఉపయుక్తంగా కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. తెలంగాణకు పసుపుపారాణి లాంటిది నిజామాబాద్ జిల్లా అని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. నిజామాబాద్‌లో రైతు మహోత్సవాన్ని ఆయన మరో మంత్రి జూపల్లితో కలిసి ప్రారంభించారు. పసుపు పంటకు మద్ధతు వస్తేనే.. పసుపురైతు తలెత్తుకుని ఉండగలడు అని పేర్కొన్నారు. రైతు సంక్షేమ కార్యక్రమాల్లో తెలంగాణకు సాటివచ్చే రాష్ట్రం మరొకటి లేదని.. రైతులకు రూ.2 లక్షలు వరకు ఒకే విడతలో రుణమాఫీ చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని స్పష్టం చేశారు. కొన్ని కారణాల వల్ల రైతు భరోసా అర్థంతరంగా నిలిచిపోయిందని అన్నారు. మిగిలిన రైతులకు కూడా త్వరలో రైతుభరోసా నిధులు ఖాతాల్లో వేస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం రైతుబంధు ఇచ్చిన మిగతా అన్ని పథకాలను నిలిపివేసిందని గుర్తు చేశారు. గత ప్రభుత్వం పదేళ్ల పాటు- వ్యవసాయ మంత్ర పరికరాలను ఇవ్వలేదని.. ఈ ప్రభుత్వం ఇస్తోందని అన్నారు. అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకుంటామని.. నష్టాలు వస్తున్నప్పటికీ.. అన్ని పంటలను మద్దతు ధరకు రాష్ట్ర ప్రభుత్వం కొనగోలు చేస్తోందని తెలిపారు. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో ఆయిల్‌పామ్ సాగు చాలా పెరగాల్సి ఉంది... ప్రతి జిల్లాలో ఆయిల్‌పామ్ పరిశ్రమ ఏర్పాటు- చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకున్నది పేర్కొన్నారు. ఆయిల్‌పామ్ సాగు చేయకపోతే రైతులే నష్టపోయే పరిస్థితి వస్తుంది తెలిపారు. 4 ఎకరాల వరి సాగుతో వచ్చే లాభం ఎకరం అయిల్‌పామ్ తోటలో వస్తుందని.. దేవరకొండలో ఒక రైతు కుంకుడుకాయల సాగుతో రూ.6 లక్షలు సంపాదిస్తున్నారని వివరించారు. ఆర్థికపరంగా ప్రభుత్వానికి కష్టాలు ఉన్నా రూ. 33 వేల కోట్లు- రైతుల ఖాతాల్లో వేశామని చెప్పారు. త్వరలోనే రైతు భరోసా ఇస్తామని అన్నారు. వడగండ్ల వానల వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం త్వరలోనే అందజేస్తామని మంత్రి తుమ్మల మాటిచ్చారు. రైతు మహోత్సవాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. శాస్త్రవేత్తల సూచనలకు అనుగుణంగా సాగు చేయాలని అన్నారు. ఆయిల్ ఫాం పంట వేయండి.. ప్రభుత్వ సహకారం ఉంటుందని తెలిపారు. 24 గంటల్లో పంట కొని.. వెంటనే డబ్బులు రైతుల ఖాతాల్లో వేయిస్తామని చెప్పారు. అన్నదాతలు ఆదాయం ఉన్న పంటలను పండించాలని సూచించారు. ప్రకృతి, క్రిమికీటకాలు, వ్యాపార వర్గాలు రైతుల మీద దాడి చేస్తున్నా వారిని ఆదుకునేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో చర్చించి జిల్లాలో వ్యవసాయ కళాశాల ఏర్పాటు- కోసం కృషి చేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రైతులు ఓటేసినందునే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని...ఇది రైతు ప్రభుత్వమని టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మా మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. రైతులను విదేశాలకు తీసుకెళ్లాలని మంత్రులు, అధికారులకు విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ లక్షల కోట్ల అప్పులు నెత్తిన పెట్టి పోయినా రేవంత్ సర్కార్ ఆరు గ్యారంటీ-లతో పాటు- సన్నబియ్యం పథకం అమలు చేస్తుందని ఉద్ఘాటించారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజాపాలన చేస్తున్నామని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో 90 సీట్లకు పైగా గెలుస్తామని ధీమా వ్యక్త చేశారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా మాట నిలబెట్టు-కునేలా పాలన అందిస్తామని చెప్పారు. నిజాంసాగర్, శ్రీరాంసాగర్ ప్రాజెక్టుల్లో సీల్టు తీసి సాగునీరు పెరిగేలా చూడాలని అధికారులను విజ్ఞప్తి చేశారు. ఎందుకూ పనికిరాని కాళేశ్వరం ప్రాజెక్టుకు లక్షల కోట్లు- ఖర్చు చేసి వృథా చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదని విమర్శలు చేశారు. ఈ ప్రభుత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత రైతులదని బొమ్మా మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు.

# చైనా,అమెరికాల మధ్య సుంకాల వార్

- **భారీగా పెరిగిన బంగారం ధరలు**
- **లక్ష మార్క్‌ను దాటిన తులం ధర**

**న్యూఢిల్లీ,ఏప్రిల్21( వెలుతురు):**
బంగారం కొనుగోలు సామాన్యులకు మరింత కష్టతరంగా మారనుంది. మార్కెట్ వర్గాల అంచనాల మేరకు రోజురోజుకి బంగారం ధరలు అకాశాన్ని తాకుతున్నాయి. తాజాగా బంగారం ధరకి మరోసారి రెక్కలు వచ్చాయి. 10 గ్రాముల బంగారం ధర పన్నులతో కలిసి అక్షరాల లక్ష రూపాయిలను తాకింది. సోమవారం ఒక్కరోజే బంగారం రూ.2,350 పెరిగింది. దేశంలో పసిడి ధర ఈ స్థాయిని తాకడం ఇదే తొలిసారి. అమెరికా-చైనా సుంకాల యుద్ధం వల్ల బంగారం ధరలు పెరిగిపోయాయి. దీంతో డాలర్ బలహీనపడి.. మదుపర్లు బంగారంపై ఆసక్తి చూపిస్తున్నారు. ఈ కారణంగా అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్సు బంగారం సోమవారం 3,405 డాలర్లకు చేరింది. దీన్ని అనుసరించి సోమవారం సాయంత్రం 5.30 గంటలకు 24 క్యారెట్ల బంగారం రూ.1,00,016కు చేరింది. ఈ ఏడాదిలో బంగారం దాదాపు రూ.20వేలకు పైగా పెరగడం గమనార్హం. ఈ క్రమంలో బంగారం సరికొత్త రికార్డును నమోదు చేసింది. 10 గ్రాముల మేలిమి పసిడి ధర అక్షరాలా లక్ష రూపాయలకు చేరింది. దేశీయంగా లక్ష రూపాయల మార్కును అందుకుంది. సాయంత్రం 5.30 గంటల సమయానికి 24 క్యారెట్ల పసిడి రూ.1,00,016కు చేరింది. ఆపై కాస్త దిగి వచ్చి రూ.99,900 వద్ద ట్రేడవుతోంది. శుక్రవారం ముగింపుతో పోలిస్తే దాదాపు రూ.2 వేలు పెరిగింది. ఈ ఏడాది ఇప్పటి వరకు బంగారం ధర దాదాపు రూ.20 వేలకు పైనే పెరగడం గమనార్హం. డిసెంబర్ 31న సుమారు రూ.79 వేలు ఉన్న పసిడి ధర.. గడిచిన మూడున్నర నెలల్లో 26 శాతం మేర పెరిగింది. అటు వెండి ధర సైతం కిలో మళ్లీ రూ.లక్షకు చేరువవుతోంది. గతంలో ఓసారి లక్ష మార్కును దాటిన వెండి.. ప్రస్తుతం రూ.99,299 పలుకుతోంది. అటు- మల్టీ కమొడిటీ ఎక్స్ఛేంజీలోనూ 10 గ్రాముల పసిడి తొలిసారి రూ.96 వేల మార్కు దాటింది. జూన్ నెల డెలివరీ కాంట్రాక్ట్‌లో 10 గ్రాముల పసిడి ఒక్క రోజులోనే రూ.1621 మేర పెరిగి ఇంట్రాడేలో రూ.96,875 వద్ద గరిష్ఠాన్ని తాకింది. రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలు కలిగిన అమెరికా- చైనాల మధ్య వాణిజ్యం విషయంలో సయోధ్య కుదిరేంతవరకు ఇదే పరిస్థితి కొనసాగొచ్చని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

# హైదరాబాద్‌లో దారుణం..

## భర్తను కరెంట్ షాక్‌తో చంపిన భార్య

**హైదరాబాద్,ఏప్రిల్21( వెలుతురు):**
హైదరాబాద్‌లో దారుణం చోటుచేసుకుంది. భర్తతో విసిగిపోయిన భార్య కరెంట్ షాక్ ఇచ్చి చంపేసింది. ఆ తర్వాత మృతదేహాన్ని పూడ్చి పెట్టింది. నేరం నుంచి తప్పించు కునేందుకు ప్లాన్ చేసింది. కానీ, బంధువులు అనుమానంతో వ్యక్తం చేసి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో అసలు బండారం బయటపడింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కేపీహెచ్ బీకి చెందిన సాయిలు, కవిత దంపతులు. గత 15 ఏళ్లుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. భార్యకు, భర్తకు ఇద్దరికీ వివాహేతర సంబంధాలు ఉన్నాయి. కొన్నాళ్లుగా విడిగా ఉంటున్నారు. అయితే, తరచుగా భార్య ఉంటున్న ఇంటికి వచ్చి సాయిలు వేధింపులకు పాల్పడే వాడని సమాచారం. దీంతో విసిగిపోయిన కవిత భర్తను లేకుండా చేయాలని నిర్ణయించుకుంది. ఇందుకు చెల్లెలు, చెల్లెలి భర్త సాయం తీసుకుంది.

ముగ్గురూ కలిసి ప్లాన్ చేసి సాయిలును కరెంట్ షాక్ తో చంపేశారు. ఆపై గుట్టుచప్పుడు కాకుండా మృతదేహాన్ని పాతిపెట్టి కవిత సొంతూరుకు వెళ్లిపోయింది. సాయిలు గురించి అడిగిన వారికి పనికి వెళ్లి తిరిగిరాలేదని చెప్పింది. అయితే, కవిత తీరు అనుమానాస్పదంగా ఉండడంతో సాయిలు బంధువులు పోలీసులను ఆశ్రయించారు. వారి ఫిర్యాదుతో విచారణ చేపట్టిన పోలీసులు.. కవితను ప్రశ్నించగా నేరం అంగీకరించింది. పోలీసులు కవితను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.

# అదిలాబాద్ రిమ్స్ సూపర్ స్పెషాలిటీలో గ్యాస్ట్రాలజీ ఓపి సేవలను ప్రారంభించిన పార్లమెంట్ సభ్యులు గేడం నగేష్, శాసనసభ్యులు పాయల్ శంకర్



**ఆదిలాబాద్ వెలుతురు ఏప్రిల్ 21:**
సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణం పూర్తి అయిన తర్వాత వైద్యులు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంటే ఏ ఒక్క పేషెంట్ చికిత్స కోసం హైదరాబాద్ గాని నాగపూర్ గాని, మిగతా ప్రాంతాల్లో పోనవసరం ఉండదన్నారు.యశోద అపోలో అయినటువంటి గొప్ప పరికరాలు ఇక్కడ అందుబాటులో ఉన్నాయన్నారు. ఆనాడు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు వెనుకబడిన అదిలాబాద్ జిల్లాలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని నిర్మాణం చేయడం వల్ల, చిన్న విషయానికి అనారోగ్యానికి గురై లక్ష రూపాయలు హైదరాబాద్ వెళ్లి చికిత్సలు చేసుకోవాల్సిన స్తోమత లేదన్నారు. కార్డియాలజిస్ట్, తో పాటు మిగతా ఖాళీ పోస్టులను భర్తీ చేసేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు. యవత మాల్ ,నాగపూర్, హైదరాబాద్ లో లేనటువంటి సదుపాయాలు ఆదిలాబాద్ లోని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఉన్నాయన్నారు. ఆదిలాబాద్ ఆసుపత్రి నుంచి ఏ ఒక్కరోకి కూడా హైదరాబాద్కు ఇతర ప్రాంతాలు రిఫర్ చేయవద్దని ఉద్దేశంతోనే వైద్య సేవలు అందించాలన్నారు. 92 శాతం ఆస్పత్రిలో డాక్టర్ కోరతాలేదన్నారు, మిగతా సమస్యలను ఉన్నతాధికారులతో పాటు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కారం దిశగా కృషి చేస్తామన్నారు. త్వరలో జరగబోయే రివ్యూ సమావేశంలో ఎంపీతో కలిసి ఆ సమావేశంలో పాల్గొని సమస్యలను వివరిస్తామన్నారు.

# మేడిగడ్డ బ్యారేజీ పై డ్రోన్ ఎగుర వేసిన కేసు లో కేటీఆర్ ఊరట

బ్యారేజీపై డ్రోన్ ఎగురవేసినందుకు కేటీఆర్‌తో పాటు మరికొంతమందిపై మహాదేవ్‌పూర్ పీఎస్‌లో నమోదైన కేసు హైకోర్టు విచారణ జరిపి ఈ కేసును కొట్టి వేసింది,అనుమతి లేకుండా ప్రాజెక్టును సందర్శించడంతో పాటు డ్రోన్ ఎగురవేశారని ఇరిగేషన్ అధికారి ఫిర్యాదు మేరకు పలు సెక్షన్లు కింద కేసు నమోదు చేసిన మహాదేవ్‌పూర్ పోలీసులు,మేడిగడ్డ బ్యారేజీ నిషిద్ధ ప్రాంతమేమీ కాదన్న కేటీఆర్ న్యాయవాది టీవీ రమణారావు వాదించారు, దీనితో కోర్టు ఏకీభవించింది, రాజకీయ కక్ష్యల కారణంగానే కేసు నమోదు చేశారన్న టీవీ రమణా రావు వాదనను కోర్టు ముందు వినిపించగా హైకోర్టు అందుకు అంగీకరించింది,డ్రోన్ ఎగురవేయడం డ్యాం భద్రతకే ప్రమాదమన్న పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఇరువైపులా ముగిసిన వాదనలు కేటీఆర్‌పై పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేస్తూ తీర్పు ఇచ్చిన హైకోర్టు తాజాగా ఇచ్చిన తీర్పుపై బీఆర్ఎస్ నేతలు హర్షం వ్యక్తంచేశారు,

# చిన్న పిల్లల అక్రమ రవాణాపై సుప్రీం ఆగ్రహం

వ్యాఖ్యలు చేసింది. చిన్నారుల అక్రమ రవాణాకు పాల్పడేవారిని చట్టం ముందు నిలబెట్టాలని, అలాంటి ముఠాలు ఈ సమాజానికి ఎంతో ప్రమాదకరమని హెచ్చరించింది. నవజాత శిశువులను లక్షల రూపాయలకు అమ్ముతున్నట్లు- వచ్చిన వార్తలపై జస్టిస్ జేబీ పార్థివాలా, జస్టిస్ ఆర్ మాధవన్‌లతో కూడిన సుప్రీం ధర్మాసనం సుమోటోగా విచారణ చేపట్టింది. 'ఆ ఆరుగురు చిన్నారుల ఆచూకీని గుర్తించండి. పిల్లలను అమ్ముతున్న, కొంటున్న వారిని చట్టం ముందు నిలబెట్టండి. వారందరూ నిందితులే. వారంతా సమాజానికి పెద్ద ముప్పుగా పరిణమించారు' అని సుప్రీం ధర్మాసనం వ్యాఖ్యానించింది. పిల్లల అక్రమంగా రవాణా చేసేవాళ్లు హంతకులకంటే ప్రమాదకరమని జస్టిస్ పార్థివాలా అన్నారు. 'ఎవరైనా ఒక వ్యక్తిని హత్య చేస్తే దాని వెనుక పలు కారణాలు, ఉద్దేశాలు ఉంటాయి. ఆ తర్వాత అతడు మరో హత్య చేయకపోవచ్చు. కానీ పిల్లలను కిడ్నాప్ చేసి అమ్మేవారు ఆ నేరాలకు మళ్లీమళ్లీ పాల్పడుతున్నారు. వారు ఈ సమాజానికి హంతకుల కంటే ప్రమాదకరమైనవారు' అని సుప్రీంకోర్టు ఆందోళన వెలిబుచ్చింది. ఢిల్లీలో పిల్లల అక్రమ రవాణా రాకెట్ వెనుకున్న కీలక సూత్రధారిని వెంటనే పట్టు-కోవాలని పోలీసులను సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. ఢిల్లీ పరిసర ప్రాంతాల్లో చిన్నారులను రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు విక్రయిస్తున్నారని, దీని వెనుక ఒక పెద్ద ముఠా పనిచేస్తున్నట్లు- వార్తలు వస్తున్నాయని పేర్కొంది. ఈ సందర్భంగా పోలీసులు.. కొందరు పిల్లలను ఎవరూ కిడ్నాప్ చేయడం లేదని, తల్లిదండ్రులే విక్రయిస్తున్నారని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. దాంతో పిల్లలు దొరికినా ఎవరైనా తల్లిదండ్రులు వారిని తిరిగి తీసుకోవడానికి తల్లిదండ్రులు సిద్ధంగా లేకపోతే.. ప్రభుత్వమే వారి బాధ్యత తీసుకోవాలని కోర్టు సూచించింది. ప్రతి ఏడాది దాదాపుగా రెండు వేల మంది పిల్లల అక్రమ రవాణా కేసులు వెలుగులోకి వస్తున్నాయని జాతీయ -కై-మ్ రికార్డ్స్ బ్యూరో నివేదికలు స్పష్టం చేస్తున్నాయి.

## 23న టెన్త్ ఫలితాల విడుదల

తరగతితోపాటు- ఓపెన్ స్కూల్ ఇంటర్మీడియట్ ఫలితాలు విడుదల చేస్తామని చెప్పారు. ఆ రోజు ఉదయం 10.00 గంటలకు విడుదల చేస్తామని స్పష్టం చేశారు. అభ్యర్థులు ఫలితాలను అధికారిక మొబైల్ యాప్‌లలో అందుబాటు-లో ఉంటాయని పేర్కొన్నారు.

# సంపాదకీయం..

## మద్దతు ధరలు.. ధాన్యం సేకరణ..ఓ మిథ్య !

ఏటా ధాన్యం సేకరన ఓ ప్రహసనంగా మారింది. ధాన్యం పండిస్తున్న అన్నదాతలను అభినందించి, ధాన్యం సేకరించాల్సిన ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిసతున్నాయి. ధాన్యం కొనుగోళ్లకు ఏర్పాట్లు చేశామని ప్రభుత్వాలు చెప్పడం. క్షేత్రస్థాయిలో అలాంటి ఏర్పాట్లు పెద్దగా లేకపోవడం గమనించవచ్చు. నేటికీ సమగ్ర వ్యవసాయ విధానంపై కేం÷–దరం కూడా ఆలోచన చేయడం లేదు. దీనిపై సమగ్రంగా చర్చించాలన్న ధోరణి కానరావడం లేదు. దేశంలోని అన్నదాతలను ఆదుకోవడంతో పాటు.. దేశానికి అన్నం పెట్టాలన్న దూరదృష్టి నేతల్లో కొరవడింది. ఏం చేస్తే దేశంలో ప్రజలందరికి ఆహార ధాన్యాలు దక్కగలవో చర్చించడం లేదు. పంటలు పండుతున్నా అందరికీ ఆహారాధాన్యాలు నేటికీ అందుబాటులోకి రావడం లేదు. సాగుచట్టాలను రద్దు చేసిన తరవాత కూడా ప్రధాని మోడీ ఈ సమస్యల పై చర్చించడం లేదు. అన్నదాతల ఆదాయం రెట్టింపు చేస్తానన్న హామీలు మాటలకే పరిమితం అయ్యాయి. సన్నకారు రైతులకు అండగా ఉన్నానని,ఏటా 6వేల కోట్లు వారి ఖాతాల్లో వేస్తున్నానని ప్రధాని మోడీ గొప్పగా ప్రకటించు కోవడం తప్ప సమగ్ర వ్యవసాయ విధానానికి శ్రీకారం చుట్టడం లేదు. నిజానికి ఖాతాల్లో డబ్బులు వేయడం కాకుండా వ్యవసాయాన్ని ఎలా ముందుకు తీసుకుని వెళ్లాలో ఆలోచించడం లేదు. గ్రామాలను ఆధారం చేసుకుని వ్యవసాయాన్ని పాడి పరిశ్రమను, కోళ్ల పరిశ్రమను ఉమ్మడిగా అభివృద్ధి చేయాలి. దీంతో గ్రామీణ వృత్తులకు కూడా ఆసరా దక్కుతుంది. కానీ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆ దిశగా ఆలోచన చేయడం లేదు. అకాల వర్షాల కారణంగా భారీగా పంటలు దెబ్బతింటున్న సందర్భంలో వారికి సకాలంలో పరిహారం అందడం లేదు. ప్రభుత్వ లెక్కల ప్రకారం 33 శాతానికంటే ఎక్కువ మొత్తంలో పంటలు దెబ్బతింటేనే నష్టపరిహారానికి సిఫార్సు చేసి ప్రభుత్వానికి నివేదిస్తారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం జరుగుతున్న నష్టం లెక్కల్లోకి రావడం లేదు. పంటనష్టం అంతకు మించి ఉంటేనే వ్యవసాయాధికారులు వివరాలను సేకరించి ప్రభుత్వానికి నివేదిస్తున్నారు. గత కొన్నేళ్లుగా బీమా చేస్తున్న రైతులకు పరిహారం అందేది నామమాత్రంగానే ఉంటుంది. వేల సంఖ్యలో రైతుల పంట నష్టం జరిగినా, రైతులకు అందుతు న్నది మాత్రం తక్కువగానే ఉంటుంది. వర్షాలు కురియడం,పంటను నష్ట పోవడం కారణంగా రైతులు ఆందోళన చెందుతున్నా అందడం లేదు. బీమా నిబంధనల ప్రకారం నష్టం 33 శాతం దాటితేనే పరిహారం వచ్చే అవకాశం ఉంది. ఈ నిబంధనలను మార్చాల్సి ఉంది. ఇన్సూరెన్స్ ఉన్న రైతులందరికి పరిహారం దక్కడం లేదు. భారీ వర్షాలతో నష్టపోతే రుణాలు తీసుకున్నవారికి ఈ బీమాను అమలు చేయక పోవడంతో రైతులపై అదను భారం పడుతోంది. నిబంధనల ప్రకారం ఐదేళ్ల ఉత్పత్తి ఆధారంగా ఎంత పంటనష్టం జరిగితే అంతే మొత్తాన్ని అందించనున్నారు. అకాల వర్షాలు భారీగా పంట నష్టాన్ని కలిగించి, రైతుకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. చేతికి వచ్చిన పంటను కాపాడు కునేందుకు రైతులు ఎంత ప్రయత్నించినా సాధ్యం కావడం లేదు. అకాల వర్షాల కారణంగా పంటలు దెబ్బతింటున్నాయి. ఈ సమస్యలను అన్నీ చర్చించాలి. తెలుగు రాష్ట్రాల్లో పంట ఏదైనా అమ్ముకోవడం ఓ పెద్ద ప్రహనంగా మారింది. ధాన్యం మార్కెట్లోకి తెచ్చిన తరవాత సవాలక్ష కొర్రీలు పెట్టి రైతులను నిలువుదోపిడీ చేస్తున్నారు. చట్టసభల్లోనూ, బయటా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలనుకనీసంగా చర్చించడం లేదు. ప్రపంచానికి అన్నం పెట్టే స్థితిలో భారతదేశం ఉన్నా..వ్యవసాయ రంగాన్ని అభివృద్ది చేసేందుకు మాత్రం పాలకులు ముందుకు రావడం లేదు. పక్కా మార్కెటింగ్ వ్యవస్థ లేకపోవడం, భారీగా పండుతున్న పంటలను కొనుగోలు చేసే వ్యూహం ప్రదర్శించడం లేదు. పంటల కొనుగోలు సమయంలో సరైన వ్యూహంతో ప్రభుత్వాలు చర్య తీసుకుంటే ఇబ్బందులు రావు. కలెక్టర్లతో ఇటీవల తెలంగాన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్షించి పంటల కొనుగోళ్లకు పక్కాగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎపిలో మంత్రి అచ్చన్నాయుడు కూడా పంటల కొనుగోళ్లకు ఏర్పాట్లు చేశామన్నారు. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితులు మరోలా ఉన్నాయి. తెలంగాణలో 24 గంటల ఉచిత విద్యుత్...నీటి సరఫరా, రైతుబంధు కింద పెట్టుబడి సాయం...రైతు చనిపోతే కుటుంబాన్ని ఆదుకునేందుకు రైతుబీమా పథకం అమలవుతున్నాయి. ఇన్ని పథకాలు ప్రవేశ పెట్టి పంటలు కొనుగోలు చేయకపోతే ఎలా? పంటలు అమ్ముకోవడానికి రైతులు రోడ్డెక్కితే రాజకీయం ఎలా అవుతుంది.? గిట్టుబాటు ధరలు ఇవ్వాలని, పంటలు కొనుగోలు చేయాలని కోరుకోవడం ఏటా ఓ ప్రహసనంగా మారింది. ఇది ఒక్క తెలంగాణ సమస్య కాదు. దేశవ్యాప్తంగా ఉన్న సమస్య. సీజన్ లో సకాలంలో పంటలు కొనుగోలు చేసి డబ్బులు ముట్టచెప్పితే చాలు.. రైతు సమస్యలు సగం తీరినట్లే. కానీ మార్కెట్ యార్డుల్లో పడిగాపులే రైతులను తీవ్ర ఆవేదనకు గురిచేస్తోంది. దానికితోడు గిట్టుబాటు ధరలు రావు. అన్నీవున్నా అల్లుడి నోట్లో శని అన్నట్లుగా కొనుగోళ్ల విషయంలో అటు కేంద్రం, ఇటు రాష్ట్రం పెద్దగా కార్యాచరణ చేపట్టడంలేదు. పంట ఏదైనా డిమాండ్ ఉండదు. అమ్ము కోవడానికి అష్టకష్టాలు పడాల్సిందే. ఇకపోతే దేశంలో సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించేలా ప్రచారం కానరావడం లేదు. కొంతమంది రైతులు ఎరువులు ఎక్కువ వేస్తే దిగుబడి పెరుగుతుందని అనుకోవడం వల్ల మోతాదుకు మించి రసాయన ఎరువులు వాడుతున్నారు. దీంతో భూసారం దెబ్బతింటోంది. అలాగే ప్రజల ఆరోగ్యం కూడా దెబ్బతింటోంది. ఏటా దేశంలో రైతులు పంటలు పండించి గిట్టుబాటు ధరల కోసం రోడ్డెక్కాల్సిన దుస్థితి నెలకొంది. గిట్టుబాటు ధరలు ఇవ్వకుండా ఇతరత్రా తాయిలాలు ప్రకటిస్తూ ప్రభుత్వాలు రైతన్నలను మోసం చేస్తున్నాయి. పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని..మార్కెట్‌కు తీసుకుని వచ్చిన పంటలను సకాలంలో కొనుగోలు చేయాలన్న రైతులకు నిరాశే ఎదురవుతోంది. ప్రధానంగా వరి,కంది, మిర్చి, పత్తి, ఎర్రజొన్న, పసుపు రైతులు బాధలు వర్ణనాతీతం. ఆర్థికంగా తాయిలాలు ఇవ్వడం కాకుండా సమస్యలను చర్చించి విధానాలు రూపొందించాలి. కెసిఆర్ ప్రవేశ పెట్టిన రైతుబంధును ప్రవేశ పెట్టిన కేంద్ర ప్రభుత్వం..పంటల కొనుగోళ్లకు సంబంధించి నిర్దిష్ట విధానాలు అమలు చేయడం లేదు. మార్క్‌ఫెడ్, సిసిఐలు రంగంలోకి దిగినా ఫలితం దక్కడంలేదు. కేంద్ర ప్రభుత్వం ఈ–నామ్ అంటూ అట్టహాసంగా ప్రకటనలు చేసినా రైతులకు మేలు చేకూర్చలేదు. పంటలను గిట్టుబాటుధరకు రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ ఏటా రైతులు రోడ్డెక్కడం.. దాన్ని ప్రభుత్వాలు పట్టించుకోక పోవడం మామూలు విషయంగా మారింది.గిట్టుబాటు ధరలతో పాటు కొనుగోళ్ల కోసం పలుమార్లు ఆందోళనలు చేపట్టినా ప్రభుత్వం నుంచి స్పందన కరువవడంతో రైతులు తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. పంటలు మార్కెట్‌కు వచ్చే సమయంలో పక్కాగా కొనుగోళ్లు సాగాలి. గిట్టుబాటు ధరలు దక్కాలి. దళారుల మోసాలు అరికట్టాలి. అప్పుడే కొంతయినా ఊరట దక్కగలదు.

# బలహీన వర్గాలు, దళితుల పైనే విడిసి ల ఆగడాలు

## మేకపోతుల రమణ ,రాష్ట్ర అధ్యక్షులు కల్లుగీత కార్మిక సంఘం.




నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ డివిజన్ పరిధిలో భూస్వామ్య, పెత్తందారి విధానాల్ని అవలంభిస్తున్న విలేజ్ డెవలప్మెంట్ (వీడీసీ)ల ఆకృత్యాలు అంతా ఇంతా కాదు. కుల బలం, ధనబలం, అధికార బలం అండతోనే ఇవి కొనసాగడం విచారకరం. ఇలాంటి ఆగడాల్ని అరికట్టాల్సిన పాలకులు మౌనవ్రతం పాటిస్తున్నారు. గ్రామంలో వీడీసీలు చెప్పిందే వేదం. రాజ్యాంగబద్ధంగా ఎన్నుకున్న సర్పంచులు కూడా వీళ్ళు చెప్పినట్లు నడవాల్సిందే.

తాళ్లరాంపూర్ లో ప్రతి సంవత్సరం ఈ కమిటీకి లక్ష యాభై వేలు చెల్లిస్తున్నారు.

ఈ సంవత్సరం రెట్టింపు ఇవ్వాలని డిమాండ్ చేస్తే అందుకు నిరాకరించినందుకు నలభై గౌడ కుటుంబాల్ని సాంఘీక బహిష్కరణ చేశారు. ఆ ఊరి వాళ్ళు ఎవరు వారి వద్ద కల్లు తాగొద్దని ఎవరైనా ఉల్లంఘిస్తే 5 వేల రూపాయలు జరిమానా విధిస్తామని హుకుం జారీ చేశారు. బయటి గ్రామాలకు వెళ్లి అమ్ముకుంటుంటే వారిని కూడా తాగకుండా నిరోధిస్తున్నారు. ఎన్ని ఇబ్బందులు పెట్టినా భరిస్తూ గీత కార్మికులు వృత్తిని కొనసాగిస్తున్నారు. ఏప్రిల్ ఆరవ తేదీన శ్రీరామనవమి రోజు గుడి మైకులో అందరూ మహిళలు కుంకుమార్చనకు రావాలని ప్రకటించారు. గౌడ కులానికి చెందిన 40 మంది మహిళలు తయారై గుడిలోకి వెళ్లి కూర్చుంటే పూజారి వచ్చి మీరు ఇక్కడ నుంచి వెళ్లిపోవాలన్నారు. మేమెందుకు వెళ్లాలి గ్రామ మహిళలందరినీ రమ్మన్నారు మేము మహిళలము కాదా ఈ ఊరి వాళ్ళం కాదా అని ప్రశ్నించారు. మీరు ఉంటే పూజా కార్యక్రమం చేయొద్దని వీడిసి వాళ్లు నాకు చెప్పారు అందుకని మీరు వెళ్లిపోండి అని చెప్పడంతో మా వల్ల కార్యక్రమం ఆగిపోవద్దని మానవతా దృక్పథంతో దుఃఖము, బాధను దిగమింగుకొని బయటికి వచ్చారు. మమ్ములను అవమానించారని ఆవేదనతో పోలీస్ స్టేషన్ కు వెళ్ళి కేసు పెట్టారు.ఇది తెలుసుకున్న వీడిసి ఆక్రోశం తో గీత కార్మికులకు ఉపాధి కల్పించే ఈత వనాన్ని తగలబెట్టారు. దుర్మార్గమైన చర్యకు పాల్పడ్డారు. పోలీసులు కేసు నమోదు చేసినా నిందితుల్ని మాత్రం ఇంకా అరెస్టు చేయలేదు. పాలకుల అండతో వీరు చేస్తున్న ఆగడాలు మితి మీరాయి. గ్రామస్తుల్ని మానసికంగా వేధిస్తున్నాయి.


ఆర్మూర్ ప్రాంతంలోని మూడు నియోజక వర్గాలు, సుమారు రెండు వందల గ్రామాల్లో వీడీసీ చెప్పిందే వేదం, చేసిందే




చట్టంగా నడుస్తోంది. పండగైనా, పబ్బమైనా ప్రతీ కులం ఎంతో కొంత ముట్టచెప్పాల్సిందే! దీనికి లెక్కాపత్రం ఏమీ ఉండదు. లేదంటే బెదిరింపులు, జరిమానాలు, బహిష్కరణలు ఉంటాయి.

జాక్రాన్ పల్లి లో రజక వృత్తిదారుల ను సాంఘిక బహిష్కరణ చేశారు. నందిపేట్ మండలంలో గొర్రెలు అడిగితే ఇవ్వనందుకు గొల్లకుర్మలను గ్రామం నుంచి బహిష్కరించారు. మాక్లూర్ మండలంలో దళిత మహిళా సర్పంచ్ చేయి విరిచారు. సుబ్రియల్ గ్రామం నడిబొడ్డున అంబేద్కర్ విగ్రహాన్ని పెట్టకూడదని రాద్ధాంతం చేశారు. పండగల సందర్భంగా దళితుల్ని గుడుల లోకి రానివ్వడం లేదు. కోమనపల్లి గ్రామంలో ప్రయివేటు భూమికి సంబంధించిన ఓ సర్వేలో నాయక్ పోడు కులానికి చెందిన ఇద్దరు సాక్షి సంతకాలు పెట్టడంతో ఆగ్రహించిన వీడీసీ ఏకంగా యాభై మందిని ఊరినుంచి బహిష్కరించింది. కనీసం వీరికి హొటళ్లలో టీ కూడా ఇవ్వలేదు. జబ్బు చేస్తే ఆర్ఎంపీ వైద్యుడు కూడా రాలేదు. ఇలాంటి పెత్తందారి విష సంస్కృతి వీడీసీల పేరుతో గ్రామాలని చుట్టుముట్టడం ఆందోళన కలిగించే అంశం. చట్టాన్ని ఉల్లంఘించే ఈ చర్యల పట్ల పోలీసులు కూడా నిమిత్త మాత్రులుగా ఉంటున్నారు.

గ్రామాల్లో ఉన్న భూముల్ని ఆక్రమించు కోవడం, దళితుల్ని బెదిరించి తక్కువ ధరకు కొనుగోలు చేయడం, కిరణాషాపులు, బేకరీలు, వైన్స్, మార్కెట్, వడ్డీ వ్యాపారాలు వారి కిందే ఉంచుకోవడం వల్ల ఆధిపత్య వైఖరి 'చట్టబద్దంగా' చెలామణి అవుతున్నది. రానురానూ అది ప్రజల్ని జలగల్లా పీలుస్తుంది. సమాజంలో అన్ని కులాల్ని, మతాల్ని గౌరవించాలనే సంప్రదాయానికి పాతరేసింది. దీనికి విరుగుడు ఏంటో ఇప్పుడు పౌర సమాజం ఆలోచించాలి. ఇప్పటికే ప్రజాసంఘాలు, సామాజిక సంఘాలు, గౌడ, కల్లుగీత కార్మిక సంఘాలు తాళ్ల రాంపూర్ గ్రామం వెళ్లి వారిని ఓదార్చాయి. దీనిపై చర్య తీసుకోవాలని రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనకు దిగాయి. Cpm రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ఆ గ్రామం పర్యటించి విడిసి ఆగడాలను తీవ్రంగా ఖండించారు.అధికార కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ వీడీసీల పట్ల తమ వైఖరి ఏమిటో తేల్చమని నిలదీయాలి. రాజ్యాంగ వ్యతిరేకమైన విడిసి లను నిషేధించే వరకు ఉద్యమించాలి.



**మేకపోతుల రమణ**
రాష్ట్ర అధ్యక్షులు
కల్లు గీత కార్మిక సంఘం.
9490098485.

(ఆధ్యాత్మికచింతన )

# దాస్యభక్తికి నిలువెత్తు నిదర్శనం!

**తిరుమల,ఏప్రిల్21( వెలుతురు):**

భక్తితత్పరులు అయినవారు నవవిధ భక్తిమార్గాల ద్వారా దైవాన్ని చేరుకునే ప్రయత్నం చేస్తుంటారు. ఈ భక్తి విధానాల్లో దాస్యభక్తికి నిలువెత్తు నిదర్శనం హనుమంతుడు. అనంత శక్తులు తనలో దాగి ఉన్నా.. రామబంటుగా ఒదిగి ఉండటమే దాసాంజనేయుడికి ఇష్టం. ఆ పరమభక్తుడు పిల్లల దేవుడు, పెద్దల దేవుడు, అందరి దేవుడు. నమ్మిన దైవంపై పరిపూర్ణమైన అంకితభావం కలిగి ఉండాలి. నిరంతరం స్వామి సేవలో తరిస్తూ ఇది తప్ప మరేదీ తనకు అవసరం లేదని ఆంజనేయుడు ప్రార్థించేవాడు. భవబంధచ్ఛిదే తస్యై స్పృహయామి న ముక్తయే భవాన్ ప్రభురహం దాస ఇతి యత విలుప్యతే'ఓ ప్రభూ! ఈ భవబంధాల నుంచి నన్ను విముక్తుడిని చేయదలిచితే చేయి. మోక్షాన్ని ప్రసాదించాలనుకుంటే, ప్రసాదించు. కానీ, నేను మాత్రం ఇవేవీ కోరుకోను. మీపై నా దాస్య భావనను మరిపించేదేదీ నాకు అవసరం లేదు' అని వినయంగా వేడుకుంటాడు హనుమ.పురాణాలను అనుసరించి హనుమ చిరంజీవి. నిరంతరం రామనామాన్ని జపిస్తుంటాడు. అంతేకాదు, ఎక్కడైనా రామనామం వినిపిస్తే చాలు.. అక్కడికి వెళ్లిపోతాడు. ఆనందబాష్పాలు నిండిన కండ్లతో, చేతులు జోడించి అక్కడే ఉంటాడు. రామకథా గానం చేస్తున్న భక్తుల సేవా సంకల్పాన్ని పవనసుతుడు మరింత బలపరుస్తాడని శాస్త్రాలు చెబుతున్నాయి.సురోవసురో వాప్యథ వానరో నరఃసర్వాత్మనా యః సుకృతజ్ఞముత్తమమ్‌భజేత రామం మనుజాకృతిం హరింయ ఉత్తరాన నయత్కోసలాన్దివమితి (భాగవతం)'సురులు గానీ, అసురులు గానీ, నరులు గానీ, వానరులు గానీ, మానవమాత్రునిగా ఈ లోకంలో అవతరించిన దేవాదిదేవుడైన ఆ శ్రీరామచంద్ర ప్రభువును ఆరాధించాలి. భక్తుడు ఆచరించే తృణమాత్రపు సేవనైనా ప్రేమతో స్వీకరించే ఆ స్వామిని సేవించడానికి కఠోర తపస్సులు ఆచరించ అవసరం లేదు. భగవంతుడు ప్రీతి చెందితే, తన భక్తుడికి సార్థకత చేకూరినట్టే. రామచంద్రుడు అయోధ్య వాసులందరికీ తన స్వధామాన్ని (వైకుంఠాన్ని) అనుగ్రహించాడు' అని పలికిన హనుమంతుడి మాటలు రామభక్తులకు కొండంత బలాన్నిస్తాయి.



# శ్రీవారి కానుకుల వేలం

## ప్రకటన విడుదల చేసిన టిటిడి

**తిరుమల,ఏప్రిల్21( వెలుతురు):**

శ్రీవారి ఆలయం భక్తులకు గుడ్ న్యూస్ చెప్పింది. స్వామివారి కానుకలను భక్తులు దక్కించుకునే అవకాశాన్ని కల్పించింది. హుండీ ద్వారా భక్తులు సమర్పించిన కానుకలను ఈ–వేలం వేయనున్నట్లు– ప్రకటించింది. స్వామివారి కానుకలు కావాలనుకునేవారు వేలంలో పాల్గొనాల్సి ఉంటుంది.తిరుమల శ్రీవారి ఆలయంతో పాటు ఇతర అనుబంధ ఆలయాలలో హుండీ ద్వారా భక్తులు కానుకగా సమర్పించిన వాచీలను వేలం వేయనున్నట్లు– సోమవారం ప్రకటన విడుదల చేశారు టీటీడీ అధికారులు. మే 1, 2వ తేదీలలో రాష్ట్ర ప్రభుత్వ కొనుగోలు పోర్టల్ ద్వారా ఇ–వేలం వేయనున్నారు. ఇందులో –టైటాన్, సిటిజన్, సొనాట, రాగా, –టైమ్స్, –టైమెక్స్ తో పాటు– ఇతర కంపెనీల స్మార్ట్ వాచీలున్నాయి.ఈ–వేలంలో భాగంగా కొత్త వాచ్ లు, ఉపయోగించినవి, పాక్షికంగా దెబ్బతిన్న వాచీలు మొత్తం 62 లాట్లు– ఉంచారు అధికారులు. ?ఇతర వివరాలకు తిరుపతిలోని టీటీడీ మార్కెటింగ్ కార్యాలయం (వేలములు) నంబరుకు కార్యాలయ వేళల్లో ఫోన్ చేసి సంప్రదించగలరు. అదేవిధంగా టీటీడీ లేదా ప్రభుత్వ వెబ్‌సైట్‌ల ద్వారా వేలంలో పాల్గొనవచ్చు.

# కుక్కల దాడిలో గాయపడిన విద్యార్థి పట్టించుకోని గ్రామ కార్యదర్శి




**శంకర్పల్లి వెలుతురు ఏప్రిల్ 21**

విచ్చలవిడిగా కుక్కలు జనాలపై స్వైర విహారం చేస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో ఆదివారం రాత్రి మహమ్మద్ హమీద్ ఐదో తరగతి రేవతి స్కూల్ విద్యార్థి తీవ్ర రక్త గాయాలకు గురైన సంఘటన శంకర్పల్లి మండల్ పరిధిలోని దొంతన్ పల్లి గ్రామంలో జరిగింది. ఈ సందర్భంగా శంకర్పల్లి సేవ ఫౌండేషన్ అధ్యక్షుడు నరేష్ కుమార్ మాట్లాడుతూ గ్రామ కార్యదర్శికి విద్యార్థి తండ్రి మహమ్మద్ ఖాదర్ ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోలేదని తనకు ఫోన్ చేసి చెప్పడం జరిగింది అన్నారు. విద్యార్థి ఒంటిపై కనిపిస్తున్న రక్త గాయం చేస్తుంటే అదృష్టవశాత్తు ప్రాణగండం తప్పినట్లు అర్థమవుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గత సంవత్సరం నుండి కూడా ఇలాంటి సంఘటనలు హైదరాబాదులో జరుగుతున్నాయని టీవీలో పత్రికలు కూడా చూపిస్తున్న విషయాన్ని నరేష్ కుమార్ గుర్తు చేశారు. కాబట్టి వెంటనే కార్యదర్శి ఎంపీడీవో, ఎమ్మార్వో, స్పందించి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని నరేష్ కుమార్ సూచించారు.

# భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించాలి

- ఎమ్మెల్యే మాణిక్ రావు



**జహీరాబాద్ వెలుతురు ఏప్రిల్ 21:**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో జరిగిన భూ భారతి చట్టం అవగాహన సదస్సులలో జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ...భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పని చేయాలని అలాగే భూ భారతి చట్టంపై రైతులు పరిపూర్ణమైన అవగాహన రైతులకు కల్పించి, భూ సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ గుండప్ప, నియోజకవర్గ మండలల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, సంజీవ్ రెడ్డి,నర్సింలు, పాక్స్ చైర్మన్ స్రవంతి అరవింద్ రెడ్డి, సీనియర్ నాయకులు నామ రవికిరణ్, మ్యాతరి ఆనంద్, జహీరాబాద్ మండల పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు హీరు రాథోడ్, మాజి సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, రైతు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహీంద్రాలో రాబోయే ఎన్నికల్లో సిఐటియు ను గెలిపించండి

- మంచి వేతన ఒప్పందం, ఉద్యోగ భద్రత, సమస్యల పరిష్కారానికి సిఐటియును బలపరచండి..
- మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి...
- సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు, మహీంద్రా & మహీంద్రా యూనియన్ అధ్యక్షులు కామ్రేడ్ చుక్క రాములు..

**జహీరాబాద్ వెలుతురు ఏప్రిల్ 21:**




మహింద్ర & మహీంద్రా లో రాబోయే ఎన్నికల్లో సిఐటియు ను చుక్క గుర్తుపై ఓటు వేసి పెద్ద మెజారిటీతో కార్మిక సమస్యల పరిష్కారానికి మంచి వేతన ఒప్పందం కోసం మంచి భవిష్యత్తు కోసం సిఐటియును గెలిపించాలని నిరంతరం పోరాడుతున్న సంఘాన్ని కార్మికులు ఆదరించాలని, కార్మిక చట్టాలను రద్దు చేసి కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లకు కువ్యతిరేకంగా మే 20న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు, మహేంద్ర యూనియన్ అధ్యక్షులు చుక్క రాములు పిలుపునిచ్చారు. సోమవారం మహీంద్రా అండ్ మహీంద్రా పరిశ్రమలో జరిగిన సీఐటీయూ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహేంద్ర పరిశ్రమలో మంచి వేతనం ఒప్పందాలు కార్మికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించిన ఘనత సిఐటియుకే ఉందని ఉద్యోగ భద్రత కార్మికుల రక్షణకు సిఐటియు నిరంతరం పాటుపడుతుందని అందుకు కార్మికులందరూ ఐక్యంగా సిఐటియును గెలిపించాలని రాబోయే వేతన ఒప్పందంలో కూడా సిఐటియు ఆధ్వర్యంలో జరిగితే మంచి వేతన ఒప్పందం సాధించడానికి అవకాశం ఉంటుందని కార్మికులు ఆలోచించాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా కార్మిక హక్కులకు ఉపయోగపడే గుండెకాయ లాంటి కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను కేంద్ర ప్రభుత్వం తీసుకు వస్తుందని వీటికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మే 20న జరిగే దేశ వ్యాప్తంగా సార్వత్రిక సమ్మెను కూడా జయప్రదం చేయాలని కార్మికులు ఐక్యంగా ఉండి పోరాడితేనే హక్కులు కాపాడబడతాయని లేదంటే కార్మికులను కేంద్ర ప్రభుత్వం నట్టేట ముంచుతుందని అన్నారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు బి.మల్లేశం, జహీరాబాద్ క్లస్టర్ కన్వీనర్ ఎస్. మహిపాల్, యూనియన్ నాయకులు నరేష్ ఉమామహేశ్వరరావు, కిరణ్, బాలరాజు మసి సతీష్, తదితరులు ఉన్నారు.

# నత్త నడక సాగుతున్న సర్వీస్ రోడ్ల నిర్మాణం

## వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేసిన బిజెపి నేతలు

### సర్వీస్ రోడ్డు పనులు వెంటనే పూర్తి చేయాలని ఆర్డీవో కార్యాలయంలో వినతి

**వెలుతురు న్యూస్, చౌటుప్పల్ ఏప్రిల్ 21:**



భారతీయ జనతా పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షురాలు కడారి కల్పనా యాదవ్ ఆధ్వర్యంలో చౌటుప్పల పట్టణంలో అసంపూర్తిగా ఉన్న సర్వీస్ రోడ్లు పనుల నత్తనడకన సాగుతున్నందున వాటిని పరిశీలించి ఆర్డీవో కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్ నిర్మాణం పనులు ప్రారంభమై సుమారు ఒక సంవత్సర కాలం గడుస్తున్న సర్వీస్ రోడ్డు పనులు నిలిపివేయడంతో వాహనదారులకు, షాపు యజమానులకు, ప్రజలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నందున త్వరగా పనులు జరగాలని డిమాండ్ చేశారు, బస్టాండ్ ఆవరణలో వాటర్ ప్రాబ్లం తో టాయిలెట్ సౌకర్యం లేక ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతున్నారని డిఎం ను కలిసి సమస్య పరిష్కారం చేయాలని తెలిపారు, లోకల్ వాహనదారులకు ట్రాఫిక్ చాలన్లతో ఇష్టానుసారంగా వేస్తున్నారని, రోడ్డు మరమ్మతులు త్వరగా చేసేటట్లు చూడాలని ట్రాఫిక్ సిఐ ను కలిసి వినతి పత్రం ఇచ్చారు . ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు రమణగోని శంకరయ్య, జిల్లా కార్యదర్శి, బత్తుల జంగయ్య గౌడ్, మండల అధ్యక్షులు కైరం కొండ అశోక్, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, గుజ్జుల సురేందర్ రెడ్డి, ముత్యాల భూపాల్ రెడ్డి, ఉడుగు వెంకటేశం గౌడ్, తడక సురేఖ, ఉడుగు యాదయ్య గౌడ్, కడారి ఐలయ్య యాదవ్, గట్టు మొగలయ్య, వెల్లంకి పాండు, బడుగు కృష్ణ, కొండూరు దుర్గయ్య, తోకల సాయికుమార్, గుండెబోయిన వేణు, ఇటికల దామోదర్ రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

# సిపిఐ పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలి

- ఎన్నికల హామీల అమలుకోసం పోరాడాలి
- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్

**కరీంనగర్ వెలుతురు ఏప్రిల్ 21:**




గ్రామాల్లో సిపిఐ పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం రోజున చొప్పదండి మండలం రుక్మాపూర్ గ్రామంలో సిపిఐ పార్టీ గ్రామ శాఖ మహాసభ జరిగింది.ఈ సందర్భంగా సృజన్ కుమార్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో సిపిఐ పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని అందులో భాగంగానే ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి కేంద్రంలో,రాష్ట్రంలో పాలన కొనసాగిస్తున్న వారిని హామీలను అమలు పరుచాలని సిపిఐ ఆధ్వర్యంలో పోరాటాలు చేయాలని ప్రజల్లో పార్టీ పట్ల నమ్మకాన్ని కలిగించాలని అన్నారు.సిపిఐ పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు అవుతుందని,మార్క్సిజం లేనినిజం సిద్ధాంతాలతో సమ సమాజ స్థాపనే లక్ష్యంగా దోపిడీ లేని సమాజం కోసం అంతరాలు లేని వ్యవస్థ కోసం దేశంలోనే మొట్టమొదటి రాజకీయ పార్టీ సిపిఐ పార్టీ అని నాటి నుండి నేటి వరకు కార్మిక, కర్షకుల సమస్యలతో పాటు దేశంలోని అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం పాటుపడుతూ హక్కుల సాధన కోసం, సమస్యల పరిష్కారం పోరాడుతున్న ఏకైక పార్టీ అని అన్నారు.దేశాన్ని పాలిస్తున్న నరేంద్రమోడీ ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని పక్కన పెట్టి, ప్రజలకు ఇచ్చిన హామీలను మరిచి కేవలం కార్పొరేట్ బహుళజాతి సంస్థలకు సంపన్న వర్గాలకు అనుకూల నిర్ణయాలు చేస్తూ దేశ సంపదను కొల్లగొడుతూ కాలయాపన చేస్తున్నారని, ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసి యువతకు ఉపాధి అవకాశాలు లేకుండా చేస్తున్నారని ఆరోపించారు.రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ఎన్నికల హామీలను అమలు చేయడంలో ఆలస్యం అవుతుందని,ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, నిరుద్యోగ భృతి, ఉద్యోగాల కల్పన, పెన్షన్స్ పెంపు, రైతుల ఋణమాఫీ తదితర హామీలను వెంటనే నేర వేర్చాలని లేకుంటే ప్రజా ఉద్యమాలు తప్పవని సృజన్ కుమార్ హెచ్చరించారు.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు మచ్చ రమేష్, మండల నాయకులు లంక అజయ్,శ్రీనివాస్ పవన్, సిద్దార్థ్, రాజయ్య, కనుకవంశీ తదితరులు పాల్గొన్నారు.

# భూముల సమస్యలను పరిష్కారానికి భూభారతి చట్టం ఒక మంచి అవకాశం

- రైతుకు అండగా ఉండేందుకు ఈ చట్టాన్ని తీసుకువచ్చాం...
- తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి...



**జహీరాబాద్ వెలుతురు ఏప్రిల్ 21:**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో జరిగిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టం -2025 అవగాహన సదస్సు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వల్లూరు. క్రాంతి, అడిషనల్ కలెక్టర్ మాధురి, అధికారులతో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించి ప్రారంభించారు. ఈసందర్భంగా సదస్సుకు హాజరైన రైతులకు భూ భారతి చట్టం - విధి విధానాలు వివరించారు. ఈ సందర్భంగా సెట్విన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ....కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొస్తున్న భూ భారతి చట్టం, భూముల సమస్యలను పరిష్కారానికి ఒక మంచి అవకాశమని,భూ సంబంధిత వివాదాలు త్వరగా పరిష్కరించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. భూ భారతి చట్టాన్ని క్షేత్ర స్థాయికి సమర్థవంతంగా తీసుకెళ్లేందుకు ఈ చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి ప్రతి గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. భూభారతి చట్టంలో రెవెన్యూ యంత్రాంగమే ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని తెలిపారు. భూభారతి చట్టం దేశానికి ఆదర్శం కాబోతుందని అని, ప్రతి రెవెన్యూ గ్రామానికి ఓ అధికారిని త్వరలో నియమిస్తామని తెలిపారు. రైతు భూముల సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని తెలిపారు. భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిన రాష్ట్ర ప్రభుత్వానికి జహీరాబాద్ నియోజకవర్గం ప్రజల తరపున ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలుపుతూ సంపూర్ణమైన సమస్యల పరిష్కారానికి సవరణలు సూచనలు అమలు చేస్తామని తీర్మానం చేశారు. ఈకార్యక్రమంలో ఆర్డీవో పి.రాంరెడ్డి,సిడిసి చైర్మన్ మహమ్మద్ ముబీన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి.నర్సింహారెడ్డి, జహీరాబాద్



మండల ఎమ్మార్వో, ఎం.పి.డివో, డివిజన్ అగ్రికల్చర్ అధికారి బిక్షపతి, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర వైస్ చైర్మన్ భీమయ్య, సీనియర్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, సిడిసి డైరెక్టర్ మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ జగన్మోహన్, మాజీ యం.పి.టి.సి నాగి శెట్టి, జుబేర్ పటేల్, యూత్ కాంగ్రెస్ సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి,బి.మల్లికార్జున్, జహీరాబాద్ మండల మాజీ యం.పి.టి.సిలు, మాజీ సర్పంచ్ లు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యలు త్వరితగతిన సులభంగా పరిష్కరించబడతాయి

- జియో మ్యాప్,జియో కోడ్ లతో పక్కగా హద్దుల నిర్ణయం...
- రైతులకు భూమి గుండె కాయ..
- నిర్ణీత గడువులోపు భూమి మ్యూటేషన్ దరఖాస్తుల పరిష్కారం..
- భూ భారతి చట్టం అవగాహన సదస్సులలో కలెక్టర్ క్రాంతి వల్లూరు...





**జహీరాబాద్ వెలుతురు ఏప్రిల్ 21:**

భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టంపై రైతులు పరిపూర్ణమైన అవగాహన ఏర్పర్చుకోవాలని కలెక్టర్ క్రాంతి వల్లూరు సూచించారు. ఈ చట్టంలోని అంశాలపై గ్రామాలలో విస్తృతంగా చర్చిస్తూ, తోటి రైతులకు అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. సోమవారం జహీరాబాద్ నియోజకవర్గం మొగుడుంపల్లి మండలంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో భూభారతి చట్టం అవగాహన సదస్సులలో అదనపు కలెక్టర్ మాధురి, ఆర్డీఓ రాంరెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా భూ భారతి చట్టం ద్వారా రైతులకు చేకూరే ప్రయోజనాల గురించి కలెక్టర్ ఒక్కో అంశం వారీగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. భూ సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం రూపొందించిన భూ భారతి (ఆర్ ఓ ఆర్) చట్టం - 2025 జనవరిలో గెజిట్ రూపంలో వచ్చిందని, సమగ్ర అంశాలను పొందుపరుస్తూ ప్రభుత్వం ఏప్రిల్ 14న ఈ చట్టాన్ని ప్రవేశపెట్టిందని కలెక్టర్ వివరించారు. భూ సమస్యలు కలిగిన రైతులు ఏడాది కాలం లోపు భూభారతి పోర్టల్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. భూ భారతి చట్టం ప్రకారం భూ సంబంధిత సమస్యలను నిర్దిష్ట గడువులోపు పరిష్కరించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. సమస్య పరిష్కారం కాకుంటే కలెక్టర్ కు లేదా సీసీఎల్ఏ కు అప్పీల్ చేసుకోవచ్చని, ఈ చట్టంలో కొత్తగా ల్యాండ్ ట్రిబ్యునల్ కూడా అందుబాటులో ఉంటుందని సూచించారు. ధరణి లో రెవెన్యూ కోర్టులను తొలగించడం వల్ల భూ వివాదాల విషయంలో రైతులు సివిల్ కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేదని గుర్తు చేశారు. దీనివల్ల రైతులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించిన ప్రభుత్వం ప్రస్తుత భూభారతి చట్టం ద్వారా ఇదివరకటి తరహాలోనే రెవెన్యూ కోర్టులు పునరుద్ధరించిందని వివరించారు. భూ సమస్యలను స్థానికంగానే పరిష్కరించుకునేందుకు రెవెన్యూ డివిజన్ అధికారికి, కలెక్టర్ కు అధికారాలు కల్పించారని తెలిపారు. అయినా కూడా సమస్య పరిష్కారం కాలేదని రైతులు భావిస్తే అప్పీలు చేసుకోవచ్చని సూచించారు. ఆర్థిక స్థోమత లేని పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం కూడా సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం సరైంది కాదని భావిస్తే కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయంపై అభ్యంతరం ఉంటే ల్యాండ్ ట్రిబ్యునల్ కు అప్పీల్ చేసుకోవచ్చని అన్నారు. కాగా, ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డులు తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని అన్నారు. రెవెన్యూ



వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. ప్రస్తుతం ధరణి లో ఉన్న భూ రికార్డులు భూ భారతి చట్టంలో కొనసాగుతాయని తెలిపారు. భూ హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు అర్హులైన వారు జిల్లాలో నూతన చట్టం అమల్లోకి వచ్చిన ఏడాదిలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పెండింగ్ లో ఉన్న సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. వీటికి సంబంధించి త్వరలోనే మార్గదర్శకాలు వెలువడనున్నాయని తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ మాధురి మాట్లాడుతూ భూ భారతి చట్టం పై ఏమైనా సందేహాలు ఉంటే తీర్చడానికి అధికారులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని అన్నారు. ఈ సదస్సులో స్థానిక అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# నీటి దాహంతో జనాలు తల్లడిల్లుతుంటే..
# అక్రమ మోటర్లకు ఎమ్మెల్యే మద్దతా..?

- గాదె శివ చౌదరి

**అధికారులపై ఒత్తిడి ఎందుకు..?**



**కూకట్ పల్లి ఏప్రిల్ 21 వెలుతురు:**
కూకట్పల్లి నియోజకవర్గంలో పెరిగిపోతున్న అక్రమ మోటర్లు, అనధికార బిల్డింగ్‌లపై ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును ఉద్దేశించి యువ కాంగ్రెస్ నేత గాదె శివచౌదరి సంచలన వ్యాఖ్యలు చేశారు. సోమవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ ప్రజలు తీవ్రంగా నీటి కొరతతో బాధపడుతుంటే, కొందరు శక్తివంతులు జిహెచ్ఎంసి సరఫరా చేసే మంజీరా నీటిని అక్రమంగా మోటర్ల ద్వారా గుంజుకుంటున్నారని ఆరోపించారు. 10 శాతం మంది అక్రమ మోటర్లతో నీటిని ఎత్తుకుపోతే%ొా% మిగతా 90 శాతం ప్రజలు ఎండల్లో నీటి కోసం తిరగటం న్యాయమా? అని ఎమ్మెల్యేను ఉద్దేశించి ప్రశ్నించారు. అక్రమంగా నిర్మిస్తున్న అపార్ట్‌మెంట్లకు పట్టపగలే మద్దతు పలకడం వెనుక మీ అనుచరుల వాటా ఎంత? అని ప్రశ్నించారు.

నిబంధనలు పాటించక నిర్మించిన నిర్మాణాలను జిహెచ్ఎంసి అధికారులు సీల్ చేయగా, వాటిని తిరిగి విడుదల చేయాలంటూ అధికారులను బెదిరించడం ఎంతవరకు సమంజసమని గాదె శివచౌదరి మండిపడ్డారు. ఒక ప్రజాప్రతినిధిగా తప్పు చేసిన వారిని తప్పని చెప్పు బాధ్యత ఉండగా.. అటువంటి అధికారులను బెదిరించే ప్రయత్నం చేయడం ఏమిటని నిలదీశారు. అక్రమ దారులకు మీరు ఇప్పుడు వత్తాసు నిలబడితే రేపు సమాజం మొత్తం చెడు మార్గంలో నడిచే అవకాశం ఉందన్నారు. అక్రమాలు చేసే పది శాతం మందినీ ఒకలా సక్రమంగా బతికే 90 శాతం మంది ప్రజల%అబ% ఒకలా చూడొద్దని పేర్కొన్నారు. అక్రమ మోటర్లను ప్రోత్సహించి 10 శాతం మందికి లాభం కలిగించి, 90 శాతం ప్రజలకు ఇబ్బందులు కలిగించడం ప్రజాసేవ కాదని స్పష్టం చేశారు. అక్రమాలకు అండగా నిలవడం, ప్రజలకు నష్టం చేయడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. ఇకనైనా ధర్మం, న్యాయం పక్షాన నిలవాలని ఎమ్మెల్యేను కోరారు.

# అజాగ్రత్త వల్లే రోడ్డు ప్రమాదాలు..

- రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత.
- రోడ్డు ప్రమాదాలకు గురై తల్లిదండ్రులకు తీరని దుఃఖం మిగల్చవద్దు.
- జాతీయ రహదారులపై ఎక్కడపడితే అక్కడ వాహనాలు అనుమతి లేకుండా పార్కింగ్ చేస్తే చర్యలు తప్పవు
- జిల్లా ఎస్పీ .డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐపిఎస్



**మెదక్ వెలుతురు ఏప్రిల్ 21:**
సోమవారం రోజున జిల్లా పోలీసు కార్యలయంలో జిల్లా ఎస్పీ శ్రీ.డి. ఉదయ్ కుమార్ రెడ్డి ఐపిఎస్ మాట్లాడుతూ కేవలం మానవ తప్పిదాలు, నిర్లక్ష్యం, అజాగ్రత్తవల్లనే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి అని అన్నారు. చాలామంది రోడ్డు ప్రమాదాల బారిన పడి అర్ధాంతరంగా చనిపోతున్నారని అన్నారు. జాతీయ రహదారి వెంట ఉండే గ్రామాల ప్రజలు, వ్యవసాయ పనులకు వెళ్ళే వారు జాగ్రత్తగా వెళ్ళాలని సూచించారు. ప్యాసింజర్ వాహనాలపై పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించడం, అధిక లోడు తో వాహనాలు నడపడం ప్రమాదకరం అన్నారు. రహదారులపై వాహనాలను ఎక్కడపడితే అక్కడ అనాతరైజ్డ్ పార్కింగ్ చేస్తే అలాంటి వాహనాలపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అధిక లోడ్ వల్ల వాహనాలు కడిషన్ తప్పి డ్రైవర్ సరైన పద్ధతిలో వాహనాన్ని నడపడం ఇబ్బంది అవుతుంది అన్నారు. జిల్లాలో నిత్యం వాహనాల తనిఖీలు నిర్వహిస్తూ నిభందనలు ఉల్లంఘించిన వారిపై జరిమాలు, కేసులు నమోదు చేస్తున్నాము అని అన్నారు. వాహనదారులు కూడా బాధ్యతగా ఉంటూ నిభందనలు పాటించాలని అన్నారు. రోడ్డు భద్రతా ప్రమాదాల నివారణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని నియమ నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడపాలని కోరారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దు, హెల్మెట్ ధరించాలి, సీటు బెల్ట్ విధిగా పెట్టుకోవాలి, అధికవేగంతో వాహనం నడపవద్దు, వాహన సామర్థ్యానికి మించి రవాణా చేయవద్దు, రాంగ్ పార్కింగ్ , రాంగ్ రూట్ ప్రయాణం చేయవద్దు, ట్రిపుల్ రైడింగ్, బైక్ రేసింగ్ చేయవద్దు. అజాగ్రత్తతో వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాలకు గురై కుటుంబాలకు దుఃఖం మిగల్చవద్దు అని, ప్రతి ఒక్కరూ సురక్షితంగా గమ్యానికి చేరుకోవాలని అన్నారు.

# బ్రతుకు భారమై ఇద్దరు పిల్లలతో వాగులో దూకిన తల్లి

## ఇద్దరు పిల్లలు మృతి, తల్లిని చికిత్స కోసం హాస్పత్రి కి తరలింపు

**తూప్రాన్ వెలుతురు ఏప్రిల్ 21:**
శివ్వంపేట మండలం దంతాన్ పల్లి గ్రామానికి చెందిన వడ్డేపల్లి మమత ఇద్దరు పిల్లలు పూజిత (7), తేజస్విని(5)లను సోమవారం ఉదయం తూప్రాన్ పట్టణ శివారులోని ప్రో ఆగ్రో సీడ్స్ కంపెనీ వద్ద గల హాల్దీ వాగు లోని చెక్ డ్యాం లో దూకి ఆత్మహత్య కు పాల్పడింది. ఇది గమనించిన స్థానికులు ఆమెను బయటకు లాగగా పిల్లలు గల్లంతయ్యారు. మమత భర్త చనిపోవడంతో ఇద్దరు పిల్లలతో తల్లిగారి ఇంటి వద్ద ఉంటోంది. సమాచారం అందుకున్న పోలీసులు తూప్రాన్ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రంగ కృష్ణ, ఎస్ఐ శివానందం ఆధ్వర్యంలో గాలింపు చేపట్టారు. ఇద్దరు పిల్లల శవాలను వెలికి తీసి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు. బ్రతుకు భారమై ఇద్దరు పిల్లలతో తల్లి వాగులో దూకి ఆత్మహత్య కు పాల్పడింది. మాసాయిపేటకి చెందిన వడ్డేపల్లి మమత తన ఇద్దరు పిల్లలు పూజిత (7), తేజస్విని (5)తో కలిసి వాగులో దూకింది. అది గమనించిన స్థానికులు ఆమెను బయటికి లాగగా ఇద్దరు పిల్లలు మాత్రం మృత్యువాత పడ్డారు. మమత భర్త చనిపోవడంతో ఇద్దరి పిల్లలతో కలిసి శివ్వంపేట మండలం దంతాన్ పల్లి గ్రామంలోనీ తల్లి ఇంటివద్దే ఉంటుంది. సోమవారం రోజున ఉదయం తన పిన తల్లి కూరగాయలు వంట ఖర్చు విషయంలో గొడవ పడగా మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబీకులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఇద్దరి పిల్లల శవాలను పోస్ట్ మార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శివానందం తెలిపారు.



మరణించిన ఇద్దరు పిల్లలను చూసి రోదిస్తున్న తల్లి
సంఘటన స్థలానికి చేరుకొని విచారిస్తున్న పోలీసులు

## ఏసీబీ వలలో చిక్కిన అవినీతి పోలీస్ అధికారి

- మణుగూరు పోలీస్ స్టేషన్ అధికారి, ఓ ఛానల్ రిపోర్టర్



**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఏప్రిల్ 21:**
మణుగూరు రక్షక భట నిలయములో నమోదైన ఓ కేసు విషయంలో ఫిర్యాదుధారుని తో సహా అతని బంధువు పేర్లను నిందితులుగా చేర్చకుండా ఉండటానికి లంచం డిమాండ్ చేసి అధికారిక అనుకూలతను చూపేందుకు ఫిర్యాదుదారుని నుండి రూ.4,00,000/- డిమాండ్ చేసి, రూ.1,00,000/- లంచం తీసుకుంటూ తెలంగాణ అనిశా అధికారులకు మణుగూరు రక్షక భట నిలయ అధికారి (ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్) - ఎస్. సతీష్ కుమార్ మరియు బిగ్ టీవీ రిపోర్టర్ - ఎం. గోపి లు పట్టు పడ్డారు, వీరి ఇరువురు పై కేసులు నమోదయ్యాయి, ఈ కేసులో ఏసీబీ అధికారులు విచారణ జరుపుతున్నారు, అయితే ఒకవేళ ఏ ప్రభుత్వ సేవకుడు అయినా లంచం అడిగినట్లయితే ప్రజలు దయచేసి తెలంగాణ అవినీతి నిరోధక శాఖ వారి "టోల్ ఫ్రీ నెంబర్ 1064 కు డయల్ చేయండి". అంతే కాకుండా వివిధ సామజిక మధ్యమాలయిన "వాట్సాప్( 9440446106) ఫేస్ బుక్ (Telangana ACB%) మరియు ఎక్స్ (TelanganaACB)" ద్వారా కూడా తెలంగాణ అనిశా ను సంప్రదించవచ్చునని ఏసీబీ అధికారులు తెలిపారు,అలాగే ఫిర్యాదుధారుల / బాధితుల వివరములు గోప్యంగా ఉంచబడుతాయని తెలిపారు .

# ఏసీబీ వలలో మరో అవినీతి అధికారి

## ఆర్మూర్ పంచాయత్ రాజ్ సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ శర్మ



**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఏప్రిల్ 21:**
ఎఫ్.టి.ఎఫ్ (నిధుల బదిలీ ఉత్తరువు) పత్రాలపై ఆర్మూర్ పంచాయతి రాజ్ శాఖ లోని మాజీ కార్యనిర్వాహక ఇంజనీరు మరియు ప్రస్తుత నిజామాబాద్ పంచాయతి రాజ్ శాఖ లోని కార్యనిర్వాహక ఇంజనీరు యొక్క సంతకం పొందడం కొరకు" అధికారిక సహాయం చేసేందుకు ఫిర్యాదుధారుని నుండి రూ.7,500/- లంచం డిమాండ్ చేసి ఏసీబీ అధికారులకు ఆర్మూరు పంచాయత్ రాజ్ శాఖ లోని సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ శర్మ పట్టు పడ్డారు , ఈ కేసులో తదుపరి విచారణను ఏసీబీ అధికారులు ప్రారంభించారు , ఫిర్యాదు దారుడి అభ్యర్థనమేరకు తగ్గించిన లంచం రూ.7,000/- తీసుకుంటూ తెలంగాణ అనిశా అధికారులకు పట్టుబడిన ఆర్మూర్ పంచాయతీ రాజ్ శాఖ లోని కార్యనిర్వాహక ఇంజనీరు వారి కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న ఎన్. శ్రీనివాస శర్మ." ఏసీబీ అధికారులు కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు, ఒకవేళ ఏ ప్రభుత్వ సేవకుడు అయినా లంచం అడిగినట్లయితే ప్రజలు తెలంగాణ అవినీతి నిరోధక శాఖ వారి "టోల్ ఫ్రీ నెంబర్ 1064 కు డయల్ చేసి ఫిర్యాదు చేయవచ్చు అని ఏసీబీ అధికారులు తెలిపారు,

## ఏసీబీ వలలో చిక్కిన చిల్పూర్ రెవెన్యూ ఆర్ ఐ



**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఏప్రిల్ 21:**
ఫిర్యాదుధారునికి మరియు అతని సోదరుడికి సంబంధించిన భూమి మ్యుటేషన్ దస్తావేజుకు సంబంధించిన క్షేత్రస్థాయి ధృవీకరణ నివేదికను సమర్పించడానికి లంచం డిమాండ్ చేసి దానికి సంబంధించి లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు చిక్కిన రెవిన్యూ అధికారి వినీత్ కుమార్,అలాగే మండల తహశీల్దార్ ద్వారా ప్రాసెస్ చేపించడానికి" అధికారిక సహాయం చేయడానికి ఫిర్యాదుదారుడి నుండి రూ.26,000/- లంచం తీసుకుంటుండగా తెలంగాణ అనిశా అధికారులకు జనగాం జిల్లా చిల్పూర్ మండలం, తహశీల్దార్ కార్యాలయంలోని రెవిన్యూ ఇన్స్పెక్టర్ వినీత్ కుమార్ ను ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు,ఆయన పై ఏసీబీ అధికారులు కేసు నమోదుచేసి విచారిస్తున్నారు,ఒకవేళ ఏ ప్రభుత్వ సేవకుడు అయినా లంచం అడిగినట్లయితే ప్రజలు దయచేసి తెలంగాణ అవినీతి నిరోధక శాఖ వారి "టోల్ ఫ్రీ నెంబర్ 1064 కు డయల్ చేయండి" అని ఏసీబీ అధికారులు తెలిపారు

# విగ్రహాల ఏర్పాటులో సమన్వయంతో వ్యవహరించాలి

- ఎస్సీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



**కొల్చారం, వెలుతురు న్యూస్ ఏప్రిల్21:**
మండల కేంద్రమైన కొల్చారం గ్రామాన్ని రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్పర్సన్ బక్కి వెంకటయ్య సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన వివాదాస్పదమైన అంబేద్కర్ విగ్రహం, శివాజీ విగ్రహం ఏర్పాటులకు జరుగుతున్న పనులను పరిశీలించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం మాట్లాడుతూ గ్రామ ప్రజలు సమన్వయంతో అన్నదమ్ముల్లాగా పరస్పర సహకారంతో ఉండాలన్నారు. అంబేద్కర్ శివాజీ ఇద్దరు మహనీయులేనని కొనియాడారు. మహనీయుల ను అవమానపరిచేలా వ్యవహరించవద్దన్నారు. విగ్రహాల ఏర్పాటులో పోటీతత్వం విడాలన్నారు. అధికారులు సమస్య పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ విషయమై కలెక్టర్ స్పందించి వివాదం సద్దుమణిగేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాలల హక్కుల సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మైసయ్య, జాతీయ మాల మహానాడు తెలంగాణ ప్రచార కార్యదర్శి ఆకుల పెంటయ్య, జాతీయ మాల మహానాడు మెదక్ జిల్లా అధ్యక్షుడు సంజీవ్, ఇతర నాయకులు మాధవి, జైవర్ధన్, సత్యనారాయణ, షేకులు, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ పంటకు రైతు భరోసా వేయాలి



**కొల్చారం, వెలుతురు న్యూస్ ఏప్రిల్ 21:**
ప్రస్తుత వాతావరణ పరిస్థితుల కారణంగా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు. ఎమ్మెల్యే సోమవారం మండల పరిధిలోని కొల్చారం, అప్పాజీపల్లి, పోతన శెట్టిపల్లి గ్రామాలలో దాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అకాల వర్షాల కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, కొనుగోలు కేంద్రాలలో తూకం వెంట వెంటనే చేపట్టాలన్నారు. ఆలస్యం చేయకుండా రవాణా సౌకర్యం కల్పించాలన్నారు. గత సీజన్ పెండింగ్ వాటితో కలిపి సన్నబియ్యం బోనస్ వేయాలన్నారు. ఖరీఫ్ సీజన్ కు రైతులు ముందు ముందే ప్రణాళిక చేసుకుంటారు కాబట్టి రైతు భరోసా వెంటనే వేయాలని డిమాండ్ చేశారు. యాసంగి పంట రైతు భరోసా కూడా పెండింగ్ ఉందని వాటిని ఈ పంటకు కలిపి వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయాల సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, మండలాధ్యక్షుడు గౌరీ శంకర్ గుప్తా, యువత అధ్యక్షుడు సంతోషరావు, నాయకులు ముత్యం గారి సంతోష్ కుమార్, ఇంద్రసేనారెడ్డి, సొసైటీ చైర్మన్ మనోహర్, సీఈవో కృష్ణ, ఏవో శ్వేతాకుమారి, గోదావరి, వినోద్ నాయక్, కరెంటు రాజా గౌడ్, చంటయ్య, కిష్టయ్య, ప్రభాకర్, పాందుర వెంకటేశం, దొడ్ల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# వివాదాలకు చోటిస్తే చర్యలు తప్పవు

- ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి



**కొల్చారం, వెలుతురు న్యూస్ ఏప్రిల్21:**
మండల కేంద్రమైన కొల్చారంలో వివాదాస్పదమైన అంబేద్కర్ విగ్రహం, శివాజీ విగ్రహ ఏర్పాటుకు చేస్తున్న పనులను జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి సోమవారం పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ గ్రామస్తులకు ఇబ్బంది కలిగించే చర్యలు చేపడితే చట్టం తన పని తాను చేసుకుపోతుందని హెచ్చరించారు. గ్రామస్తులు యువకులు కూర్చుని మాట్లాడుకుని సమస్యను పరిష్కరించే దిశగా సాగాలన్నారు. లేనియెడల ఇరు వర్గాలపై చర్యలు తీసుకోవాలని డిఎస్పీని ఆదేశించారు. అంబేద్కర్, శివాజీ మహనీయులని, వారి విగ్రహాలు నడిరోడ్డులో నిలిపి అవమానపరిచేలా ప్రవర్తించకూడదని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ ప్రసన్నకుమార్, మెదక్ రూరల్ సీఐ రాజశేఖర్ రెడ్డి, ఎస్ఐ మహమ్మద్ గౌస్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# జెఈఈ మెయిన్ 2025 ఫలితాల్లో శ్రీ చైతన్య ప్రభంజనం

**తూప్రాన్, వెలుతురు ఏప్రిల్,21:**
జెఈఈ మెయిన్ 2025 ఫలితాల్లో మరోసారి శ్రీచైతన్య ప్రభంజనం సృష్టించింది. ఈ ఫలితాల విజయోత్సవ సంబరాలను తూప్రాన్ శ్రీచైతన్య పాఠశాలలో ఘణంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రామకృష్ణారావు, డీన్ అశోక్, సిఎస్ ఐకాన్ ఇంచార్జి రాజేష్, ప్రైమరీ ఇంచార్జి కళావళి, ప్రీప్రైమరా ఇంచార్జి ఉషా మేడమ్ కేక్ కట్ చేసి విజయోత్సవ సంబూరాలు జరుపుకున్నారు, ఈ కార్య క్రమంలో ఉపాధ్యా యబ్బందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.





సోమవారం రోజున హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ డివిజన్లోని గత కొన్ని రోజులుగా వీధి దీపాలు వెలుగనిచోట కొత్త వీధి దీపాలను అమర్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జి రామన్ గౌడ్, జాకి,సందీప్, జైస్వాల్, హితేష్,ఆదర్శ్ తదితరులు పాల్గొన్నారు.
**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 21:**

# ప్రైవేటు బడి వద్దు.. ప్రభుత్వ బడి ముద్దు..



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 21**

దుబ్బాక గ్రామంలోని ముందస్తుగా బడిబాట కార్యక్రమంలో మన ఊరి పిల్లల్ని మన ఊరి బడిలోనే చేర్పించండి. ప్రైవేట్ బడి కన్నా ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్నో వసతులు కలిగి ఉన్నాయి. ప్రైవేటు బడి వద్దు ప్రభుత్వ బడి ముద్దు అనే నినాదంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యతమైన విద్యను అందించడం జరుగుతుంది. కాబట్టి మన గ్రామ విద్యార్థులందరూ కూడా ప్రభుత్వ పాఠశాలల్లో వాళ్ల తల్లిదండ్రులు చేర్పించాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు చల్ల భవాని, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు కొలను లలిత ఉపాధ్యాయులు జె.అరుణ ఏ.వెంకటేశం, ఏం. స్వామి ఎన్ క్రాంతి, ఎండి నజీర్, ఎస్. నాగమణి, బి .మహేష్ పీ. రేణుక డి. ధనమ్మ సిహెచ్ .రవి పి.సుష్మిత అంగన్వాడీ టీచర్ పి.సరళ దుబ్బాక పూర్వ విద్యార్థులు గట్టు రమేష్, గుండాల నరేష్, ఉప్పుల. మచ్చగిరి, గోగు నవీన్, గట్టు ,బాలు గుండల, ప్రసాద్ గుండాల, అనిల్ కంబాలపల్లి, శ్రీశైలం, గట్టు.సుందర్, గాదె. రాజకుమార్, గట్టు రాము, గట్టు, జ్యోతిబాస్, కొండ.సాయి, పుట్టల. ఉదయ్, పైళ్ళ, లింగస్వామి, గట్టు విష్ణు, గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.ం

# సప్త సముద్రాలను ఈదడమే తమ లక్ష్యం

- క్వీనీ విక్టోరియా





**వెలుతురు ,హైదరాబాద్ 20ఏప్రిల్ :**

డ్రగ్స్ కు దూరంగా ఉండాలని, శాం తిని కాపాడాలని పేర్కొంటూ బర్క త్ పురకు చెందిన అంతర్జాతీయ స్విమ్మర్ గంధం క్వీని విక్టోరియా, ఆమె కుమారుడు స్టీఫెన్ కుమార్ లు శ్రీలంక తలమన్నార్ నుంచి తమిళనాడులోని రామేశ్వరం ధనుస్కోడి వరకు రిలే స్విమ్మింగ్ చేసి సరికొత్త రికార్డు నెలకొల్పారు. తల్లి, కుమారుడుతో పాటు మరో ముగ్గురు బెంగుళూరుకు చెందిన మోహన్ రావు, ఆశ, రఘులతో కలిసి ఈ రీలే స్విమ్మింగ్ చేశారు. ఆదివారం ఉదయం 5:30 గంటల కు శ్రీలంక తల మన్నార్ నుంచి ఈ రిలే స్విమ్మింగ్ ప్రారంభించి 34.5 కిలోమీటర్ల దూరంలోని తమిళ నాడు రామేశ్వరం ధనుస్కోడి వరకు 9గంటల 35 నిముషాల వ్యవధిలో స్విమ్మింగ్ చేసి రికార్డు నెలకొల్పారు. ఈ అయిదుగురు బృందం దనుస్కోడికి ఆదివారం సాయంత్రం 3.25 నిముషా లకు చేరుకున్నారు. ఇండియన్ స్విమ్మిం గ్ ఫెడరేషన్ ఉపాధ్యకుడు సతీష్ కుమార్ మట్ట సారథ్యంలో నిర్వ హించగా విజయకుమార్ అబ ర్వాల్ గా వ్యవహరించారు. సప్త సముద్రాలను ఈదడమే తమ లక్ష్య మని క్విని విక్టోరియా వెల్లడించారు.

## రెవెన్యూ అధికారులపై పొంగులేటి ఆగ్రహం

- **చట్టాలపై అవగాహన లేకపోవడంపై మండిపాటు**

**నల్గొండ,ఏప్రిల్21( వెలుతురు):**

రెవెన్యూ అధికారుల తీరుపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం నల్గొండ జిల్లా చందంపేటలో భూభారతిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి పొంగులేటి హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతులు తమ భూ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. రైతులు ఫిర్యాదుతో ఆర్డీవో రమాణారెడ్డి, తహసీల్దార్‌లను మంత్రి ప్రశ్నలు అడగగా వారి నుంచి ఎలాంటి సమాధానం రాలేదు. దీంతో రెవెన్యూ డివిజన్‌పై ఏమాత్రం అవగాహన లేకుండా ఎలా ఉన్నారని ఆర్డీవోపై పొంగులేటి ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు తీరు మార్చుకోవాలని హెచ్చరించారు. ఇకపోతే అంతకుముందు ఇబ్రహింపట్నంలో జరిగిన సదస్సులో మంత్రిపాల్గొన్నారు. రైతుల సమస్యకు భూభారతి తీసుకుని వచ్చామని అన్నారు. ధరణితో అక్రమాలు చోటు చేసుకున్నాయని, వాటికి ఇందులో చెక్ పెట్టామని అన్నారు.

# అమ్మ ఒడిలాంటి ప్రభుత్వ పాఠశాలలోనే మీ పిల్లలను చేర్పించండి

**రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 21**

మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వెల్లంకిలో బడిబాట కార్యక్రమం పాంప్లెట్ ను స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కె శేఖర్ , ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేందర్ రెడ్డిలు సంయుక్తంగా ఆవిష్కరించడం జరిగింది. అనంతరం బడిబాట కార్యక్రమాన్ని మండల విద్యాధికారి గవ్వజ్యోతి ప్రారంభించారు. గ్రామంలో విద్యార్థులచే బడిబాట ర్యాలీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. పాఠశాల విద్యార్థులు నృత్యం ద్వారా అందరు విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలోని చేరాలని సూచించారు. మండల విద్యాధికారి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి సామాజికంగా ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందించాలని, మా ఉపాధ్యాయులు జవాబుదారీతనంగా ఉంటారని తెలిపారు. ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కె. శేఖర్ మాట్లాడుతూ విద్యార్థుల భావి భవిష్యత్తుకు ప్రభుత్వ పాఠశాలలు పునాది అని




తెలియజేశారు. అదేవిధంగా మేధావులు తయారైంది కూడా ప్రభుత్వ పాఠశాలలోనే అని తెలిపారు.అందువల్ల ప్రభుత్వ పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉంటారని , మంచి మేధో సంపత్తి కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని ,కాబట్టి విద్యార్థులకు నైతిక విలువలు పెంపొందించడానికి,జీవితం పట్ల అవగాహన పెంపొందించడానికి, ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలని తెలియజేశారు. ఉన్నత పాఠశాల వెల్లంకి ప్రధాన ఉపాధ్యాయులు సురేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను చులకన భావంతో చూడడం వల్ల ఇప్పటి ఒక తరము నాశనం అవుతుందని తెలియజేశారు. అలా కాకుండా ప్రభుత్వ పాఠశాలలో పంపిస్తే జీవిత ఆశయాలు, నైతిక విలువలు , జీవితం ఎలా కొనసాగాలి అనే విషయాలన్నీ కూడా చదువుతోపాటు ప్రభుత్వ పాఠశాలలోని నేర్చుకుంటారని తెలియజేశారు . పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ మన పాఠశాలను జిల్లా స్థాయిలో ఉత్తమ పాఠశాలగా తీర్చిదిద్దడానికి మీ పిల్లలందరినీ మా పాఠశాలలోనే చేర్పించాలని తెలియజేశారు . ఆచార్య కూరెళ్ళ గ్రంధ పాలకులు తాటిపాముల స్వామి, ప్రముఖ జర్నలిస్టు శశిధర్ రెడ్డి ,కర్రే రాజు, పాఠశాల ఉపాధ్యాయులు ఇట్టె సోమిరెడ్డి , ఉయ్యాల బిక్షమయ్య ,దూదిగామ సువర్ణ, మందుగుల వెంకటయ్య, కొసనం మాధవి, అలాగే అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# ఖజానాను దెబ్బతీస్తున్న ఉచితాలు

- **సంక్షేమం పేరుతో ఆర్థిక దివాళా**
- **హెచ్చరికలను పట్టించుకోని పాలకులు**

**న్యూఢిల్లీ,ఏప్రిల్21( వెలుతురు):**

నగదు బదిలీ పథకాలు ఇప్పుడు దేశాన్ని అప్పుల ఊబిలో నెడుతున్నా.. వాటిపై అజమాయిషీ లేకుండా పోతోంది. పోటీపడి నేతలతంతా నగదు బదిలీ పథకాలను అనుసరిస్తు న్నారు. వాటిని ఇంకా కొనసాగించాలని చూస్తున్నారు. ఇవి ఎత్తేస్తే ఎక్కడ తమ పీఠం కదిలిపోతుందో అన్న భయంలో అమలవుతున్నాయి. ప్రజలు ఉచితాలకు అలవాటు పడి పనులకు వెళ్లడం లేదు. నిరుద్యోగం పెరుగుతోంది. ఇలా అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఉచిత పథకాలతో ఖాజానాలను ఖాళీ చేస్తున్నాయి. ఓటుబ్యాంక్ రాజకీయాలకు పాల్పడుతూ ఇదే అభివృద్ధి అని దేశాన్ని మభ్యపెడుతున్నాయి. ప్రత్యేకంగా ఎపిలో డబ్బుల పందేరంతో ఆర్థికంగా దివాళా దిశకు చేరుకుంది. జగన్ హయాంలో పథకాల పేరుతో నేరుగా ప్రజల ఖాతాల్లో డబ్బులు జమచడంతో ఇప్పుడు ఎపిలో వడ్డీలు కట్టలేక చస్తున్నారు. తెలంగాణలో కూడా దుబారాను



పేదల జపం చేస్తున్నారు. దేశంలో మరో వందేళ వరకు పేదరికం ఉండాలని కోరుకుంటున్నారు. ఎన్నికల్లో గెలవడమే లక్ష్యంగా పథకాలను ప్రవేశ పెడుతున్నారు. పేర్లు వేరయినా అందరి లక్ష్యం ఓట్లబేరమే అని చెప్పకతప్పదు. ఉచిత పథకాలపై అప్పుడప్పుడూ సుప్రీంకోర్టు చివాట్లు పెడుతున్నా మార్పు రావడం లేదు. కిలో రూపాయికే బియ్యం, వీటయితే సన్నబియ్యం. ఉచిత విద్యుత్, ఉచిత బస్సు, వుచిత పెన్షన్, ఉచితబీమా, ఉచితం పేరుతో మరెన్నో పథకాలు అరికట్టే ప్రయత్నాలు మాత్రం చేయడం లేదు. కిలో రూపాయి బియ్యం పథకం దుబారా ద్వారా వేలకోట్లు దుర్వినియోగం అవుతున్నాయి. ఈ పథకాన్ని రెండు తెలుగు రాష్ట్రాలు గొప్పగా చెప్పుకుంటున్నాయి. రైతుబంధులో భూములు ఉన్నా వ్యవసాయం చేయని వారికి కూడా పంపిణీ చేశారు. ఇలాంటి దుబారాను అరికడితే ఖజానాపై భారం తగ్గుతుంది. కానీ ఈ దిశగా ఆలోచనలు చేయడం లేదు. ఎపిలో అయితే ఇక అభివృద్ధి అన్నది ఏ మాత్రం కనిపించకుండా పోయింది.

. దుబరా పథకాలతో రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక క్రమశిక్షణ పాటించట్లేదు. ఉచిత పథకాలు ఇలాగే కొనసాగితే ఆర్థిక సంక్షోభం తప్పదన్న హెచ్చరికలను బేఖాతరు చేస్తున్నారు. రాష్ట్రాలు ప్రకటిస్తున్న పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ మాత్రం జరగడం లేదు.

వ్యవసాయ రుణమాఫీ వంటి ఆర్థికంగా అలివిగాని హామీలు అందోళన కలిగిస్తున్నాయి. తెలంగాణ రెవెన్యూ ఆదాయంలో 35 శాతం మేర జనాకర్షక పథకాలకే ఖర్చువుతోందని ఎస్‌బీఐ గతంలో ఓ నివేదికలో పేర్కొంది. ఇది ఎక్కువ కాలం సాధ్యం కాదని.. ఆర్థిక విపత్తుకు కారణమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించింది. ఒక్క తెలంగాణే కాదు.. ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్ గఢ్, బిహార్, ఝార్ఖండ్, పశ్చిమ బెంగాల్, కేరళ రాష్ట్రాలు తమ రెవెన్యూ ఆదాయంలో 5 నుంచి 19 శాతం దాకా ఉచిత,జనాకర్షక పథకాలకే ఖర్చు చేస్తున్నాయి. ఆయా రాష్ట్రాల సొంత పన్ను ఆదాయాన్నే పరిగణనలోకి తీసుకుంటే ఆ ఖర్చు ఏకంగా 63 శాతం దాకా కూడా ఉంటున్నట్టు ఆ నివేదిక స్పష్టం చేసింది.

జీఎస్‌డీపీలో నాలుగు శాతానికి పైగా ఆర్థిక లోటుతో.. ఆరు రాష్ట్రాల పరిస్థితి ప్రమాదం అంచున ఉన్నట్టు హెచ్చరించింది. అలాగే.. ఏడు రాష్ట్రాల ఆర్థికలోటు వాటి బ్జడెట్ లక్ష్యాలను మించిపోగా.. 11రాష్ట్రాలు మాత్రం ఆర్థికలోటును బడ్జెట్ లక్ష్యాలకు దిగువన లేదా సమానంగా ఉంచగలిగినట్టు ఎస్‌బీఐ తన నివేదికలో పేర్కొంది.అరుణాచల్ ప్రదేశ్, ఝార్ఖండ్, కేరళ, మహారాష్ట్ర, రాజస్థాన్, అసోం, బిహార్ రాష్ట్రాలు బ్జడెట్ అంచనాలకు మించి ఆర్థికలోటును ఎదుర్కొంటున్నట్టు వెల్లడించింది. అదే సమయంలో.. ఏపీ, అసోం, గుజరాత్, హరియాణా, మహారాష్ట్ర, రాజస్థాన్, తెలంగాణ, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలు జీఎస్‌డీపీ వృద్ధిని.. స్థూలజాతీయోత్పత్తి (జీడీపీ) కన్నా ఎక్కువగా చూపుతున్నట్టు పేర్కొంది.

ఈ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చూపుతున్న గణాంకాల మధ్య తేడాల గురించి ప్రస్తావించింది. ఇలాంటి తేడాలు గతంలోనూ ఉండేవని అభిప్రాయపడింది. కేంద్రం నుంచి వచ్చే జీఎస్టీ ఆదాయం పలు రాష్ట్రాల పన్ను ఆదాయంలో ఐదో వంతు దాకా ఉంటోంది. దాంట్లో అధిక భాగం ఉచితాలకే ఖర్చవుతోంది.

# మృత్యు మార్గంగా మారిన హైవే

- **అతి వేగమే కారణంగా ప్రమాదాలు**

**కర్నూలు,ఏప్రిల్21( వెలుతురు):**

కర్నూలు హైవే మృత్యుమార్గమైంది. హైవే ప్రమాదాలు జిల్లాలో మామూలయ్యాయి. ప్రమాదాలు జరిగినప్పుడు తప్ప మిగతా సమయాల్లో అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి. హైవేపై వేగం నియంత్రణ నిబంధనలు పాటించక పోవడమే దీనికి కారణం. దీంతో భద్రత లేమి స్పష్టంగా కనిపిస్తోంది. అంతులేని వేగంతో వాహనాలు దూసుకెళ్లి రోడ్డు పైన నెత్తురు చిందుతున్నాయి. రహదారి నిబంధనలేవీ అమలు కావడం లేదు. ప్రయాణికుల ప్రాణాలు గాల్లో కలిసి పోతున్నాయి. తరచూ ఎక్కడో ఒక చోట ఘోర ప్రమాదాలు జరుగుతున్నాయి. ఘటన జరిగినప్పుడు తప్ప మళ్లీ అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శ ఉంది. వెల్దుర్తి, డోన్, ప్యాపిలి ప్రాంతాల్లోని హైవేలో ఉన్న రహదారుల కూడళ్ల మలుపులు డేంజర్ జోన్లుగా మారిపోయాయి. జిల్లాలో 85 కిలోమీటర్ల మేర ఎన్‌హెచ్–44 ఉంది. కర్నూలు నుంచి వెల్దుర్తి, డోన్, ప్యాపిలి మీదుగా పోదొడ్డి వరకు జిల్లా హైవే రహదారి ఉంది. ఈ ప్రాంతాల్లోని రహదారుల కూడళ్ల మలుపులు డేంజర్ జోన్లయ్యాయి. డోన్ పరిధిలో ఆరు హైవే కూడళ్లు ప్రమాదాల నిలయాలయ్యాయి. హైవేపై అతివేగంగా వాహనాలు దూసుకొస్తున్నాయి. ప్రమాద కారణం ఇదే. నిబంధనల ప్రకారం హైవేపై వాహనాల వేగం 80 కిలోమీటర్లు మించరాదు. అయితే ఈ నిబంధనను వాహనాల డ్రైవర్లు అసలు పాటించడం లేదన్న విమర్శలున్నాయి. ముఖ్యంగా ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు,




వాహనాలు మితిమీరిన వేగంతో వస్తున్నాయి. హైవేపై వేగనియంత్రణ చేయాల్సిన ఎంవీఐ అధికారులు, హైవే అధికారులు మొద్దునిద్ర వీడటం లేదన్న విమర్శలున్నాయి. హైవేపై వాహనాల వేగాన్ని నియంత్రించడంలో అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. దీంతో ఎంతో మంది ప్రాణాలు కోల్పోవలసివస్తోంది. హైవే అధికారులు కనీస జాగ్రత్తలు తీసుకోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి. హైవేపై పాటించాల్సిన నిబంధనలకు తూట్లు పొడుస్తున్నారు. హైవే మలుపుల వద్ద ప్రమాద సూచికబోర్డులు అసలు కనిపించడం లేదు. మలుపుల వద్ద వేగనియంత్రణ బోర్డులు అడ్రస్ లేవు. వీటికి తోడు హైవే జంక్షన్‌ల వద్ద స్పీడ్ బ్రేకర్లు కూడా లేకపోవడంతో.. వాహనాలు వేగంగా దూసుకొస్తున్నాయి. అదే విధంగా హైవే జంక్షన్‌ల వద్ద తప్పనిసరిగా లైటింగ్ ఏర్పాటు చేయాల్సి ఉన్నా.. అధికారులు పట్టించుకోవడం లేదు. రాత్రిళ్లు హైవే జంక్షన్‌ల వద్ద లైటింగ్ లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రమాదాలు జరిగినప్పుడే హడావిడి చేసి ఆ తర్వాత వదిలేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి.

## ఏసీబీ వలలో చిక్కిన నాగారం మున్సిపల్ అధికారులు

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఏప్రిల్ 21:**

ఫిర్యాదుదారుని చేసిన సిసి రోడ్ పనికి సంబంధించిన పెండింగ్‌లో ఉన్న రూ.11,00,000/- బిల్లులను ఆమోదించేందుకు" కు అధికారిక అనుకూలతను చూపేందుకు ఫిర్యాదుదారుడి నుండి రూ.1,30,000/- లంచం డిమాండ్ చేసి అందులోనుండి మొదటగా రూ.1,00,000/- తీసుకుంటూ తెలంగాణ అనిశా అధికారుల చేతికి చిక్కిన మేడ్చల్–మల్కాజ్‌గిరి జిల్లాలోని నాగరం పురపాలక కార్యాలయపు ఉప కార్యనిర్వాహక ఇంజనీరు – సుదర్శనం రఘు మరియు వర్క్ ఇన్‌స్పెక్టర్లు (ఔట్‌సోర్సింగ్)–వి.రాకేష్ & వి. సురేష్." లు కాగా వీరీ పై ఏసీబీ అధికారులు కేసు నమోదుచేశారు, కేసు దర్యాప్తు చేస్తున్నామనీ ఏసీబీ అధికారులు తెలిపారు,అలాగే ఒకవేళ ఏ ప్రభుత్వ సేవకుడు అయినా లంచం అడిగినట్లయితే ప్రజలు దయచేసి తెలంగాణ అవినీతి నిరోధక శాఖ వారి "టోల్ ఫ్రీ నెంబర్ 1064 కు డయల్ చేయండి". అంతే కాకుండా వివిధ సామజిక మధ్యమాలయిన "వాట్సాప్( 9440446106) ఫేస్ బుక్ (Telangana ACB) మరియు ఎక్స్ (TelanganaACB)" ద్వారా కూడా తెలంగాణ అనిశా ను సంప్రదించవచ్చును. "ఫిర్యాదుధారుల / బాధితుల వివరములు గోప్యంగా ఉంచబడును." అని ఏసీబీ అధికారులు తెలిపారు,



## నారాయణ శ్రీ చైతన్య కళాశాలలకు ఒకే ర్యాంకులు ఎలా వచ్చాయి ??

- జేఈఈ మెయిన్స్ ర్యాంకులు అన్ని తప్పులు తడకగా ఉన్నాయి.
- జాజుల లింగంగౌడ్



**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 21:**
శనివారం విడుదల చేసిన జేఈఈ మెయిన్స్ ర్యాంకులన్నీ తప్పుడు తడకగా ఉన్నాయని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. నారాయణ,శ్రీ చైతన్య కళాశాలలకు చెందిన వారు ఒకే ర్యాంకులను మారుస్తూ చూపిస్తూ విద్యార్థులను మరియు తల్లిదండ్రులను మోసం చేశారని అన్నారు. 9,12 ర్యాంక్ లు మాకే వచ్చాయని శ్రీ చైతన్య మరియు నారాయణ విద్యాసంస్థలు పోటా పోటీగా టీవీలలో పేపర్లలో పెద్దపెద్ద అడ్వర్టైజ్మెంట్ లు ఇస్తూ తల్లిదండ్రులను మరియు విద్యార్థులను పక్కదారి పట్టిస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బూర శ్రీనివాస్ గౌడ్ బీసీ విద్యార్థి సంఘం నాయకులు రవీందర్ పాల్గొన్నారు.

## ఇంటర్ ఫెయిల్ అయితే విద్యార్థులు మానసికంగా కృంగిపోవద్దు.

- బీసీ నేత జాజుల లింగంగౌడ్ సూచన



**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 21:**
ఇంటర్మీడియట్ ఫలితాలు ఏప్రిల్ 22న విడుదల కానున్న నేపథ్యంలో ఒకవేళ అనుకోకుండా ఇంటర్ లో ఫెయిల్ అయితే విద్యార్థులు మానసికంగా కృంగిపోవద్దనీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఒక ప్రకటనలో విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు. ఫలితాలు అనుకూలంగా రాకపోతే విద్యార్థులు మనస్థాపానికి, ఆందోళనకు గురి ఆవుతున్నారని పరీక్షలు ఫెయిల్ అవగానే జీవితమే అంతా ముగిసిందని అనే భావనలో ఉండరాదని అన్నారు. జీవితంలో అనేక అవకాశాలు వస్తాయని దీనితోనే జీవితం ముగిసిపోదని తర్వాత అయినా విజయం సాధించవచ్చని అన్నారు. ఫెయిల్ అయిన విద్యార్థులు తప్పుడు నిర్ణయాలు తీసుకోవద్దని లింగంగౌడ్ సూచించారు. తల్లిదండ్రులు కూడా ఇతరులతో పోల్చవద్దని వారి పైన ఒత్తిడి పెరుగుతుందని అన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

- బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి కృష్ణ



**మునుగోడు వెలుతురు ఏప్రిల్ 21:**
తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి కృష్ణ కోరారు సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన వెంటనే తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన మాట తప్పకుండా నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు గత ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలో ఉన్నఉద్యమకారులను పట్టించుకోలేదు గౌరవించే లేదు ఎన్నో అవమానాలు పడ్డారు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే 250 గజాల ఇంటి స్థలం ఇస్తానని చెప్పి ఇంతవరకు అమలు చేయలేదు వెంటనే ఉద్యమకారులకు ప్రభుత్వం చెప్పిన విధంగా అమలు చేయాలని వారి డిమాండ్ చేశారు అదేవిధంగా ఉద్యమకారుల కుటుంబాలకు కేసుల పాలై ఎంతో ఇబ్బందుల గురయ్యారు వాళ్లకు తెలంగాణ ఉద్యమకారుల కుగౌరవేతనంగా ప్రతి నెల 20 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు అలాగే రాజీవ్ యువ వికాస్ లోన్ లో ఫస్ట్ ప్రియార్టీ తెలంగాణ ఉద్యమకారుల ఇవ్వాలని వారు డిమాండ్ చేసిన్నారు.

## ప్రతిభ చాటిన హయతనగర్ నారాయణ విద్యార్థులు





**హయత్నగర్ వెలుతురు ఏప్రిల్ 21:**
హయత్ నగర్ నారాయణ పాఠశాలలోని 3వ తరగతి చదువుతున్న విద్యార్థి రాపోలు శ్రీకృతి ISKO ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంక్ సాధించింది, వలిగిరి అన్షిక యాదవ్ ISEO ఆల్ ఇండియా 6వ ర్యాంక్, మరియు 9వ తరగతి చదువుతున్న విధ్యార్థి వై.ప్రశస్థ ISKO ఆల్ ఇండియా 9వ ర్యాంక్ సాధించారు. రవీంద్ర భారతిలో జరిగిన అవార్డు కార్యక్రమంలో ఈ విధ్యార్థులను ఘణంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డా. సి. ఎన్ కృష్ణ ప్రసాద్ రావు, పి. మురళికృష్ణ. డా. ఎమ్ రామేశ్వర్రావు నారాయణ పాఠశాల జి. ఎం.గోపాల్ రెడ్డి. నాగేంద్ర ప్రతాప్ , ఏ జియం రవీంద్రబాబు, పాఠశాల ప్రిన్సిపల్ లావణ్య రెడ్డి మరియు అన్ని విభాగాలకు చెందిన ఆర్ ఎన్ డి, కో-ఆర్డినేటర్స్ వైస్ ప్రిన్సిపల్స్, మరియు విధ్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బ్లాక్ మెయిలింగ్ యూట్యూబ్ ఛానళ్లపై కఠిన చర్యలు తీసుకోండి

- వారివల్ల జర్నలిజం వ్యవస్థకే చెడ్డ పేరొస్తోంది
- సమాజ మార్పుకు కృషి చేసే యూట్యూబ్ ఛానళ్లను ప్రోత్సహించండి
- త్వరలో ఈ విషయంపై సీఎంకు లేఖ రాస్తా
- రాష్ట్రంలో జర్నలిస్టుల పరిస్థితి దుర్భరం
- కాంగ్రెస్ పాలనలో పెనం మీద నుండి పొయ్యిలో పడ్డట్లయింది
- బీజేపీ అధికారంలోకి వస్తే జర్నలిస్టులను అన్ని విధాలా ఆదుకుంటాం
- వేములవాడ ఆలయ అభివృద్ధికి ఈ ఏడాది నిధులు తీసుకొస్తా.
- కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధి కోసం మొండి పట్టుదలతో పనిచేస్తున్నా
- సైనిక్ స్కూలు ఏర్పాటుకు యత్నిస్తున్నా
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యలు
- వేములవాడ ప్రెస్ క్లబ్ ను సందర్శించిన కేంద్ర మంత్రి
- ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి మరింత సాయం చేస్తానని హామీ
- సంజయ్ ను గజమాలతో సన్మానించిన ప్రెస్ క్లబ్



**వేములవాడ వెలుతురు ఏప్రిల్ 21:**
జర్నలిజం అనుభవం లేకున్నా యూట్యూబ్ ఛానళ్ల ముసుగులో ఇష్టానుసారం వ్యక్తిగత దూషణలు చేస్తూ కుటుంబాలపై బురద చల్లుతూ బ్లాక్ మెయిలింగ్ కు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర

హామీ ఇచ్చారు. దీంతోపాటు సమాజంలో జర్నలిస్టులు గౌరవప్రదంగా జీవించేలా చర్యలు





హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. వీరివల్ల నిజమైన జర్నలిస్టులకు కూడా చెడ్డపేరు వస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. జర్నలిస్టు సంఘాలు, ప్రెస్ క్లబ్ నిర్వాహకులు కూడా ఈ విషయంలో కఠినంగా ఉండాలని కోరారు. అదే సమయంలో ప్రజా సమస్యలపై స్పందిస్తూ సమాజ హితం కోసం పనిచేసే యూట్యూబ్ ఛానళ్లను కచ్చితంగా ప్రోత్సహించాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందన్నారు. ఈ విషయంపై త్వరలోనే ముఖ్యమంత్రికి లేఖ రాస్తానని చెప్పారు. రాష్ట్రంలో జర్నలిస్టులు తీవ్రమైన ఇబ్బందుల్లో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చాలీచాలని జీతాలతో నెట్టుకొస్తున్న జర్నలిస్టులను ఆదుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. ఈసారి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది భారతీయ జనతా పార్టీయేనని స్పష్టం చేశారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే జర్నలిస్టులందరికీ ఇండ్లు నిర్మించడంతోపాటు హెల్త్ కార్డులు, ఇన్సూరెన్స్ అందిస్తామని తీసుకుంటామన్నారు.

సోమవారం రోజున సాయంత్రం వేములవాడకు విచ్చేసిన కేంద్ర మంత్రి స్థానిక ప్రెస్ క్లబ్ (ఐజేయూ) ను సందర్శించారు. ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి గతంలో రూ.10 లక్షల మేరకు ఎంపీ లాడ్స్ నిధులను మంజూరు చేశారు. ఆ నిధులతోపాటు దాతల సాయంతో నిర్మిస్తున్న ప్రెస్ క్లబ్ నూతన భవనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పుట్టపాక లక్ష్మణ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన బండి సంజయ్ ను గజమాలతో ఘనంగా సన్మానించారు. బీజేపీ రాష్ట్ర నాయకులు ప్రతాప రామక్రిష్ణ, జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి, దళిత మోర్చా రాష్ట్ర నాయకులు కుమ్మరి శంకర్, ఐజేయూ జిల్లా అధ్యక్షులు బండి సంతోష్ తదితరులు హాజరైన ఈ కార్యక్రమంలో బండి సంజయ్ మాట్లాడుతూ ఏమన్నారంటే....
నేను ఈరోజు ఈస్థాయికి వచ్చానంటే మీడియా సహకారమే కారణం. ప్రజల కోసం తాను చేసిన ఉద్యమాలను, కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడంవల్లనే నాకు రాష్ట్ర, జాతీయ స్థాయిలో పేరు వచ్చింది. మీడియా సహకారం లేకపోతే కరీంనగర్ కే పరిమితమయ్యేవాడిని. గత ఐదేళ్లలో బీజేపీ అనేక ఉద్యమాలు చేసిందన్నారు. మీడియా యాజమాన్యాలు తొలుత బీజేపీ ఉద్యమాలకు విస్తృత ప్రచారం కల్పించినప్పటికీ, తీరా ఎన్నికల సమయం వచ్చేటప్పటికీ కాంగ్రెస్ కు ప్రాధాన్యతనివ్వడంతో ఆ పార్టీయే అధికారంలోకి రాగలిగింది.
ఏ ఉద్యమాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేయకపోయినా కాంగ్రెస్ కు అధికారం లభించడంతో ప్రజలను పట్టించుకోవడం లేదన్నారు. గత 17 నెలలుగా కాంగ్రెస్ ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయకపోవడంతో ప్రజల పరిస్థితి పెనం నుండి పొయ్యిలో పడ్డట్లయింది. జర్నలిస్టుల జీవితాలు కూడా దుర్భరంగా మారాయి. హెల్త్ కార్డులు పనిచేయడం లేదు. డబుల్ బెడ్రూం ఇండ్లు కలగానే మారాయి. ఇటీవల కాలంలో యూట్యూబ్ ముసుగులో జర్నలిజం అనుభవం లేని జర్నలిజం అనుభవం లేకున్నా యూట్యూబ్ ఛానళ్ల ముసుగులో ఇష్టానుసారం వ్యక్తిగత దూషణలు చేస్తూ కుటుంబాలపై బురద చల్లుతూ బ్లాక్ మెయిలింగ్ పాల్పడుతున్నారు. వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉంది. వీరివల్ల నిజమైన జర్నలిస్టులకు కూడా చెడ్డపేరు వస్తోంది. ఈసారి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది భారతీయ జనతా పార్టీయేనని స్పష్టం చేశారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే జర్నలిస్టులందరికీ ఇండ్లు నిర్మించడంతోపాటు హెల్త్ కార్డులు, ఇన్సూరెన్స్ అందిస్తామని హామీ ఇస్తున్నా. దీంతోపాటు సమాజంలో జర్నలిస్టులు గౌరవప్రదంగా జీవించేలా చర్యలు తీసుకుంటాం. వేములవాడ ఆలయ అభివృద్ధికి నేను కట్టుబడి ఉన్నాను. ఈ ఏడాది కచ్చితంగా కేంద్రం నుండి నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తా. ఈ విషయంలో మొండిపట్టుదలతో ఉన్నా. అంతేగాకుండా కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తా. ఇప్పటికే నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి రూ.5 లక్షల చొప్పున ఉపాధి హామీలిచ్చాను. సీఎస్సార్ ఫండ్స్ కింద వందల కోట్ల రూపాయలు ఖర్చు చేసిన. అయినా కొందరు కావాలని కరీంనగర్ కు బండి సంజయ్ నయాపైసా కూడా తేలేదని దుష్ప్రచారం చేస్తున్నారు. జనం వాటిని నమ్మే పరిస్థితి లేదు. అట్లాగే ఈ జిల్లాకు నవోదయ స్కూల్ మంజూరు చేయించిన. సైనిక్ స్కూలు ఏర్పాటు కోసం కృషి చేస్తున్నా.

**ప్రెస్ క్లబ్ కు ఇంకా సాయం చేస్తా - బండి సంజయ్**

వేములవాడ ప్రెస్ క్లబ్ భవన నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు మరో రూ.10 లక్షల సాయం అందించాలని కోరుతూ ప్రెస్ క్లబ్ నిర్వాహకులు బండి సంజయ్ ను కోరారు.



సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ తప్పనిసరిగా తనవంతు సాయం అందిస్తానని హామీ ఇచ్చారు. జర్నలిస్టుల సంక్షేమం విషయంలో తాను ముందుంటానని ఉద్ఘాటించారు.

## పదవి విరమణ కార్యక్రమాలలో పాల్గొన్న తపస్







**చేగుంట వెలుతురు ఏప్రిల్ 21:**
నార్సింగి మండల ప్రధానోపాధ్యాయులు, మండల ఎంఈఓ మురళీమోహన్, కరీంనగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగారావు చేగుంట మండలం, ఝాన్సీ లింగాపూర్ రామాయంపేట మండలం ప్రధానోపాధ్యాయులు శ్యామ్ సుందరాచారి, వారి పదవి విరమణ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం వారిని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా తపస్ మెదక్ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు జిడ్డి ఎల్లం,చల్లా లక్ష్మణ్ మాట్లాడుతూ పదవి విరమణ అనంతరం వారు దేశ సేవలో పాల్గొనాలని, దేశం కోసం ధర్మం కోసం పనిచేయాలని, పిల్లల్లో జాతీయవాదం పెంపొందించే కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట, చేగుంట,నార్సింగి మండలల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వెంకట స్వామి, సంతోష్, రావుల వెంకటేష్, కృష్ణమూర్తి, స్వామి, నాగవేందర్ రావు, మల్లేష్, శ్రీనివాస్,సిద్ధిరా ములు,మన్నే గోపాల్, యాదగిరి,సంతోష్, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## పటాన్చెరు నియోజకవర్గంలో లబ్దిదారులకు రూ.4.16 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన కాట శ్రీనివాస్ గౌడ్



**పటాన్చెరు వెలుతురు ఏప్రిల్ 21:**
పటాన్చెరు నియోజకవర్గానికి చెందిన 9 మంది లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన రూ.4,16,500 విలువైన చెక్కులను కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న నిరుపేదలకు ప్రభుత్వం అందించే సహాయం వారికి చేరేలా చేయడం ప్రజాప్రతినిధుల బాధ్యత” అని పేర్కొన్నారు. నియోజకవర్గంలో మరిన్ని అర్హులైన దరఖాస్తుదారులకు సీఎంఆర్ఎఫ్ సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. లబ్దిదారులు ఆయనకు ధన్యవాదాలు తెలిపారు.

# వెనక్కి తగ్గని స్మితా సబర్వాల్

హైదరాబాద్, ఏప్రిల్ 21, ( వెలుతురు)

తెలంగాణలో సర్వత్రా వివాదాస్పదమైన కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో ఏఐ ఫొటోను రీట్వీట్ చేసిన ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్‌కు తెలంగాణ పోలీసుల నోటీసులు ఇచ్చిన సంగతి తెలిసిందే. కాగా.. పోలీసుల నోటీసులకు స్మితా సబర్వాల్ ఏ మాత్రం వెరవడం లేదు. పోలీసులు నోటీసులు జారీ చేసినప్పటికీ ఏమాత్రం వెనక్కి తగ్గకుండా తనదైన శైలిలో.. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్న ట్వీట్లను వరుసగా రీట్వీట్ చేస్తూ సంచలనం సృష్టిస్తున్నారు. కంచ గచ్చిబౌలి భూముల వివాదానికి సంబంధించి పలువురు రాజకీయ నేతలు, ఇతర వ్యక్తులు సోషల్ మీడియాలో చేసిన పోస్టులను డిలీట్ చేస్తున్నప్పటికీ, స్మితా సబర్వాల్ మాత్రం తన ట్వీట్‌ను తొలగించకపోగా.. ప్రభుత్వాన్ని ప్రశ్నించేలా రీట్వీట్లు చేస్తూ.. తగ్గేదేలే అన్న సంకేతాన్ని ఇస్తున్నారు. తాజాగా.. "ఒక స్త్రీ తనకోసం నిలబడే ప్రతిసారీ, ఆమె అందరు మహిళల కోసం నిలబడుతుంది.." అంటూ మాయా ఏంజెలో చెప్పిన సందేశాన్ని పోస్ట్ చేస్తూ ఓ మహిళా నెటిజన్ చేసిన ట్వీట్‌ని ఆమె రీట్వీట్ చేశారు. గతంలోనూ.. తాను చేసిన కొన్ని కామెంట్లు, పోస్టులు పెద్ద దుమారమే రేపినా.. ఏమాత్రం వెరవకుండా చివరివరకు తన మాట మీద నిలబడుతూ.. ఎదురైన ప్రతి సందర్భాన్ని ధైర్యంగా ఎదుర్కొన్నారు. కాగా.. ఇప్పుడు కంచ గచ్చిబౌలి భూముల విషయంలోనూ స్మితా సబర్వాల్ అదే ఆత్మస్థైర్యాన్ని కనబరుస్తున్నారు. కాగా.. కంచె గచ్చిబౌలి వివాదంలో ఏఐ ఫొటోను షేర్ చేసినందుకు గానూ పోలీసులు ఆమెకు నోటీసులు జారీ చేయగా.. అదే సందర్భంగా పలు ట్వీట్లను రీపోస్ట్ చేస్తూ.. ప్రభుత్వాన్ని ప్రశ్నించే ప్రయత్నం చేశారు. వాటిలో ముఖ్యంగా వంద ఎకరాల భూమిని పునరుద్ధరించాలంటూ సుప్రీం కోర్టు గతంలో ఇచ్చిన ఆదేశాలకు సంబంధించిన ఒక ఫొటో ఉంది. ఈ ఫొటోను రీట్వీట్ చేయడం ద్వారా ఆమె ప్రభుత్వం ఆ ఆదేశాలను పట్టించుకోవడం లేదని పరోక్షంగా విమర్శిస్తున్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా, మరొక పోస్ట్‌లో "తెలంగాణ పోలీసులు సొంత ఐఏఎస్ అధికారికే నోటీసులు ఇస్తారా? ఇది దేనికి సంకేతం?" అంటూ ఇద్దరు మహిళలు పెట్టిన ట్వీట్‌ను స్మితా సబర్వాల్ రీపోస్ట్ చేశారు. ఈ రీట్వీట్ పోలీసుల చర్యను ప్రశ్నించే విధంగా ఉంది. ఇదిలా ఉండగా.. ఏఐతో రూపొందించిన బుల్డోజర్లు, నెమళ్లు, జింకలు ఉన్న రెండు పోస్టులను స్మితా సబర్వాల్ గతంలో రీపోస్ట్ చేయడం వివాదాస్పదమైంది. ఈ పోస్టులకు వివరణ ఇవ్వాలంటూ తెలంగాణ పోలీసులు ఆమెకు నోటీసులు జారీ చేశారు. అయినప్పటికీ, ఆమె ప్రభుత్వ వ్యతిరేక ట్వీట్లను రీట్వీట్ చేయడం కొనసాగించడంపై ఐఏఎస్ వర్గాల్లో తీవ్ర చర్చ జరుగుతోంది. ఒక సీనియర్ ఐఏఎస్ అధికారిణి ప్రభుత్వంతో బహిరంగంగా విభేదించడం, పోలీసుల నోటీసులను సైతం లెక్కచేయకుండా వ్యవహరించడంపై పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. స్మితా సబర్వాల్ తదుపరి చర్యలు ఎలా ఉండబోతాయో వేచి చూడాల్సి ఉంది.

### ఏం చర్య తీసుకోవాలి...

స్మితా సభర్వాల్..తెలంగాణ ప్రభుత్వంలో పరిచయం అక్కర్లేని పేరు. బ్రిలియంట్ ఆఫీసర్ గా పేరున్న స్మితా సభర్వాల్..గత కేసీఆర్ సర్కార్ హయాంలో కీలక అధికారిగా.. సీఎంవో లో పనిచేశారు. నాటి సీఎం కేసీఆర్ కు అత్యంత విశ్వాసపాత్రురాలిగా..పేరున్న అధికారి. ఉద్యమ సమయంలో





మెదక్ జిల్లా కలెక్టర్ గా ఆమె పెట్టిన కన్నీళ్ళే..తెలంగాణ వ్యాప్తంగా ఆమెకు బ్రాండ్ ను తెచ్చాయి. ఆ కన్నీళ్ళే..కేసీఆర్ సర్కార్ లో స్మితకు కీలక శాఖలు దక్కేలా చేశాయి. సీఎం సెక్రటరీగా ఎంట్రీ ఇచ్చిన స్మితా సభర్వాల్.. కేసీఆర్ కోటరీలో అత్యంత కీలకంగా మారిపోయారు. ప్రిన్సిపల్ సెక్రటరీ ఇరిగేషన్, మిషన్ భగీరథలకు పనిచేస్తూ..కేసీఆర్ డ్రీమ్ ప్రాజెక్టు అయిన కాళేశ్వరం ప్రాజెక్ట్ పై ప్రత్యేక పర్యవేక్షణ అధికారిగా స్మిత పనిచేశారు. ఇలా తొమ్మిదిన్నరేళ్లు.. స్మితా సభర్వాల్ కేసీఆర్ సర్కార్ హయాంలో ఓ వెలుగు వెలిగారు. దీంతో ఆమెకు ఎదురు చెప్పే అధికారే లేకుండా పోయారు. ఇక మేయిన్ మీడియాకు దూరంగా..సోషల్ మీడియాలో యమ యాక్టివ్ గా ఉండటం స్మితా స్టైల్. ఇలా ఫేస్ బుక్, ఇన్ స్టాగ్రామ్, ఎక్స్, వాట్సాప్ ఇలా..సోషల్ మీడియాలో తన పోస్టులతో తీవ్ర దుమారం రేపడం స్మితా సభర్వాల్ స్పెషల్. ఆమె కన్నీళ్ళ పోస్ట్ నుండి మొదలుకొని ట్రైనీ ఐఏఎస్ పూజా కేద్ కర్ నకిలీ వైకల్యం వెలుగులోకి వచ్చిన సందర్భంలో సివిల్ సర్వీస్ లో దివ్యాంగులకు రిజర్వేషన్లు అవసరమా? అంటూ ఆమె పెట్టిన పోస్ట్ తెగ వివాదాస్పదమైంది. అంతేకాదు గుజరాత్ లో బిల్కిస్ బానో పై లైంగికదాడికి పాల్పడిన దోషుల విడుదలపై స్మితా ట్వీట్ మరోసారి కాంట్రవర్సీకి తెరతీశారు. అధికారిగా ఉంటూ..బీఆర్ఎస్ ఎజెండాతో ట్వీట్ చేస్తారా అంటూ.... గల్లీ నుండి..ఢిల్లీ వరకు బీజేపీ నేతల ఆగ్రహానికి గురైయ్యారు స్మితా. ఇక సీఎంగా రేవంత్ రెడ్డి బాధ్యతలు స్వీకరించినా..కనీసం కర్టసీకి కూడా..సీఎంను కలువకపోవడం..మంత్రి సీతక్క ముందు కాలుమీద కాలేసుకుని కూర్చోవడం నెట్టింట్లో తీవ్ర దుమారం రేపింది. ఇలా ఆమె అనేక విమర్శలను మూటకట్టుకున్నారన్న చర్చ సోషల్ మీడియాలో జరుగోతంది. ఇక ఎక్స్, ఫేస్ బుక్, ఇన్ స్టా గ్రామ్ లలో ఆమె పెట్టే టాటూస్ ఫోటోలు యమ ట్రెండింగ్ గా మారడంతో స్మితపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తిన సందర్భాలు కూడా ఉన్నాయనే చర్చ నడుస్తోంది. ఇక ఇప్పుడు కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో సర్కార్, ప్రతిపక్షాల మధ్య పెద్ద పోరాటమే జరుగుతోంది. సెంట్రల్ వర్శిటీ భూములు అంటూ అక్కడ జింకలు, నెమళ్ళు ఉన్నాయంటూ..ఏఐ ఫోటోలను క్రియేట్ చేసి ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నం జరుగుతుంటూ సర్కార్ విమర్శలు గుప్పించింది. దీంతో ఆ ఫోటోలను పోస్ట్ చేసిన చాలామంది సెలబ్రీటీలు, పొలిటీషియన్స్ తర్వాత తొలగించారు. అయితే స్మితా సభర్వాల్ మాత్రం మార్చి 31న హాయ్ హైదరాబాద్ అనే ఎక్స్ హ్యాండిల్ పోస్టు చేసిన గిబ్లీ ఫొటోను రీపోస్ట్ చేశారుఅందులో మష్రూమ్ రాక్ ఎదుట భారీగా బుల్డోజర్లు ఉన్నట్లు..అలాగే వాటి ముందు నెమళ్లు, జింకలు ఉన్నాయి. ఈ పోస్టుని ఐఏఎస్ స్మితా సబర్వాల్ తన ఎక్స్ ఖాతాలో సేవ్ హెచ్ సీయూ అంటూ రీపోస్టు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన పోలీసులు ఫేక్ ఫొటోగా తేల్చారు. దీంతో స్మితా సభర్వాల్ కు తెలంగాణ పోలీసులు నోటీసులు జారీ చేయడం ఇప్పుడు హాట్ హాట్ గా మారింది. అయితే పోలీస్ నోటీసులు తనకు అందలేదు అంటూనే స్మితా సభర్వాల్ మరో పోస్టును రీట్వీట్ చేశారు. సుప్రీంకోర్టు వంద ఎకరాలను పునరుద్దరించండి అంటూ ఉన్న ఆర్టికల్ ను రీట్వీట్ చేసి మండుతున్న అగ్గికి మరింత ఆజ్యం పోశారన్న చర్చ నడుస్తోంది. దీంతో ఇప్పుడు స్మితా వ్యవహారం ఐఏఎస్, పాలిటిక్స్ వర్గాల్లో తీవ్రం దుమారం రేపుతుందట. ఇలాంటి పోస్టులపై సీఎం రేవంత్ సీరియస్ గా ఉండటంతో ఇలా పోస్ట్ లు చేసిన వారిపై కేసులు నమోదు చేస్తున్నారు పోలీసులు. ఇలాంటి పరిస్థితుల్లో చాలామంది తమ పోస్ట్ లను తొలగించుకున్నప్పటికి స్మితా మాత్రం లైట్ తీసుకున్నారట. అంతేకాదు రీ ట్వీట్లతో మరింత హీటెక్కిస్తున్నారు. దాదాపు 20 ఏళ్లుగా ఐఏఎస్ సర్వీసులో ఉండి వివిధ శాఖల్లో కీలకంగా పనిచేసిన స్మితా సభర్వాలకు రూల్స్ కు విరుద్దంగా పోస్టులు చేస్తున్నారా? లేదా రూల్స్ కు లోబడే సామాజిక అంశాలను ఇలా ప్రశిస్తున్నారా అన్నది చర్చనీయాంశంగా మారింది. గతంలో కేసీఆర్, కేటీఆర్ కు అత్యంత విశ్వాసపాత్రురాలిగా పనిచేసిన స్మితా..ఇప్పుడున్న ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేలా వ్యవహరిస్తున్నారనే విమర్శలు కాంగ్రెస్ శ్రేణుల నుంచి వ్యక్తమవుతున్నాయి. ఇప్పటివరకు సీఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రులను ఆమె పట్టించుకోకపోవడంతో ఆమె వ్యవహారశైలి ప్రభుత్వ పెద్దలకు టార్గెట్ గా మారిందట. మరి ఇలాంటి పరిస్థితుల్లో రేవంత్ సర్కార్..స్మితా సభర్వాల్ వ్యవహారాన్ని ఎలా డీల్ చేయబోతుంది? దీనిపై స్మితా సభర్వాల్ ఏరకంగా ముందుకు వెళ్లనుందనేదే ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తి రేపుతుంది.

# చర్లపల్లికి దారేదీ...




హైదరాబాద్, ఏప్రిల్ 21, ( వెలుతురు)

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పునరాభివృద్ధి పనులు ఊపందుకున్నాయి. ఈ క్రమంలో ప్రయాణికులకు కొంత అసౌకర్యం తప్పడం లేదు. స్టేషన్లో జరుగుతున్న నిర్మాణ పనుల కారణంగా అనేక రైళ్లను చర్లపల్లి, కాచిగూడ, నాంపల్లి వంటి ఇతర స్టేషన్లకు మళ్లించడంతో ప్రయాణికులు తీవ్ర గందరగోళానికి గురవుతున్నారు. ఏ రైలు ఎటు వెళ్తుందో సరైన సమాచారం లేకపోవడంతో వారు అయోమయానికి గురవుతున్నారు. ముఖ్యంగా చర్లపల్లికి చేరుకోవడానికి నానా అవస్థలు పడాల్సి వస్తోంది. కొన్ని ఎంఎంటీఎస్‌లు, ఆర్టీసీ బస్సులు నడుస్తున్నప్పటికీ.. సమయానికి అక్కడికి చేరుకోలేకపోతున్నామని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళల్లో చర్లపల్లి నుండి తిరిగి ఇళ్లకు చేరుకోవడం కూడా వారికి పెద్ద సమస్యగా మారింది. ఉప్పల్‌కు చెందిన ఒక ప్రయాణికుడు తిరుపతి వెళ్లడానికి రైలు టిక్కెట్లు బుక్ చేసుకున్నాడు. ముందుగా సికింద్రాబాద్ నుండి బయలుదేరాల్సిన రైలును చర్లపల్లికి మళ్లించారని అతనికి చివరి నిమిషంలో తెలిసింది. దీంతో ఉప్పల్ నుండి హబ్సిగూడకు చేరుకుని, అక్కడి నుండి చర్లపల్లికి వెళ్లడానికి ప్రయత్నిస్తే ఒక్క బస్సు కూడా అందుబాటులో లేదు. చేసేది లేక క్యాబ్ బుక్ చేసుకుంటే అది కూడా పలుమార్లు రద్దయింది. చివరకు ఒక ఆటోవాలా ఏకంగా రూ. 600 డిమాండ్ చేశాడు. సమయం మించిపోతుండటంతో వేరే దారి లేక అతను అడిగినంత డబ్బు ఇచ్చి చర్లపల్లి చేరుకున్నాడు. అక్కడితో ఆగలేదు అతని కష్టాలు. తిరుగు ప్రయాణానికి కూడా సరైన రవాణా సౌకర్యాలు లేకపోవడంతో అతను ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించాల్సి వచ్చింది. దీనివల్ల అతనికి అదనంగా చాలా డబ్బు ఖర్చయ్యిందని అతను తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. ఇలాంటి అనుభవాలు ఇప్పుడు చాలా మంది ప్రయాణికులకు ఎదురవుతున్నాయి. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో ప్రతిరోజు సుమారు 250 జతల రైళ్లు రాకపోకలు సాగిస్తుంటాయి. అయితే.. జరుగుతున్న నిర్మాణ పనుల దృష్ట్యా ఇప్పటికే 6 జతల రైళ్లను శాశ్వతంగా చర్లపల్లి టెర్మినల్‌కు మళ్లించారు. మరో 26 జతల రైళ్లను తాత్కాలికంగా ఇతర స్టేషన్ల మీదుగా నడుపుతున్నారు. తాజాగా మళ్లించిన రైళ్లతో చర్లపల్లిలో ప్రయాణికుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. తిరుపతి – ఆదిలాబాద్, లింగంపల్లి – కాకినాడ టౌన్, కాజీపేట – హదాప్సర్, లింగంపల్లి – విశాఖపట్టణం, సంబల్‌పూర్ – నాందేడ్, విశాఖపట్టణం – నాందేడ్, నర్సాపూర్ – నాగర్‌సోల్, వాస్కోడిగామా – జసిడిహ్, మచిలీపట్నం – సాయినగర్ షిర్డీ, విశాఖపట్టణం – ఎల్‌టీటీ ముంబై వంటి ముఖ్యమైన రైళ్లను చర్లపల్లికి మళ్లించారు.

# కోట్లు వద్దు.. వ్యవసాయమే ముద్దు

హైదరాబాద్, ఏప్రిల్ 21, ( వెలుతురు)

తెలంగాణ నేల ఇప్పుడు బంగారు పంట పండిస్తోంది. ఒకప్పుడు కష్టాల కడలిలో ఓలలాడిన రైతు నేడు తన భూమి విలువ చూసి సంబరపడుతున్నాడు. రాష్ట్రవ్యాప్తంగా భూముల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. ఒకప్పుడు లక్షల్లో పలికిన ఎకరం నేడు కోట్లలో మాట్లాడుతోంది. హైదరాబాద్ మహానగరంలో కోకాపేట, గచ్చిబౌలి వంటి ప్రాంతాల సంగతి చెప్పనక్కర్లేదు.. అక్కడ ఎకరం భూమి ఏకంగా 90 కోట్ల రూపాయలకు పైగా పలుకుతోంది. ఇక నగర శివారుల్లో సైతం రూ. 50 కోట్లకు తక్కువ లేదు. ఇంతటి విలువైన భూముల్లో చాలా వరకు రైతులు వ్యవసాయం చేస్తూ ఉండటం నిజంగా విశేషం. కళ్ళెదుటే కోట్ల రూపాయలు కనబడుతున్నా.. తమ భూమిని అమ్ముకోవడానికి చాలా మంది రైతులు వెనుకాడుతున్నారు. తమ పంటకు సరైన మద్దతు ధర రాకపోయినా, పెట్టుబడి కోసం డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్నా, కనీస అవసరాలు తీరని దుస్థితి ఎదురైనా.. తమ భూమిని మాత్రం వదులుకోవడానికి సిద్ధంగా లేరు. తరతరాలుగా వస్తున్న ఆ భూమి వారి గుండెల్లో ఒక జ్ఞాపకం, ఒక అనుబంధం. డబ్బుకు ఆ బంధాన్ని తెంచుకోవడానికి వారు ఎంత మాత్రం సిద్ధంగా లేరుహైదరాబాద్ నగరానికి సమీపంలోని హయత్ నగర్ దగ్గర కుంట్లూరు ప్రాంతంలో అయితే ఈ దృశ్యం మరింత స్పష్టంగా కనిపిస్తోంది. రహదారి పక్కనే ఉన్న భూములకు కోట్లలో ధర పలుకుతున్నా, అక్కడి రైతులు మాత్రం తమ పొలాలను అమ్ముకోవడానికి ఏ మాత్రం ఆసక్తి చూపడం లేదు. వారసత్వంగా వచ్చిన ఆ భూమిని వదులుకోలేక.. వ్యవసాయంపై ఉన్న మక్కువతో నేటికీ వరి పంటను సాగు చేస్తూ ఆ నేలను పచ్చదనంతో నింపుతున్నారు. కొంతమంది రైతులు తమ పొలాలను అమ్ముకున్నారు. అక్కడ ఇప్పుడు పెద్ద పెద్ద భవంతులు వెలిశాయి. ఒకవైపు సిమెంటు జంగిల్, మరోవైపు పచ్చని పంట పొలాలు కనువిందు చేస్తున్నాయి.. డబ్బు కళ్ల ముందు కనబడుతున్నా.. తమ భూమిని అమ్ముకోకుండా వ్యవసాయాన్ని నమ్ముకున్న ఆ రైతుల గురించి తెలుసుకున్న వారంతా వారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నారు. వీళ్ళే నిజమైన రైతన్నలు. భూమి మీద ప్రేమంటే ఇదే' అంటూ వారిని కొనియాడుతున్నారు. నిజంగా.. ఆ రైతులు తీసుకున్న నిర్ణయం వెలకట్టలేనిది. డబ్బుతో కొనలేని అనుబంధాన్ని వారు నిలుపుకున్నారు. భూమిపై బంగారం పండకపోయినా.. నోటికి చేరే ముద్ద కోసం చేసే వ్యవసాయమే బంగారు పంటగా భావిస్తున్న ఆ రైతన్నలకు హ్యాట్సాప్ చెప్పాల్సిందే.

# ఇదెక్కడి చోద్యం... మంత్రి పదవి కోసం కమలా హారిస్ రికమండేషన్



హైదరాబాద్, ఏప్రిల్ 21, ( వెలుతురు)

తెలంగాణ మంత్రి పదవి కోసం అమెరికా రికమండేషన్..ఏంటీ ఆశ్చర్యపోతున్నారా? అవును..సీఎం రేవంత్ మంత్రివర్గంలో బెర్త్ కోసం అమెరికా తాజా మాజీ ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ కాంగ్రెస్ కీలక నేత రాహూల్ గాంధీకి సిఫారసు చేశారట. ఓ కాంగ్రెస్ ఎమ్మెల్యేకు మంత్రి పదవి ఇప్పించాలని కమలా హారిస్ నుంచి రికమండేషన్ లేఖ కూడా రావడంతో రాహూల్ గాంధీ అవాక్కయ్యారని ఢిల్లీ కాంగ్రెస్ వర్గాల్లో తెగ చర్చ జరుగుతోందట. తెలంగాణ మంత్రివర్గ విస్తరణ డైలీ సీరియల్ ను తలపిస్తోంది. రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ ఏర్పడి 16 నెలలు దాటిపోయింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా ఆయన మంత్రివర్గంలో మొత్తం 12 మంది ఉన్నారు. క్యాబినెట్ లో ఇంకా ఆరుగురికి అవకాశం ఉంది. దీంతో చాలా మంది సీనియర్ ఎమ్మెల్యేలు మంత్రి పదవులపై గంపెడాశలు పెట్టుకున్నారు. లోక్ సభ ఎన్నికల తరువాత మంత్రివర్గ విస్తరణ ఉంటుందని ఊరిస్తూ వస్తున్న కాంగ్రెస్ అధిష్టానం అప్పటి నుంచి వాయిదాలమీద వాయిదాలు వేస్తూనే వస్తోంది. మంత్రి పదవిని ఆశిస్తున్న ఆశావహులు అధికం కావడంతో ఇటీవల మంత్రివర్గ విస్తరణను కాంగ్రెస్ అధిష్టానం నిరవధికంగా వాయిదా వేసినట్లు గాంధీభవన్ వర్గాల్లో చర్చ నడుస్తోంది. క్యాబినెట్ విస్తరణ ఇదిగో అదిగో ఇన్నాళ్లూ ఊరిస్తూ వచ్చిన కాంగ్రెస్ అధిష్టానం చివరకు ఇప్పట్లో లేదనే సంకేతాలు ఇవ్వడంతో ఆశావహుల ఎమ్మెల్యేలంతా ఊసురుమంటున్నారు. పార్టీ అధిష్టాన తీరుపై కాస్తా గుర్రుగానే ఉన్నారట. అలా కొంతమంది ఎమ్మెల్యే అలకపాన్పు ఎక్కారంట. మంత్రి పదవులు మాకు ఇస్తారా లేదా ఏదో ఒకటి తేల్చిచెప్పాలని డిమాండ్ సైతం చేస్తున్నారంట. మంత్రివర్గ విస్తరణను కాంగ్రెస్ అధిష్టానం నిరవధికంగా వాయిదా వేసినప్పటికీ..తగ్గేదేలే అంటూ అమాత్య పదవులను ఆశిస్తున్న వాళ్లంతా ఎవరి ప్రయత్నాలు వారు చేస్తున్నారంట. సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ రెడ్డి నుంచి మొదలు ఢిల్లీ లెవల్లో ఎవరికి వారు మంత్రి పదవుల కోసం తెగ పైరవీలు చేస్తున్నారంట. ఇన్ని ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ తమకు మంత్రి పదవి దక్కుతుందో లేదోనన్న ఆందోళన సైతం వారిని వెంటాడుతోందట. ఇటువంటి సమయంలో ఇక్కడ ప్రయత్నిస్తే వర్కవుట్ అవుతుందో లేదో అన్న అనుమానంతో ఓ సీనియర్






కాంగ్రెస్ ఎమ్మెల్యే ఏకంగా అమెరికా నుంచి రికమండేషన్ చేయించడం ఇప్పుడు కాంగ్రెస్ వర్గాల్లో సంచలనంగా మారింది. మంత్రి పదవి ఆశిస్తున్న ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు చెందిన ఎమ్మెల్యే..ఏకంగా అమెరికా తాజా మాజీ ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ తో ఢిల్లీలో ఉన్న కాంగ్రెస్ అధిష్టానానికి సిఫారసు చేయించారని తెలుస్తోంది. ఈ విషయం తెలిసిన మిగతా ఆశావహులంతా ఒక్కసారిగా షాక్ కు గురయ్యారంట. మంత్రి పదవి కోసం ఏకంగా అమెరికా నుంచే రికమండేషనా అంటూ ఆశ్చర్యపోతున్నారంట. సదరు కాంగ్రెస్ ఎమ్మెల్యేకి మంత్రి పదవి ఇచ్చేలా చొరవ తీసుకోవాలని అమెరికా మాజీ ఉపాధ్యక్షురాలు కమలా హారిస్.. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీకి రికమెండ్ చేశారట. ఈ మేరకు రాహూల్ కు ఆమె ఓ లేఖ కూడా రాశారని కాంగ్రెస్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. తెలంగాణ క్యాబినిట్ లో మంత్రి పదవి కోసం ఏకంగా అమెరికా మాజీ ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ నుంచి లేఖ రావడంతో రాహూల్ గాంధీ సైతం అవాక్కయ్యారట. మంత్రి పదవి కోసం అమెరికా నుంచి రికమండేషన్ చేయించుకున్న ఆ ఎమ్మెల్యే ఎవరా అని పార్టీ నేతల ద్వారా ఆరా తీస్తున్నారట రాహూల్ గాంధీ. ఇప్పుడీ విషయం ఏఐసీసీతో పాటు ఢిల్లీ రాజకీయవర్గాల్లో సంచలనం రేపుతోంది. ఓ రాష్ట్ర మంత్రి పదవి కోసం ఏకంగా అమెరికా నుంచి రికమండేషన్ చేయించుకోవడం కాంగ్రెస్ పార్టీ చరిత్రలోనే బహుశా ఇదే మొదటిసారి కావొచ్చన్న చర్చ జరుగుతోంది. యూఎస్ రికమండేషన్ విషయం కాస్తా.. విపక్ష పార్టీ అయిన బీఆర్ఎస్ కీలకనేతల చెవిన పడిందట. దీంతో ఇప్పుడు ఈ అంశంపై అధికార కాంగ్రెస్ తో పాటు బీఆర్ఎస్ లోనూ ఆసక్తికరమైన చర్చ జరుగుతోందట. ఇంతకీ కమలా హారిస్ సిఫారసు చేసిన ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యేకు మంత్రి పదవి దక్కుతుందా లేదా అన్నదే ఇప్పుడు పొలిటికల్ సర్కిల్స్ లో ఉత్కంఠ రేపుతోందట. అగ్రరాజ్యం అమెరికా నుంచి రికమండేషన్ చేయించుకున్నా.. అసలు మంత్రివర్గ విస్తరణ ఎప్పుంటుందా అని ఆశావహులంతా కళ్లల్లో ఒత్తులు వేసుకొని మరీ ఎదురుచూస్తున్నారంట. పార్టీ తీరుపై అలకబూనిన సదరు ఆశావహ ఎమ్మెల్యేలంతా పార్టీ కీలక సమావేశాలకు సైతం డుమ్మాలు కొడుతూ తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారన్న టాక్ సైతం కాంగ్రెస్ వర్గాల్లో విన్పిస్తోంది.

# సరస్వతి పుష్కరాల కోసం యాప్

హైదరాబాద్, ఏప్రిల్ 21, ( వెలుతురు)

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారిగా సరస్వతి పుష్కరాలు జరగనున్నాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం పుణ్యక్షేత్రంలో ఈ ఏడాది మే 15 నుంచి 26 వరకు ఈ పుష్కరాలు నిర్వహించనున్నారు. ఈ వేడుకను ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వం సంబంధిత శాఖలను ఆదేశించింది. పుష్కరాల ఏర్పాట్ల కోసం దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశాల మేరకు దేవాదాయ శాఖ ఇప్పటికే రూ. 25 కోట్లు మంజూరు చేసింది. సరస్వతీ నది పుష్కరాలకు లక్షలాది భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో, వారికి అవసరమైన మౌలిక సదుపాయాలు, స్నాన ఘట్టాల నిర్మాణం, రోడ్ల అభివృద్ధి, డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు వంటి పనులను సమర్థవంతంగా చేపట్టాలని మంత్రి సురేఖ అధికారులను ఆదేశించారు. కాగా, తాజాగా సరస్వతీ పుష్కరాలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా ఒక మొబైల్ అప్లికేషన్‌ను అందుబాటులోకి తెచ్చింది. ఈ యాప్ దేశంలోని భక్తులందరికీ పుష్కరాలకు చేరుకోవడానికి ఒక సమగ్ర గైడ్‌లా ఉపయోగపడుతుంది. హైదరాబాద్‌లో మంత్రులు శ్రీధర్‌బాబు, కొండా సురేఖ చేతుల మీదుగా ఆవిష్కరించబడిన ఈ యాప్ ఇప్పుడు వినియోగదారులకు అందుబాటులో ఉంది.




ఈ యాప్‌లో సాధారణ స్నాన ఘాట్, సరస్వతీ ఘాట్ యొక్క స్థానం, ఆలయానికి చేరుకునే మార్గం, బస్ స్టాండ్ వంటి ప్రయాణ ప్రాంగణాలకు ఎలా వెళ్లాలి, వాహనాలు పార్క్ చేసే ప్రదేశాలు, మరియు వైద్య సహాయ కేంద్రాలు ఎక్కడ ఉన్నాయి అనే వివరాలు పొందుపరచబడ్డాయి. అంతేకాకుండా, అన్నదాన కేంద్రాలు, ప్రసాదాల విక్రయ కౌంటర్లు, సామాన్లు భద్రపరుచుకునే ప్రదేశాల గురించిన సమాచారాన్ని కూడా ఈ యాప్ ద్వారా తెలుసుకోవచ్చు. పుష్కరాలకు వచ్చే భక్తులు కాళేశ్వరం సమీపంలోని ఇతర ప్రసిద్ధ దేవాలయాలైన మేడారం, రామప్ప, మరియు లక్నవరం వంటి పర్యాటక ప్రదేశాల వివరాలను కూడా ఈ యాప్‌లో చూడవచ్చు. ఈ విధంగా, ఈ మొబైల్ అప్లికేషన్ పుష్కరాలకు వచ్చే భక్తులకు సమగ్రమైన సమాచారాన్ని ఒక్క క్లిక్‌తో అందిస్తూ వారి ప్రయాణాన్ని మరింత సులభతరం చేయనుందని అధికారులు తెలిపారు.


## క్రాస్ ఓటింగ్ పైనే బీజేపీ ఆశలు



**హైదరాబాద్, ఏప్రిల్ 21, ( వెలుతురు)**

హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటింగ్ కు దూరంగా ఉండాలని బీఆర్ఎస్ నిర్ణయించుకుంది. బీఆర్ఎస్ పార్టీకి సంఖ్యా బలం లేదు కాబట్టి బీఆర్ఎస్ నుండి అభ్యర్థిని నిలబెట్టలేదని ఆ పార్టీ నేత కేటీఆర్ ప్రకటించారు. బీఆర్ఎస్ పార్టీ ఎవరికీ మద్దతివ్వదు.. ఎవరూ కూడా 24వ తేదీన ఓటు వేయకూడదని ప్రకటించారు. పోటీలో ఉన్న ఎంఐఎం, బీజేపీ పార్టీలు రెండు ఒక్కటే.. ఎవరికీ మద్దతు ఇవ్వం, ఎవరికీ ఓటు వెయ్యమని ప్రకటించారు. విప్‌ను ధిక్కరించి ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఓటు వేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలు దాదాపు ఏకపక్షంగానే జరగనుంది. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలో మొత్తం ఓట్లు 110 ఉన్నాయి. ఇందులో 81 మంది కార్పొరేటర్లు, 29 మంది ఎక్స్‌అఫిషియో సభ్యులు ఉన్నారు. 3 డివిజన్లు ఖాళీగా ఉన్నాయి. ఇప్పటికి ఎంఐఎం పార్టీ బలం 49 ఓట్లు. 1 ఎంపీ, 7 ఎమ్మెల్యేలు, 1 ఎమ్మెల్సీ, 40 మంది కార్పొరేటర్లు ఉన్నారు. ఆ పార్టీ అభ్యర్థి పోటీలో ఉన్నారు. గ్రేటర్ పరిధిలో బీఆర్ఎస్ పార్టీ బలం 25 మాత్రమే. 3 రాజ్యసభ ఎంపీలు, 2 ఎమ్మె ల్సీలు, 5 ఎమ్మెల్యేలు, 15 మంది కార్పొరేటర్లు బీఆర్ఎస్ పార్టీకి ఉన్నారు. బీజేపీ పార్టీ బలం 19 ఓట్లు. 1 ఎంపీ, 1 ఎమ్మెల్సీ, 19 మంది కార్పొరేటర్లు ఉన్నారు. అయితే ఈ పార్టీ అభ్యర్థిని నిలబెట్టింది. దీంతో పోటీ అనివార్యమయింది. కాంగ్రెస్ పార్టీ బలం 14 ఓట్లు మాత్రమే. 1 రాజ్యసభ ఎంపీ, 4 ఎమ్మె ల్సీలు, 2 ఎమ్మెల్యేలు, 7 కార్పొరేటర్లు ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ మజ్లిస్ కు సపోర్టు చేయాలని నిర్ణయించింది. ఎంఐఎం పార్టీ 49 ఓట్లతో బలంగా ఉండటం.. కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇస్తుండడంతో ఎంఐఎం పార్టీ విజయం దాదాపు ఖాయంగా కనిపిస్తుంది. గెలవడానికి అవకాశం లేకపోయినప్పటికీ చివరి క్షణంలో బీజేపీ అభ్యర్థిని నలిబెట్టింది. గెలిచే అవకాశం లేకపోతే ఎందుకు నిలబెడతామని ప్రశ్నిస్తున్నారు. సీరియస్ గానే ఆ పార్టీ నేతలు ప్రయత్నాలు చేస్తున్నారు. అంతర్గతంగా ఏమైనా ఆకర్ష్ ఆపరేషన్ చేశారో లేదో .. ఓటింగ్ రోజున తేలే అవకాశం ఉంది. ఎలాంటి ప్రయత్నాలు లేకపోతే మాత్రం.. మజ్లిస్ అభ్యర్థి సులువుగా గెలవడం ఖాయంగా కనిపిస్తోంది. మాములుగా అయితే బీజేపీ కన్నా మజ్లిస్ తో బీఆర్ఎస్ కు అనుబంధం ఎక్కువ. అయితే బీఆర్ఎస్ అధికారం కోల్పోయాక మజ్లిస్ కాంగ్రెస్ పార్టీకి దగ్గర అయింది. అందుకే ఆ పార్టీకి ఓటు వేయకూడదని నిర్ణయించుకున్నారు.

## అటకెక్కిన ఫార్ములా కథ




**హైదరాబాద్, ఏప్రిల్ 21, ( వెలుతురు)**

హైదరాబాద్ ఫార్ములా ఈ కార్ రేస్ కేసు తెలంగాణ రాజకీయల్లో సంచలనం రేపిన సంగతి తెలిసిందే. ఫార్ములా ఈ కార్ రేస్ వ్యవహారంలో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని, నిబంధనలకు విరుద్ధంగా కోట్ల రూపాయలను విదేశాలకు తరలించారని కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోపించింది. దీంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మున్సిపల్ శాఖ మంత్రిగా పనిచేసిన కేటీఆర్ తో పాటు పలువురు ఐఏఎస్ అధికారులపై ఏసీబీ కేసు నమోదు చేసింది.కేటీఆర్ పేరును FIRలో నమోదు చేయడంతో ఆయన హైకోర్టును ఆశ్రయించారు. తనపై ఏసీబీ నమోదు చేసిన FIRను క్వాష్ చేయాలన్న కేటీఆర్ పిటీషన్ పై విచారణ జరిపిన హైకోర్టు విచారణకు హాజరవ్వాల్సిందేనని తేల్చి చెప్పింది. దీంతో ఏసీబీ విచారణకు కేటీఆర్ హాజరయ్యారు. ఇదే వ్యవహారంలో ఈడీ సైతం కేసు నమోదు చేయటంతో ఈడీ ఎదుట విచారణకు కేటీఆర్ హాజరై సమాధానాలిచ్చారు.అయితే మరోసారి తనకు ఏసీబీ, ఈడీ నోటీసులు ఇచ్చేందుకు సిద్ధమవుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇటీవల కామెంట్స్ చేయడం ఆసక్తిరేపింది. బడ్జెట్ నుంచి అందరి దృష్టిని మరల్చేందుకు ఈ కేసులో తనను అరెస్ట్ చేసినా ఆశ్చర్యపోనక్కర్లేదని కేటీఆర్ అనుమానం వ్యక్తం చేశారు.బడ్జెట్ సమావేశాలు ఎప్పుడో పూర్తయినా..ఇప్పటి వరకు కేటీఆర్ అనుమానం వ్యక్తం చేసినట్లుగా అలాంటిదేమి జరగలేదు. దీంతో రాష్ట్రంలో సంచలనం రేపిన ఈకార్ రేస్ కేసు ఏమైందంటూ పొలిటికల్ సర్కిల్స్ తో పాటు సామాన్య జనంలోను చర్చ జరుగుతోంది. నెల రోజుల క్రితమే ఫార్ములా ఈ-కార్ రేస్ కేసు విచారణ తుది దశకు చేరుకుందని చెప్పిన ఏసీబీ ఆధికారులు ఇప్పుడు ఎందుకు సైలెంట్ అయ్యారనే సందేహాలు తలెత్తుతున్నాయి.అయితే గులాబీ పార్టీలో మాత్రం ఈ-కార్ రేస్ కేసుపై భిన్నమైన చర్చ జరుగుతోందట. ముందు నుంచి కేటీఆర్ చెప్తున్నట్లుగా.. ఈ-కార్ రేస్ విషయంలో ఎటువంటి అవకతవకలు జరగలేదని అంటున్నారు. నిబంధనల మేరకే ఈ కార్ రేస్ జరిగిందని,..ఒక్క రూపాయి కూడా అవినీతి జరగలేదని, పైగా ఈ కార్ రేస్ వల్ల ప్రభుత్వానికే ఆదాయం సమకూరిందని కేటీఆర్ చెబుతూ వస్తున్నారు.ఐతే ఏసీబీ విచారణలో కూడా ఇదే విషయం తేలిందని, అందుకే విచారణ పూర్తైనా ప్రభుత్వం స్పందించడంలేదనే చర్చ బీఆర్ఎస్ వర్గాల్లో జరుగుతోందట. ఇదే సమయంలో కాంగ్రెస్ పార్టీలోను ఈ కార్ రేస్ కేసులో కేటీఆర్ అరెస్ట్ అవుతారనుకుంటే ఇలా తాత్సారం చేస్తున్నారేంటన్న చర్చ జరుగుతోందట. కానీ ఈ కార్ రేస్ కేసులో కేటీఆర్ ప్రమేయం లేదని ఏసీబీ నిర్ధారణకు రాడవంతోనే సైలెంట్ అయ్యిందన్న చర్చ జరుగుతోంది. ఇక ఈ కేసులో ఈడీ కూడా ఎంటరైంది కాబట్టి..ఏదైనా ఉంటే ఈడీ చూసుకుంటుందిలే అని ప్రభుత్వం లైట్ తీసుకుంటుందన్న టాక్ వినిపిస్తోంది. హైదరాబాద్ ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని, అందులో కేటీఆర్ ప్రమేయం ఉందని హడావుడి చేసి, కేటీఆర్ తో పాటు అధికారులను విచారించి..ఇప్పుడు సైలెంట్ గా ఉంటే ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళ్తాయని కాంగ్రెస్ వర్గాలు భావిస్తున్నాయట. ఈ కేసులో ఏంలేదని, ఇదొక ఒట్టి లొట్టపీసు కేసని కేటీఆర్ చెప్పినట్లే జరిగితే రాజకీయ కక్ష్యతోనే ఇబ్బందులకు గురిచేశారన్న ఆరోపణలు వెల్లువెత్తుతాయన్న ఆందోళన సైతం కాంగ్రెస్ వర్గాల్లో నెలకొందట. అందుకే తొందరపడకుండా ఈ-కార్ రేస్ కేసులో ఈడీ ఎటువంటి చర్యలు తీసుకుంటుందో వేచి చూడాలని తెలంగాణ ప్రభుత్వం భావిస్తున్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

# ఇండియాకు అమెరికా వైస్ ప్రెసిడెంట్



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 21, ( వెలుతురు)**

తెలుగింటి అల్లుడు, అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ కుటుంబ సమేతంగా నాలుగు రోజుల పాటు భారతదేశంలో పర్యటించనున్నారు. అమెరికా ఉపాధ్యక్ష బాధ్యతలు చేపట్టిన జేడి వాన్స్.. తొలి భారత పర్యటనకు రానున్నారు. జేడీ వాన్స్ భార్య ఉషా వాన్స్, భారత సంతతికి చెందిన మొదటి అమెరికన్ సెకండ్ లేడీ కావడం విశేషం.భారత పర్యటనలో భాగంగా జేడి వాన్స్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశమై, భారత్-అమెరికా ద్వైపాక్షిక సంబంధాలు, ఆర్థిక, వాణిజ్య ఒప్పందాలు, భౌగోళిక రాజకీయ అంశాలు, ఇండో-పసిఫిక్ భద్రత, AI, డ్రోన్ టెక్నాలజీలపై చర్చలు జరపనున్నారు. భారత్-అమెరికా సంబంధాలను మరింత బలోపేతం చేయడంలో కీలకమైనదిగా జేడి వాన్స్ భారత్ పర్యటనను భావిస్తున్నారు. వాణిజ్య ఒప్పందాలు, టారీఫ్‌లు, భౌగోళిక రాజకీయ అంశాలపై జరిగే చర్చలు రెండు దేశాల భవిష్యత్తు సహకారానికి దిశానిర్దేశం చేయనున్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు.అమెరికా ఉపాధ్యక్షుడు జేడి వాన్స్ తన భార్య ఉషా వాన్స్, ముగ్గురు పిల్లలు (ఇవాన్, వివేక్, మిరాబెల్)తో కలిసి నాలుగు రోజుల భారత పర్యటనకు రానున్నారు. ప్రధానమంత్రి నివాసంలో నరేంద్ర మోదీతో వాన్స్ సమావేశమవుతారు. ఇద్దరి మధ్య కీలక అంశాలపై చర్చలు జరగనున్నాయి. ఈ సమావేశంలో 2030 నాటికి భారత్-అమెరికా ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 500 బిలియన్ డాలర్లకు పెంచే లక్ష్యంతో వాణిజ్య ఒప్పందాలపై చర్చలు జరగనున్నాయి. అమెరికా విధించిన టారీఫ్‌ల వ్యవహారంపై కీలక చర్చలు జరిగే అవకాశం ఉంది. అనంతరం వాన్స్ కుటుంబానికి విందు ఇవ్వనున్నారు ప్రధాని మోదీ.భారత పర్యటనలో జేడీ వాన్స్ కుటుంబం ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్‌లోని ప్రముఖ పర్యాటక ప్రాంతాలను సందర్శించనుంది. ఏప్రిల్ 21న ఢిల్లీలోని అక్షర్‌ధామ్ స్వామి నారాయణ్ ఆలయం, స్థానిక మార్కెట్‌లను సందర్శించనున్నారు. ఏప్రిల్ 22న రాజస్థాన్‌లోని జైపూర్‌లో అంబర్ ఫోర్ట్, హవా మహల్ వంటి చారిత్రక ప్రదేశాలను సందర్శించనున్నారు. ఏప్రిల్ 23న ఆగ్రాలోని తాజ్‌మహల్‌ను సందర్శించనున్నారు. ఏప్రిల్ 24న ఉదయం 6:40 గంటలకు ఢిల్లీ నుండి అమెరికాకు తిరిగి ప్రయాణం కానున్నారు. మోదీ విందు తర్వాత, వాన్స్, అతని కుటుంబం జైపూర్‌కు బయలుదేరుతారు. జైపూర్‌లో రాంబాగ్ ప్యాలెస్ హెరిటేజ్ హొటల్‌లో బస చేయనుంది వాన్స్ కుటుంబం. మంగళవారం జైపూర్ లో వివిధ చారిత్రక ప్రదేశాలను సందర్శిస్తారు. %ఖచీజుూజూ% ప్రపంచ వారసత్వ ప్రదేశంగా పిలువబడే అంబర్ ఫోర్ట్, హవా మహల్‌ను సందర్శిస్తారు. రాజస్థాన్ ఇంటర్నేషనల్ సెంటర్‌లో మధ్యాహ్నం జరిగే సభలో జేడి వాన్స్ ప్రసంగిస్తారని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ కార్యక్రమంలో దౌత్యవేత్తలు, విదేశాంగ విధాన నిపుణులు, భారత ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొనే అవకాశం ఉంది. ట్రంప్ పరిపాలనలో భారత్-అమెరికా సంబంధాలపై ఆయన మాట్లాడే అవకాశం ఉంది.జైపూర్‌లో ఒక రోజు పర్యటన తర్వాత, వాన్స్ కుటుంబం బుధవారం ఆగ్రా తాజ్ మహల్ ను సందర్శిస్తారు. భారతీయ హస్తకళలు, కళాఖండాల ప్రదర్శనకు ప్రసిద్ధి చెందిన ఓపెన్-ఎయిర్ ఎంపోరియం అయిన శిల్పగ్రామ్‌ను కూడా పర్యటిస్తారు. అనంతరం తిరిగి జైపూర్ చేరుకుంటారు. ఏప్రిల్ 24న ఉదయం భారత్ పర్యటన ముగించుకుని అమెరికా బయలుదేరుతారు.భారత్ పర్యటనలో భాగంగా జేడీ వాన్స్ సతీమణి ఉషా వాన్స్ స్వస్థలం ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించే అంశంపై క్లారిటీ లేదు. ఇప్పటి వరకు ఉన్న షెడ్యూల్ ప్రకారం వాన్స్ కుటుంబం ఉత్తరాది రాష్ట్రాల్లో మాత్రమే పర్యటించే అవకాశం ఉంది. ఉషా వాన్స్ (ఉషా బాల చిలుకూరి వాన్స్), మొట్టమొదటి ఆసియా అమెరికన్, హిందూ అమెరికన్ ద్వితీయ మహిళగా చరిత్ర సృష్టించారు. ఉషా కాలిఫోర్నియాలోని శాన్ డియాగోలో తెలుగు భారతీయ వలస కుటుంబంలో జన్మించారు.ఉషా తల్లిదండ్రులు క్రిష్ చిలుకూరి, లక్ష్మి చిలుకూరి, ఇద్దరూ ప్రొఫెసర్లు ఆంధ్రప్రదేశ్‌కు చెందినవారు. ఆమె పూర్వీకులు కృష్ణా జిల్లా ఉయ్యూరు మండలం సాయిపురం తూర్పు గోదావరి జిల్లా చాగల్లు మండలం మార్కొండపాడు గ్రామానికి చెందిన వారు. ఉషా వృత్తి పరంగా న్యాయవాది. ఉషా, జేడీ వాన్స్ యేల్ లా స్కూల్‌లో కలుసుకున్నారు. 2014లో కెంటకీలో హిందూ సంప్రదాయంలో మతాంతర వివాహం చేసుకున్నారు. జేడీ వాన్స్ క్రిస్టియన్ మతాన్ని అనుసరిస్తారు, అయితే ఉషా హిందూ మతాన్ని గౌరవిస్తారు. జేడి ఉషా దంపతులకు ముగ్గురు పిల్లలు. ఇవాన్, వివేక్, మిరాబెల్. 2024 అమెరికా ఎన్నికల్లో ఉషా జేడి వాన్స్ రాజకీయ ప్రచారంలో కీలక పాత్ర పోషించారు.

# ఏకగ్రీవం నిలుపుకుంటారా...

**హైదరాబాద్, ఏప్రిల్ 21, ( వెలుతురు)**

హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీలో 22ఏళ్లుగా మజ్లిస్ పార్టీ ఏఐఎంఐఎం పార్టీకే ఏకగ్రీవం. కానీ ఇప్పుడలా కుదరదంటూ బరిలోకి దిగింది భారతీయ జనతా పార్టీ. పాతబస్తీపై పట్టున్న మజ్లీస్‌కు వ్యతిరేకంగా బీజేపీ నిలబడింది. దీంతో హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల పోటీ రసవత్తరంగా మారింది. దాదారు 22 ఏళ్ల తర్వాత ఏప్రిల్ 23వ తేదీన ఎన్నిక జరగనుంది.హైదరాబాద్ జిల్లా పరిధిలో జరిగే లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నిక కావడంతో బలాబలాలను పరిగణలోకి తీసుకుని కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు తమ అభ్యర్థులను నిలబట్టలేదు. మెజారిటీ మెంబర్స్ ఉన్న ఎంఐఎం అభ్యర్థి ఎన్నిక ఏకగ్రీవం అనుకున్న తరుణంలో సెకెండ్ హయ్యేస్టే మెజారిటీ ఉన్న బీజేపీ బరిలో దిగడంతో ఎన్నికల ఓటింగ్ అనివార్యమైంది. ఎంఐఎం తరపున మీర్జా రియాజ్ ఉల్ హసన్ ఎఫెండి, బీజేపీ తరపున గౌతమ్ రావు అభ్యర్థులుగా పోటీ పడుతున్నారు.ఈ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికకు మొత్తం 112 ఓట్లు ఉండగా.. అందులో 81 మంది కార్పొరేటర్లు, 31 మంది ఎక్స్ అఫీషియో సభ్యులు ఉన్నారు. మజ్లిస్ పార్టీకి 40 మంది కార్పోరేటర్లు, 9 మంది ఎక్స్ అఫీషియో సభ్యులతో 49 ఓట్ల బలం ఉంది. బీజేపీకి 19 మంది కార్పొరేటర్లు 6 మంది ఎక్స్ అఫీషియో సభ్యులతో కలిపి 25 మంది , బీఆర్ఎస్ కు 15o9 కలిపి 24. కాంగ్రెస్ 7o7 తో 14 సభ్యుల సంఖ్యాబలం ఉన్నాయి. ఎక్స్ అఫీషియో సభ్యుల్లో ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఉన్నారు. ఇప్పటికే




పోలింగ్‌కు దూరంగా ఉండాలని బీఆర్ఎస్ పార్టీ నిర్ణయం తీసుకుంది. కాంగ్రెస్ పార్టీ ఇప్పటివరకు ఎలాంటి ప్రకటన చేయకపోయినప్పటికీ, ఎంఐఎంకు మద్ధతు తెలుపుతుందని ఆ పార్టీ ఆశాభావంతో ఉంది.

నామినేషన్ నాడే తమ గెలుపు లాంఛనం అంటూ ఎంఐఎం అభ్యర్థి ధీమా వ్యక్తం చేశారు.గెలుపు కోసం కావాల్సిన సరైన సంఖ్యాబలం లేకున్నా.. బల్దియాపై పట్టు బిగించేందు కాషాయనేతలు పోటీ చేయాలని నిర్ణయం తీసుకున్నారు. అంతేకాదు కాంగ్రెస్, బీఆర్ఎస్ జట్టుగా ఎంఐఎంకు సహకరిస్తున్నాయని ప్రజలకు ప్రూవ్ చేయడం తమ లక్ష్యమని బీజేపీ నేతలు చెబుతున్నారు. మరోవైపు హైదరాబాద్ మహానగరంలో ఎంఐఎం ఆగడాలకు వ్యతిరేకంగా ప్రజలు బీజేపీ గెలుపును కోరుకుంటున్నారని, అందుకనుగుణంగా బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్పోరేటర్లు కూడా తమకు ఓటేస్తారని బీజేపీ అభ్యర్థి గౌతం రావు అంటున్నారు. జాతీయ వాదానికి, జాతీ విద్రోహులకు జరుగుతున్న ఈ ఎన్నికల్లో డెఫినెట్ గా ఆయా పార్టీలను కాదని కార్పొరేటర్లు తనకు ఓటేస్తారని గౌతమ్ రావు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికలు ఏ ఎవైనా గెలుపోటములు లెక్కచేయకుండా పోటీ చేసే పార్టీ బీజేపీ అని.. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో అధికారంలోకి వస్తామని ఆయన అన్నారు.హైదరాబాద్ లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కమలనాథులు.. గట్టిగానే కసరత్తు చేస్తున్నారు. పోలింగ్ నాటికి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ఝలక్ ఇచ్చేలా తమకు ఉన్న 25 ఓట్ల కంటే అదనంగా ఓట్లు సాధిస్తామని అంటున్నారు. మరోవైపు ఇతర పార్టీల కార్పొరేటర్లు, ఎమ్మెల్యేలతో మాట్లాడి ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నట్లు తెలుస్తోంది. ఒకవేళ బీజేపీ పార్టీలోకి వస్తామన్న కార్పొరేటర్లకు పొలిటికల్ కేరీర్ గ్యారంటీ కూడా ఇస్తున్నట్లు సమాచారం. దీంతో చివరి క్షణం వరకు బీజేపీ ప్లాన్ ఎంతమేరకు వర్క్ అవుట్ అవుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. గాలిపటం విజయబావుట ఎగురవేస్తుందా.. లేక నిజంగానే ఏదైనా మిరాకిల్ జరిగి కమలం వికసిస్తుందా వేచి చూడాలి..!

# గూగుల్ లోనూ.. లే ఆఫ్స్, టార్గెట్

**హైదరాబాద్, ఏప్రిల్ 21, ( వెలుతురు)**

టెక్ దిగ్గజం గూగుల్ భారతదేశంలో ఉద్యోగుల తొలగింపు (లేఆఫ్స్) ప్రక్రియకు సిద్ధమవుతున్నట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. బెంగళూరు, హైదరాబాద్ కార్యాలయాల్లో ప్రధానంగా ప్రకటనలు, సేల్స్, మార్కెటింగ్ విభాగాల్లో పనిచేసే ఉద్యోగులు ఈ ప్రభావాన్ని ఎదుర్కోనున్నారు. ఈ చర్యలు కంపెనీ యొక్క ప్రపంచవ్యాప్త పునర్వ్యవస్థీకరణ, నిర్వహణ సామర్థ్యం పెంపొందించే ప్రయత్నాల భాగంగా చూడవచ్చు. అయితే, ఇంజినీరింగ్ ఉద్యోగులకు సంబంధించి గూగుల్ కొంత సానుకూల విధానాన్ని అనుసరించనుంది. ఈ వార్తలు భారత టెక్ రంగంలో ఉద్యోగ భద్రతపై ఆందోళనలను రేకెత్తిస్తున్నాయి. గూగుల్ భారతదేశంలోని బెంగళూరు, హైదరాబాద్ కార్యాలయాల్లో ఉద్యోగుల తొలగింపు ప్రక్రియను వచ్చే వారం నుంచి ప్రారంభించే అవకాశం ఉన్నట్లు బిజినెస్ స్టాండర్డ్‌నివేదిక అంచనా వేసింది. ప్రధానంగా ప్రకటనలు, సేల్స్, మార్కెటింగ్ విభాగాల్లోని ఉద్యోగులు ఈ లేఆఫ్స్ ప్రభావాన్ని ఎదుర్కొనవచ్చు. గూగుల్ ఈ విషయంపై అధికారికంగా ధ్రువీకరించక పోయినప్పటికీ, కంపెనీ ఇటీవలి పునర్వ్యవస్థీకరణ చర్యలు ఈ నిర్ణయానికి నేపథ్యంగా ఉన్నాయి. గూగుల్ భారతదేశంలో సుమారు 10 వేల మంది ఉద్యోగులను కలిగి ఉందని అంచనా, ఇందులో గణనీయమైన సంఖ్య బెంగళూరు, హైదరాబాద్ కేంద్రాల్లో ఉన్నారు.యొక్క ప్లాట్‌ఫామ్స్ అండ్ డివైజెస్‌విభాగంలో 2024లో జరిగిన పునర్వ్యవస్థీకరణలో భాగంగా, ఆండ్రాయిడ్, పిక్సెల్ స్మార్ట్‌ఫోన్లు, క్రోమ్ బ్రౌజర్ వంటి కీలక ఉత్పత్తులను నిర్వహించే ఈ విభాగం నుంచి ప్రపంచవ్యాప్తంగా వందలాది మంది ఉద్యోగులు తొలగించబడ్డారు. ఈ విభాగం గూగుల్ ఆర్థిక ఆదాయంలో సింహభాగం సమకూర్చినప్పటికీ, మారుతున్న వ్యాపార ప్రాధాన్యతలకు అనుగుణంగా నిర్వహణ సామర్థ్యాన్ని




పెంచడం, ఖర్చులను తగ్గించడం లక్ష్యంగా కంపెనీ ఈ చర్యలు చేపట్టింది. 2023లో గూగుల్ ప్రపంచవ్యాప్తంగా 12 వేల మంది ఉద్యోగులను తొలగించిన నేపథ్యంలో, ఈ తాజా లేఆఫ్స్ ఊహాగానాలు ఉద్యోగుల్లో ఆందోళనను రేకెత్తిస్తున్నాయి. భారతదేశంలో గూగుల్ ఇంజినీరింగ్ ఉద్యోగుల విషయంలో కొంత సానుకూల విధానాన్ని అనుసరించనుందని నివేదికలు సూచిస్తున్నాయి. బెంగళూరు, హైదరాబాద్ క్యాంపస్‌లలో టెక్నికల్ పొజిషన్లలో ఉన్న ఉద్యోగులను నేరుగా తొలగించడానికి బదులుగా, ఆదాయం సమకూర్చే ఇతర ప్రాజెక్టులకు బదిలీ చేసే అవకాశం ఉంది. గూగుల్ ఇండియా ఇంజినీరింగ్ బృందాలు కృత్రిమ మేధస్సు, క్లౌడ్ కంప్యూటింగ్, సెర్చ్ ఇంజిన్ ఆప్టిమైజేషన్ వంటి కీలక రంగాల్లో ముఖ్యమైన బాధ్యతలను నిర్వహిస్తాయి, ఇవి కంపెనీ యొక్క దీర్ఘకాల వృద్ధికి కేంద్రంగా ఉన్నాయి. ఈ సానుకూల విధానం టెక్ రంగంలో భారత ఉద్యోగుల విలువను సూచిస్తుంది.గూగుల్ గత కొన్ని సంవత్సరాలుగా అంతర్గత నిర్మాణంలో విస్తత మార్పులు చేస్తోంది. 2024లో కంపెనీ తన ప్లాట్‌ఫామ్స్ అండ్ డివైజెస్ బృందాలను విలీనం చేసింది, దీనిలో ఆండ్రాయిడ్, క్రోమ్, పిక్సెల్ హార్డ్‌వేర్ విభాగాలు సమన్వయించబడ్డాయి. ఈ విలీనం తర్వాత, ఉద్యోగుల క్రమబద్ధీకరణలో భాగంగా కొందరిని తొలగించారు. జనవరి 2025లో, గూగుల్ తన ఉద్యోగులకు స్వచ్ఛంద విరమణ (వాలంటరీ సెపరేషన్) పథకాలను ప్రవేశపెట్టినట్లు ధ్రువీకరించింది, ఇందులో సెవరెన్స్ ప్యాకేజీలు, రీలొకేషన్ సపోర్ట్ వంటి ప్రోత్సాహకాలు అందించబడ్డాయి. ఈ చర్యలు కంపెనీ యొక్క ఖర్చు నియంత్రణ, వనరుల సమర్థవంతమైన వినియోగం కోసం ఉద్దేశించినవి.గూగుల్ లేఆఫ్స్ టెక్ రంగంలో కొనసాగుతున్న విస్తృత ట్రెండ్‌లో భాగంగా చూడవచ్చు. 2023-2024లో అమెజాన్, మెటా, మైక్రోసాఫ్ట్ వంటి టెక్ దిగ్గజాలు ప్రపంచవ్యాప్తంగా వేలాది మంది ఉద్యోగులను తొలగించాయి, ఇది ఆర్థిక మాంద్యం భయాలు, అఐ ఆటోమేషన్, వ్యాపార పునర్వ్యవస్థీకరణలకు ఆపాదించబడింది. భారతదేశం, టెక్ రంగంలో ఒక ప్రధాన కేంద్రంగా, ఈ లేఆఫ్స్ ప్రభావాన్ని తీవ్రంగా అనుభవిస్తోంది. నాస్కామ్ నివేదిక ప్రకారం, 2024లో భారత ఐటీ రంగంలో 5-7% ఉద్యోగ కోతలు నమోదయ్యాయి, ఇది యువ టెక్ నిపుణులలో ఉద్యోగ భద్రతపై ఆందోళనలను పెంచింది.గూగుల్ లేఆఫ్స్ నిర్ణయం ఉద్యోగులలో ఒత్తిడిని, అనిశ్చితిని పెంచుతోంది. సేల్స్, మార్కెటింగ్ విభాగాల్లోని ఉద్యోగులు కొత్త అవకాశాల కోసం వెతకాల్సి రావచ్చు, అయితే ఇంజినీరింగ్ ఉద్యోగులకు అంతర్గత బదిలీలు కొంత ఊరటనిస్తాయి. గూగుల్ యొక్క వ్యూహం అఐ, క్లౌడ్, డిజిటల్ అడ్వర్టైజింగ్ వంటి అధిక- వృద్ధి రంగాలపై దృష్టి సారించడం, ఖర్చు-సామర్థ్య రంగాలను తగ్గించడంపై కేంద్రీకృతమై ఉంది. ఈ చర్యలు కంపెనీ యొక్క ఆర్థిక లాభాలను బలోపేతం చేసినప్పటికీ, ఉద్యోగుల మనోధైర్యంపై, కంపెనీ సంస్కృతిపై ప్రభావం చూపవచ్చు.

# రావణ పాత్ర కోసంయశ్ కసరత్తు

కేజీయఫ్ సినిమాతో పాన్ ఇండియా హీరోగా మారిపోయిన యష్, కాస్త గ్యాప్ తీసుకొని ప్రస్తుతం టాక్సిక్ సినిమాలో నటిస్తున్నాడు. గీతు మోహన్‌దాస్ డైరెక్షన్‌లో ఈ సినిమా తెరకెక్కుతోంది. యశ్ 19వ సినిమాగా వస్తున్న దీనిపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇదే సమయంలో యష్ రెండు భాగాలుగా తెరకెక్కబోతున్న హిందీ చిత్రం రామాయణ్‌లో రావణ పాత్ర వేయబోతున్నారు. కేజీఎఫ్' సిరీస్ సినిమాలతో రాఖీ భాయ్‌గా దేశ వ్యాప్తంగా తిరుగులేని అభిమానులను సంపాదించుకున్నాడు క్రేజీ స్టార్ యష్. ఈ సినిమాలతో కన్నడ ఇండస్ట్రీ వైపు యావత్ భారతం ఆశ్చర్యంతో చూసింది. దీంతో తన తదుపరి ప్రాజెక్ట్ మీద ఎన్నో హోప్స్ పెట్టుకున్నారు ఫ్యాన్స్. అదుకని ఆలోచించి ఫైనల్‌గా లేడీ డైరెక్టర్‌తో 'టాక్సిక్' మూవీకి శ్రీకారం చుట్టిన యష్ అదే జోష్‌తో మరో మహత్తర సినిమాకు పూనుకున్నారు అదే 'రామాయణ'. నితీష్ తివారీ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ రెండు భాగాలుగా రానుంది. ఈ భారీ మూవీని తన స్నేహితుడితో కలిసి యష్ కూడా నిర్మిస్తున్నారు. ఇక రణ్‌బీర్ కపూర్, సాయి పల్లవి సీతారాములుగా నటిస్తుండగా రావణ బ్రహ్మ పాత్రలో యష్ నటిస్తున్నారు. బాబిడియోల్ హనుమంతుడిగా కనిపించనున్న ఈ మూవీ ఫస్ట్ పార్ట్ షూటింగ్ దాదాపుగా చివరి దశకు చేరుకుంది. అయితే తాజాగా 'రామాయణ' కోసం అన్నగారు ఎన్టీఆర్ సెంటిమెంట్ ఫాలోఅవుతున్నారట యష్. ఇంతకీ ఏంటా సెంటిమెంట్ అంటే.. చాలా వరకు పౌరాణిక సినిమాల్లో నటించే సమయంలో, రెగ్యులర్ సినిమాలకు భిన్నంగా మన నటులు నియమ నిబంధనలు పాటించేవారట. ఈ విషయంలో అన్నగారు ఎన్టీఆర్ చాలా మందికి ఆదర్శంగా నిలిచారు. ఆయన నటించిన పౌరాణిక సినిమాల సమయంలో పాత్రని బట్టి ఆయన చాలా నిష్టగా ఉండేవారని ప్రచారం. ఆయన సెంటిమెంట్‌ని కొంత మంది ఇప్పటికి పాటిస్తున్నారు. దీంతో తొలి సారి రావణుడి పాత్ర కోసం యష్ కూడా ఆనాటి సెంటిమెంట్‌ని పాటిస్తుండటం విశేషం. నిష్టగా ఉంటూ పాత్రకు న్యాయం చేసేందుకు పాటుపడుతున్నారు.






# నవ్వులు పూయించే సారంగపాణి జాతకం మూవీ

దేవీ మూవీస్ బ్యానర్‌పై నిర్మాత శివలెంక కృష్ణ ప్రసాద్ నిర్మించిన 'సారంగపాణి జాతకం' చిత్రాన్ని దర్శకుడు మోహనకృష్ణ ఇంద్రగంటి తెరకెక్కించారు. ప్రియదర్శి, రూపా కొడువయూర్ హీరో హీరోయిన్లుగా నటించిన ఈ చిత్రం ఏప్రిల్ 25న విడుదల కానుంది. ఈ సందర్భంగా నిర్మాత శివలెంక కృష్ణ ప్రసాద్ మీడియాతో మాట్లాడారు. వైవిధ్యమైన వినోదం 'సారంగపాణి జాతకం'లో యాక్షన్, సస్పెన్స్, థ్రిల్లర్, కామెడీ, లవ్ వంటి అన్ని అంశాలు ఉన్నాయి. ఇంద్రగంటి చెప్పిన కథ విన్నప్పుడు చాలా ఉత్సాహం కలిగింది. ఈ చిత్రం థియేటర్‌లో ప్రేక్షకులను నవ్వుల్లో ముంచెత్తుతుంది. జంధ్యాల గారి స్టైల్‌లో పూర్తి వినోదాత్మక చిత్రం చేయాలన్న కోరిక ఈ సినిమాతో నెరవేరింది. ఈ చిత్రం చాలా కాలం ప్రేక్షకుల గుండెల్లో నిలిచిపోతుందన్నారు. 'జెంటిల్‌మాన్', 'సమ్మోహనం' తర్వాత మా కాంబినేషన్‌లో హ్యాట్రిక్ హిట్ రాబోతోంది. మోహనకృష్ణ రాసిన కథ, కథనం అందరినీ ఆకట్టుకుంటుంది. ఫ్యామిలీ, యూత్ ఆడియెన్స్‌ను సమానంగా అలరిస్తుంది. సమ్మర్ హాలిడేస్‌ను దృష్టిలో ఉంచుకుని ఏప్రిల్ 25న విడుదల చేస్తున్నాం. మంచి థియేటర్ల కోసం కాస్త ఆలస్యమైనప్పటికీ, ఈ సీజన్ వినోదానికి ఉత్తమమని భావించాం. చిత్రాన్ని ఇప్పటికే చాలా మందికి చూపించగా, అందరూ అద్భుతంగా ఉందని ప్రశంసించారు. ఫస్ట్ హాఫ్ పూర్తిగా వినోదాత్మకంగా, సెకండ్ హాఫ్ నెక్స్ట్ లెవెల్‌లో ఉంటు-ంది. జాతకం చుట్టూ తిరిగే కథ ఆసక్తికరంగా, సస్పెన్స్‌తో కూడి ఉంటుంది. అయితే, అతి సంక్లిష్టంగా కాకుండా అందరినీ ఆనందపరిచేలా ఉంటుందన్నారు.

కథలోని ప్రతి పాత్రకు ప్రాధాన్యత ఉంది. వెన్నెల కిషోర్, వైవా హర్ష, నరేష్, అవసరాల శ్రీనివాస్ వంటి నటులు నవ్వులు పంచుతారు. పాత్రలు సహజంగా కథలో భాగమై ఉంటాయి, బలవంతంగా జోడించినట్లు అనిపించవన్నారు. ఏప్రిల్ 18న థియేటర్లు సరిగ్గా దొరక్కపోవడంతో ఏప్రిల్ 25కి మార్చాం. ఈ చిత్రాన్ని దేశవ్యాప్తంగా భారీ ఎత్తున, ఓవర్సీస్‌లో 220కి పైగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేస్తున్నామనిపేర్కొన్నారు.

# పిల్లల కోసమే నటనకు దూరంగా ఉన్నా

## అలనాటి నటి రంభ మనసులో మాట

అలనాటి హీరోయిన నటి రంభ సినిమాలకు దూరమై 15 ఏళ్లు గడిచాయి. ప్రస్తుతం ఓ టీవీ రియాలిటీ షోకు న్యాయ నిర్ణేతగా వ్యవహరిస్తున్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆమె పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. పిల్లల కోసం ఇంతకాలం పరిశ్రమకు దూరంగా ఉండాల్సి వచ్చిందని అన్నారు. వివాహం అనంతరం కెనడాలో స్థిరపడినట్లు వెల్లడించారు. ఇప్పుడు మళ్లీ తెరపై కనిపించేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు-తెలిపారు. నా పిల్లలకు ఒక వయసు వచ్చేవరకూ తల్లిగా పూర్తి బాధ్యత తీసుకున్నాను. వారిని దగ్గరుండి చూసుకున్నాను. ఇప్పుడు మా బాబుకు 6 ఏళ్లు. కుమార్తెలకు 14, 10 ఏళ్లు. వాళ్లు ఇప్పుడు ఎవరిపైనా ఆధారపడకుండా పనులు చేసుకుంటున్నారు. వాళ్లను చూసుకోవడం కోసమే నేను ఇన్నేళ్లు సినిమాలకు దూరమయ్యాను. కానీ, నాకు సినిమాలపై ఉన్న ఆసక్తి నా భర్తకు తెలుసు. ఆయన ప్రోత్సాహంతోనే ఈ షోకు న్యాయనిర్ణేతగా వ్యవహరించేందుకు అంగీకరించానని వివరించారు. మొదటిసారి ఇండస్ట్రీకి వచ్చినప్పుడు ఎలా భయపడ్డానో ఇటీ-వల ఈ కార్యక్రమం కోసం డ్యాన్స్ వేసినప్పుడు అంతే భయపడ్డాను. వ్యాన్‌లో నుంచి కిందకు రావడానికి కూడా సంకోచించాను. కానీ, ఒక్కసారి స్టేజ్ మీద డ్యాన్స్ వేశాక అందరి చప్పట్లు-నాలో భయాన్ని పోగొట్టాయి. 30 ఏళ్ల క్రితం మేజిక్ మరోసారి రిపీట్ అయిందన్నారు. ఇటీ-వల ఒక ప్రారంభోత్సవానికి వచ్చాను. అక్కడి జనాలు నాపై ఎంతో ఆదరణ చూపారు. వారు నన్ను ఆదరించిన తీరు చూసిన తర్వాత నాకు సినిమాలపై మరోసారి ఆసక్తి కలిగింది. 15 ఏళ్లు దూరమైనప్పటికీ నటన నా రక్తంలోనే ఉంది. నాతో పాటు ఇండస్ట్రీకి వచ్చిన ఎంతోమంది నేటికీ నటిస్తూనే ఉన్నారు. అందుకే నేను కూడా మరోసారి వెండితెరపై కనిపించాలని నిర్ణయించుకున్నానని నటిరంభ వివరించారు.



# అక్కడ డీలాపడిన లవ్ స్టోరీకి ఇక్కడ ఇంత దూకుడా?



సాధారణంగా మలయాళ సినిమాలు బడ్జెట్ తక్కువ... కథాబలం ఎక్కువ అన్నట్టుగా ఉంటాయి. చాలా తక్కువ బడ్జెట్ లో నిర్మించిన సినిమాలు, వందల కోట్ల లాభాలను తేలికగా తెచ్చిపెడుతూ ఉంటాయి. అయితే ఒక్కోసారి మాత్రం లెక్క తప్పుతూ ఉంటుంది. అలాంటి సినిమాల జాబితాలో ఒకటిగా కనిపించేదే 'పైంకిలి'. వాలెంటైన్స్ డే సందర్భంగా ఫిబ్రవరి 14న విడుదలైన ఈ సినిమా, ఏప్రిల్ 11 నుంచి 'మనోరమా మ్యాక్స్' లో స్ట్రీమింగ్ అవుతోంది. రొమాంటిక్ కామెడీ జోనర్లో నిర్మితమైన ఈ సినిమాలో, అనశ్వర రాజన్ - సాజిత్ గోపు ప్రధానమైన పాత్రలను పోషించారు. శ్రీజిత్ బాబు దర్శకత్వం వహించిన ఈ సినిమా, కంటెంట్ పరంగా ఇప్పుడు ఓటీటీలో దూసుకుపోతోంది. 10 కోట్ల బడ్జెట్ తో నిర్మించిన ఈ సినిమా, 6 కోట్ల వసూళ్లనే రాబట్టింది. అలాంటి ఈ సినిమాలో ఓటీటీ వైపు నుంచి ఒక రేంజ్ లో స్పందన లభిస్తూ ఉండటం విశేషం. కథ విషయానికి వస్తే... సుకుమార్ అప్పులవాళ్ల బారి నుంచి తప్పించుకోవడం కోసం మతిస్థిమితం లేనివాడిలా నటిస్తూ ఉంటాడు. ఆ సమయంలోనే పెళ్లి పట్ల అయిష్టత వ్యక్తం చేస్తూ బయటికి వచ్చేసిన షీబా బేబీ, అతనికి అందుబాటులోకి వస్తుంది. ఎవరికీ ఎలాంటి అనుమానం రాకుండా అతను ఆమెను ఎలా ముగ్గులోకి దింపాడు? అనేది కథ. ఈ లైన్ లోని కొత్తదనమే ఓటీటీ ఆడియన్స్ కి నచ్చిందేమో.

# విడాకుల ర్యూమర్స్‌కు చెక్

## భర్త కూతురితో ఐశ్వర్య ఫోటో

బాలీవుడ్ స్టార్ జంట ఐశ్వర్య రాయ్ బచ్చన్, అభిషేక్ బచ్చన్ విడాకులు తీసుకోబోతున్నారంటూ గత కొంత కాలంగా పుకార్లు హల్‌చల్ చేసాయి. ఈ వార్తలపై ఇద్దరూ ఎప్పుడూ బహిరంగంగా స్పందించలేదు. కానీ, ఇద్దరూ కలిసి పలు ఈవెంట్స్‌లో పాల్గొని సందడి చేస్తున్నారు. తాజాగా విడాకుల వార్తలకు ఐశ్వర్య రాయ్ బచ్చన్ చెక్ పెట్టారు. తమ 18వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా భర్త అభిషేక్ బచ్చన్, కుమార్తె ఆరాధ్యతో కలిసి ఉన్న ఫొటోను ఐశ్వర్య షేర్ చేశారు. దీనికి వైట్ హార్ట్ ఎమోజిని జతచేశారు. దాదాపు ఏడాది తర్వాత ఆమె తన భర్తతో ఉన్న ఫొటోను షేర్ చేయడం ఇదే తొలిసారి. తాజా పోస్ట్‌తో విడాకుల రూమర్స్‌కు చెక్ పెట్టిన-ల్లైంది. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట తెగ వైరల్ అవుతోంది. ఈ ఫొటో చూసిన నెటిజన్లు, అభిమానులు ఐశ్వర్య - అభిషేక్ జంటకు పెళ్లిరోజు శుభాకాంక్షలు చెబుతున్నారు. కాగా, ఐశ్వర్యరాయ్, అభిషేక్ బచ్చన్ జంట విడాకులు తీసుకోబోతున్నదంటూ గతకొన్ని రోజులుగా వార్తలు తెగ హల్‌చల్ చేస్తున్నాయి. అభిషేక్ నటి నిమ్రత్ కౌర్‌తో రిలేషన్‌లో ఉన్నాడని.. ఈ క్రమంలోనై ఐష్ నుంచి విడిపోనున్నట్లు-గా బాలీవుడ్ కోడై కూస్తున్నది. ఈ క్రమంలోనే ఏ పార్టీకి హాజరైనా బచ్చన్ ఫ్యామిలీ కుటు-ంబంతో సహా హాజరవుతున్నా.. ఐశ్వర్య మాత్రం కూతురు ఆరాధ్యతో కలిసి వేరుగా హాజరవడం ఈ వార్తలకు మరింత ఆజ్యంపోసినట్ల య్యింది. అలాగే, ఒక్కగానొక్క కూతురు ఆరాధ్య బర్త్ డే వేడుకలకు సైతం అభిషేక్ దూరంగా ఉన్నాడు. దీంతో ఈ జంట త్వరలో విడాకులు తీసుకోవడం ఖాయం అని అందరూ భావించారు. ఈ వార్తల వేళ ఐశ్వర్య-



అభిషేక్ జంట ఫ్యామిలీ ఫంక్షన్స్‌కు హాజరవుతూ రూమర్స్‌కు చెక్ పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. అభిషేక్- ఐశ్వర్యరాయ్ 2007లో వివాహం చేసుకున్నారు. 2011లో ఈ జంటకు ఆరాధ్య జన్మించింది. ఇటీ-వల ఆరాధ్య 13వ పుట్టిన రోజును తల్లి ఐశ్వర్యతో కలిసి సెలబ్రేట్ చేసుకున్నది. అయితే, బర్త్‌డే పార్టీ వేడుకల్లో అభిషేక్ మాత్రం ఎక్కడా కనిపించలేదు. ఐశ్వర్య ఆరాధ్య పుట్టిన తర్వాత ఐదేళ్లు సినిమాలకు దూరంగా ఉంది. 2015లో జబ్బా సినిమాలో మళ్లీ రీ ఎంట్రీ- ఇచ్చింది. గత కొన్నేళ్లుగా ఎంపిక చేసిన చిత్రాల్లో మాత్రమే నటిస్తూ వస్తున్నది. సర్బ్‌జిత్, ఏదిల్ హై ముష్కిల్, ఫన్నీ ఖాన్, పొన్నియన్ సెల్వన్ తదితర ఫ్రాంచైజీల్లో నటించింది.

# ఆ ఇంట్లో అనుమానాస్పద మరణాలు .. 'జీ 5'లో క్రైమ్ థ్రిల్లర్!

ఓటీటీ ఫ్లాట్ ఫామ్స్ పై క్రైమ్ థ్రిల్లర్ సినిమాలకు ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పుకోవలసిన పనిలేదు. ఈ జోనర్ కి చెందిన సిరీస్ లకు కూడా విశేషమైన ఆదరణ లభిస్తోంది. ఇక దానికి తోడు ఫ్యామిలీ ఎమోషన్స్ కూడా యాడ్ అయితే, ఇక ఆడియన్స్ నుంచి వచ్చే రెస్పాన్స్ నెక్స్ట్ లెవెల్లో ఉంటుంది. అలా ప్రేక్షకుల ముందుకు వచ్చే సిరీస్ గా 'అయ్యన మనే' కనిపిస్తోంది. ఈ నెల 25 నుంచి జీ 5లో ఈ కన్నడ సిరీస్ ను స్ట్రీమింగ్ చేయనున్నారు. ఖుషి రవి ప్రధానమైన పాత్రను పోషించిన సిరీస్ ఇది. ఇతర ముఖ్య పాత్రలలో అక్ష్య నాయక్ .. మానసి సుధీర్ .. విజయ్ శోభరాజ్ .. కనిపిస్తారు. శృతినాయుడు నిర్మించిన ఈ సిరీస్, 1990ల కాలంలో .. ఒక ఉమ్మడి కుటుంబం నివసించే బంగ్లా చుట్టూ తిరుగుతుంది. పోస్టర్స్ తోనే ఈ సిరీస్ అందరిలో ఆసక్తిని పెంచుతోంది. ఫ్యామిలీ ఎమోషన్స్ తో కూడిన కంటెంట్ కావడంతో ఫ్యామిలీ ఆడియన్స్ మరింత కుతూహలాన్ని కనబరుస్తున్నారు. రమేశ్ ఇందిర దర్శకత్వం వహించిన ఈ సిరీస్, ఈ నెల 25 నుంచి స్ట్రీమింగ్ కానుంది. చిక్ మగ్ ళూర్ లోని ఒక భవనంలో 'అయ్యన మనే' కుటుంబం నివసిస్తూ ఉంటుంది. ఆ ఇంటికి కోడలిగా వచ్చిన ముగ్గురు యువతులు ఒకరి తరువాత ఒకరుగా చనిపోతారు. ఈ విషయాన్ని ఆ కుటుంబ సభ్యులు దాచేస్తారు. నాలుగో కోడలిగా అడుగుపెట్టిన ఖుషి రవి, ఈ రహస్యాన్ని ఛేదించాలని అనుకుంటుంది. ఆ ప్రయత్నంలో ఆమెకి ఎలాంటి పరిస్థితులు ఎదురయ్యాయనేది కథ.

# కర్నాటకలో ప్రత్యక్షమైన ఎన్టీఆర్

## ప్రశాంత్ నీల్ సినిమా కోసం వచ్చినట్లు సమాచారం

యంగ్ టైగర్ ఎన్టీఆర్ సినిమాల కోసం అభిమానులు ఎంత ఆసక్తిగా ఎదురు చూస్తుంటారో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఆర్ఆర్ఆర్ సినిమాతో పాన్ ఇండియా స్టార్ హీరోగా పేరు ప్రఖ్యాతలు అందిపుచ్చుకున్న ఎన్టీఆర్ ఆ తర్వాత వచ్చిన దేవర చిత్రంతో ఫుల్ క్రేజ్ సంపాదించుకున్నాడు. దేవర తర్వాత ఎన్టీఆర్ ఏ హీరోతో సినిమా చేయనున్నాడు, షూటింగ్ ఎప్పుడు మొదలు పెడతాడు, ఎప్పుడు పూర్తి చేస్తాడు అనే అనుమానాలు అందరిలో ఉన్నాయి. ఇప్పుడు అభిమానుల ఆనందాన్ని రెట్టింపు చేసేందుకు యంగ్ -టైగర్ ఏప్రిల్ 22 నుంచి కర్ణాటకలో జరగనున్న షూటింగ్ లో పాల్గొననున్నాడు. ఎన్టీఆర్ హైదరాబాద్ ను వదిలి కర్ణాటకకు వెళ్లాడు. ర్ణాటక వెళ్తూ ఎయిర్‌పోర్టులో తన నిర్మాతలతో మాట్లాడుతూ కనిపించాడు. ఆ సమయంలో ఎన్టీఆర్‌ని తమ కెమెరాలలో బంధించారు. ఎన్టీఆర్ లుక్ అయితే ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. గతంలో ఎన్నడు లేనంత సన్నగా , స్టైలిష్ గా కనిపిస్తున్నాడు. జాకెట్ లాంటి షర్ట్, కళ్లకు అద్దాలు పెట్టు-కుని తన లుక్‌తో ఆకట్టుకున్నాడు ఎన్టీఆర్. పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా ఎన్టీఆర్- ప్రశాంత్ నీల్ చిత్రం తెరకెక్కుతుండగా, ఈ సినిమాలో ఎన్టీఆర్ ను నీల్ చాలా కొత్తగా ప్రెజెంట్ చేయాలని చూస్తున్నట్టు- తెలుస్తోంది. భారీ అంచనాలతో రూపొందుతున్న ఈ సినిమా ఆడియన్స్ కు నెక్స్ట్ లెవెల్ ఎక్స్‌పీరియెన్స్ ఇస్తుందని చిత్ర యూనిట్ చెప్తోంది. ఇటీ-వల ఈ హై ఓల్టేజ్ యాక్షన్ మూవీ చిత్రీకరణ హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీ-లో మొదలైంది. ఈ క్రేజీ మూవీ



సెట్స్‌లోకి ఎన్టీఆర్ ఎప్పుడెప్పుడు అడుగు పెడతాడా అని అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇప్పుడు ఆ సమయం వచ్చేసింది. ఎన్టీఆర్ సెట్స్ లో అడుగుపెట్టబోతున్న నేపథ్యంలో చిత్ర యూనిట్ సోషల్ మీడియాలో ఓ పోస్ట్ చేస్తూ.. మారణహోమానికి ముందు ప్రశాంతత.. అంటూ ఎన్టీఆర్ షూటింగ్ కోసం స్టార్ట్ అయిన వీడియోను షేర్ చేసింది. మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్లలో నవీన్ యెర్నేని, రవిశంకర్, నందమూరి కళ్యాణ్ రామ్ ఈ సినిమాను సంయుక్తంగా నిర్మిస్తున్నారు. బ్లాక్ బస్టర్ హిట్స్‌ను తెరకెక్కించిన ప్రశాంత్ నీల్ యూనిక్ మాస్ విజన్‌తో ఎన్టీఆర్‌ను సరికొత్త మాస్ అవతార్‌లో చూపించబోతున్నారు. ఇది సినీ ఇండస్ట్రీలో సరికొత్త మైలురాయిని సృష్టించనుందని అంటున్నారు.

# అసలును పోలిన నకిలీ నోట్లు

● అప్రమత్తం చేసిన కేంద్ర హోంశాఖ



**న్యూఢిల్లీ,ఏప్రిల్21( వెలుతురు):**
దేశంలో దొంగనోట్ల చెలామణి కలకలం రేపుతోంది. దొంగనోట్ల తయారీ దారులు అత్యంత పకడబ్బందీగా ముద్రణ చేస్తునట్లు తెలుస్తోంది. నోట్ల రద్దు తరవాత వాటిని చాలవరకు కంట్రోల్ చేసినా, అడపాదడపా పట్టుబడుతూనే ఉన్నాయి. తాజాగా అత్యాధునిక టెక్నాలజీ వాడి తయారుచేసిన రూ.500 దొంగనోట్లు చెలామణిలోకి వచ్చినట్లు కేంద్ర హోంశాఖ హెచ్చరికలు జారీ చేయడం మరింత కలకలం రేపింది. ప్రజలు వీటి విషయంలో అప్రమత్తంగా ఉండాలని పేర్కొంది. ఈ సమాచారాన్ని డీఆర్ఐ, ఎఫ్ఐయూ, సీబీఐ, ఎన్ఐఏ, సెబీతో కూడా పంచుకొంది. ఆ దొంగనోట్ల ప్రింటింగ్, నాణ్యత చాలావరకు అసలు నోట్లులాగే ఉన్నట్లు వెల్లడించింది. వాటిని గుర్తించడం కూడా చాలా క్లిష్టంగా మారిందని వెల్లడించింది. ఈ చిన్న తప్పును గుర్తించాలంటే ఆ నోటును క్షుణ్ణంగా పరీక్షించాల్సి ఉంటుందని పేర్కొంది. ఇలాంటి నకిలీ నోట్లు అత్యంత ప్రమాదకరమని వెల్లడించింది. వీటి విషయంలో ఆర్థిక సంస్థలు, బ్యాంకులు, ఏజెన్సీలను అప్రమత్తంగా ఉంచినట్లు– అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే పెద్ద సంఖ్యలో ఇవి మార్కెట్లో ఉన్నాయని హెచ్చరించారు. మార్కెట్లో మొత్తం ఎన్ని ఉన్నాయో గుర్తించడం కష్టమని ఉగ్ర ఫైనాన్స్‌పై దర్యాప్తు చేస్తున్న ఓ అధికారి చెప్పారు. ప్రజలు, వ్యాపార సంస్థలు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. దీంతో ఇప్పుడు ప్రజలు కూడా అసలేదో, నకిలీ ఏదో తెలుసుకోలేక కంగారు పడాల్సిన దుస్థితి ఏర్పడింది.

# జార్ఖండ్‌లో ఎన్‌కౌంటర్

● 8మంది మావోయిస్టుల మృతి



**రాంచీ,ఏప్రిల్21( వెలుతురు):**
జార్ఖండ్‌లోని బొకారో జిల్లాలో మావోయిస్టులు, భద్రతాబలగాలకు మధ్య ఎదురుకాల్పుల్లో 8మంది మృతిచెందారు. ఈ ఎన్‌కౌంటర్‌లో ఎనిమిది మంది మావోయిస్టులు మృతిచెందారు. సోమవారం తెల్లవారుజామున బొకారో జిల్లాలోని లాల్‌పానియా ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నరన్న సమాచారంతో సీఆర్‌పీఎఫ్‌కు చెందిన 209 కమాండో బెటాలియన్ ఫర్ రిసొల్యూట్ యాక్షన్ (కోబ్రా) దళాలు, స్థానిక పోలీసులు సంయుక్తంగా కూంబింగ్ చేపట్టారు. ఈ క్రమంలో ఉదయం 5.30 గంటల సమయంలో లుగు కొండల ప్రాంతంలో భద్రతా బలగాలకు మావోయిస్టులు ఎదురుపడ్డారు. దీంతో ఇరు పక్షాల మధ్య కాల్పులు జరిగాయి. పోలీసుల కాల్పుల్లో 8 మంది మావోయిస్టులు చనిపోయారని సీఆర్‌పీఎఫ్ అధికారులు వెల్లడించారు. మృతులను గుర్తించాల్సి ఉందని తెలిపారు. ఘటనా స్థలంలో ఎస్ఎల్ఆర్, ఇన్సాస్ రైఫిళ్లతోపాటు– భారీగా ఆయుధాలు స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. ఆ ప్రాంతంలో కాల్పులు ఇంకా కొనసాగుతున్నాయని వెల్లడించారు. కాగా, ఈ నెల 14న జార్ఖండ్‌లోని పశ్చిమ సింఘ్‌భమ్ జిల్లాలో 11 మావోయిస్టు బంకర్లను భద్రతా బలగాలు ధ్వంసం చేసిన విషయం తెలిసిందే. సీఆర్‌పీఎఫ్, స్థానిక పోలీసులు కూంబింగ్ నిర్వహిస్తుండగా బాక్రబేదా అటవీ ప్రాంతంలో రెండు ఐఈడీలను గుర్తించారు. వాటిని బాంబు స్కాడ్ సిబ్బంది నిర్వీర్యం చేసిన విషయం తెలిసిందే.

# తమిళనాట మారుతున్న సమీకరణాలు

● విజయ్ పార్టీ టివికె ఎన్‌డిఎలో చేరుతుందన్న ప్రచారం

**చెన్నై, ఏప్రిల్21( వెలుతురు):**



తమిళనాట కాలుమోపేందుకు ఇప్పటికే అన్నా డిఎంకెతో జట్టుకట్టిన బిజెపి మరిన్ని అవకాశాల కోసం ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఈ క్రమంలో అక్కడ ఇటీవలేపార్టీ పెట్టిన నటుడు విజయ్‌ను కూడా బుట్టలో వేసుకునే ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. తమిళనాడులో వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. అధికార–ప్రతిపక్షాలు అధికారం కోసం వ్యూహాలు– ప్రతివ్యూహాలు రచిస్తున్నాయి. ఇక నటుడు విజయ్ కొత్త పార్టీ స్థాపించారు. టీవీకే (తమిళగ వెట్రి కళంగం) పార్టీ కూడా ఈసారి ఎన్నికల కదనరంగంలోకి దిగుతోంది. టీ–వీకే అధినేత విజయ్‌పై ఇటీవల అనేక కథనాలు వెలువడుతున్నాయి. సొంతంగా కాకుండా.. మరో పార్టీతో జత కట్టి ఎన్నికల్లోకి దిగుతారని ప్రచారం సాగుతోంది. ఆ దిశగా చర్చలు కూడా సాగుతున్నట్లు ప్రస్తుతం వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. టీ–వీకే.. ఎన్డీఏ కూటమిలో చేరబోతున్నట్లు ప్రచారం సాగుతోంది. అయితే ఎన్నికల పొత్తులపై డిసెంబర్‌లో నిర్ణయం తీసుకునే ఛాన్స్ ఉన్నట్లుగా తెలుస్తోంది. ఇదిలా ఉంటే త్వరలోనే విజయ్ రాష్ట్ర వ్యాప్తంగా యాత్ర చేపట్టబోతున్నట్లు సమాచారం. ఆ యాత్ర ముగిసిన తర్వాత.. ఏ పార్టీతో ముందుకు వెళ్తారన్నది తెలిసేది అప్పుడేనని ఆ పార్టీ నేతలు అంటున్నారు. ఒకవేళ ఎన్డీఏ కూటమిలో విజయ్ చేరతే.. దానికి విజయ్‌నే నాయకత్వం వహిస్తారని ఆ పార్టీ కార్యదర్శి ఆదవ్ అర్జున్ పేర్కొన్నారు. ఇప్పటికే బీజేపీ–ఏఐడీఎంకే పొత్తు పెట్టుకున్నాయి. ఒకవేళ విజయ్ కూడా కూటమిలో చేరితే.. ఆయనకు కీలక భూమిక పోషించే అవకాశాలు ఉన్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఆయనను ముందు పెట్టి.. అధికారంలోకి రావాలని బీజేపీ భావిస్తున్నట్లు– సమాచారం. మరీ.. ఏపీ కూటమి ఫార్ములా.. తమిళనాడులో కూడా వర్క్ అవుట్ అవుతుందో.. లేదో మరిన్ని రోజులు ఆగాల్సిందే. తమిళనాట అడుగు పెట్టాలంటే ఎపి తరహాలో పట్టున్న పార్టీలను కలుపుకుని పోవాలని బిజెపి యోచిస్తోంది. విజయ్ పార్టీతో జతకడితే డిఎంకెకు కూడా చెక్ పెట్టవచ్చని అనుకుంటున్నారు.

# అమెరికా ఉపాధ్యక్షుడి రాకపై వ్యతిరేకత

● రైతుసంఘం ఆధ్వర్యంలో నిరసనలు





**ఏలూరు, ఏప్రిల్21( వెలుతురు):**
అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ భారతదేశ పర్యటన వేళ.. ఆయన పర్యటనకు వ్యతిరేకంగా రైతులు ఆందోళనలు నిర్వహించారు.. ద్వైపాక్షిక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కోసం వస్తున్న అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ భారతదేశ పర్యటనను వ్యతిరేకిస్తూ వాన్స్ గో బ్యాక్.. భారతదేశం అమ్మకానికి లేదు అనే నినాదంతో అఖిల భారత కిసాన్ సభ ఇచ్చిన దేశవ్యాప్త పిలుపు మేరకు.. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ద్వారకాతిరుమల మండలం ఎం.నాగులపల్లిలో పాల కేంద్రం వద్ద రైతులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అమెరికా పాలు వద్దు.. అమెరికాతో వాణిజ్య ఒప్పందాలతో వ్యవసాయ రంగాన్ని నాశనం చేయవద్దు అంటూ నినాదాలు చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదేశాలకు తలొగ్గి, వ్యవసాయ ఉత్పత్తులతో సహా అమెరికా ఉత్పత్తులకు సంబంధించిన సుంకాలు, సుంకంయేతర అడ్డంకులను తగ్గించే ప్రణాళికలతో ముందుకు సాగుతున్నారన్నారని రైతులు మండి పడ్డారు.. ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం పాడి రైతులకు మరణ శాసనం కానున్నదని ఆందోళన వ్యక్తం చేశారు.

సుంకాలు మరియు మార్కెట్ పరిమితులు తొలగిస్తే భారతదేశానికి అమెరికా పాడి ఉత్పత్తులు మన దేశానికి దిగుమతి అయ్యి పాడి రైతులు తీవ్రంగా నష్టపోతారని చెప్పారు. అమెరికా నుండి చౌ–కై–న పత్తి, సోయాబీన్, మొక్కజొన్న, ఆపిల్ మొదలైన వాటిని భారతదేశంలోకి డంప్ చేయడానికి, మన మార్కెట్‌ను ముంచెత్తడానికి జరుగుతున్న వాణిజ్య చర్చలు మన వ్యవసాయరంగాన్ని దెబ్బతీయడమేనని విమర్శించారు. ఇది రైతులు కష్టపడి పండించిన పంటల ధరల పతనానికి దారి తీస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. చైనా, కెనడా, మెక్సికో వంటి దేశాలు ట్రంప్ సుంకాలను దృఢంగా తిప్పికొట్టి తమ ఆర్థిక ప్రయోజనాలను కాపాడుకోవడానికి ఏకతాటిపైకి వచ్చినప్పటికీ, మన కేంద్ర ప్రభుత్వం లొంగిపోయి అమెరికాకు ఊడిగం చేస్తోందన్నారు. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ మన దేశ పర్యటన బహుళజాతి కంపెనీలకు భారీ లాభాలు కట్టబెట్టి, మన దేశ రైతాంగ ప్రయోజనాలకు తీవ్ర నష్టం కలిగిస్తుందన్నారు. మన దేశ రైతాంగానికి తీవ్రంగా నష్టం కలిగించే అమెరికాతో భారత్ ద్వైపాక్షిక స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలను వ్యతిరేకించాలని కోరారు రైతులు.

# కారుమూరి మెడకు 690 కోట్ల టీడీఆర్ స్కాం



**ఏలూరు. ఏప్రిల్21( వెలుతురు):**
ఈ స్కాంలో మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు మొత్తం 754 కోట్ల రూపాయల విలువచేసే బాండ్లు జారీ చేస్తే అందులో దాదాపు 691 కోట్ల రూపాయల మేర అవినీతికి పాల్పడినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు ఏలూరు జిల్లా వైసీపీ ఆత్మీయ సమావేశంలో ఆయన చేసిన హాట్ కామెంట్స్ ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో ప్రకంపనలు రేపుతున్నాయి. ఆయన చేసిన కామెంట్స్ కూటమి ప్రభుత్వంతో పాటు మళ్ళీ పాత కేసులను బయటకు తోడేలా చేసేయంటూ టాక్ విన్పిస్తోంది.ఇటీవల ఎంపీపీ ఎన్నికల సమయంలో టిడిపి నాయకులు చేసిన వ్యవహారాన్ని ప్రస్తావిస్తూ, రాష్ట్రంలో వైసిపిపై దాడులు చేస్తే మళ్లీ తాము అధికారంలోకి వచ్చిన తర్వాత గుంటూరు వరకు ఇంటి నుండి బయటకు లాగి కొడతామనీ, గుంటూరు తర్వాత నరికి చంపేస్తామని కారుమూరి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ఏపీలో పెను దుమారాన్నే రేపుతున్నాయి. ఈ కామెంట్స్ పై ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన కూటమి నేతలంతా తీవ్రంగా స్పందించారు. తణుకు నియోజవర్గంలో కొందరు టిడిపి నాయకులు కారుమూరి వల్ల తమకు ప్రాణహాని ఉందంటూ పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదులు కూడా చేశారు.ఎప్పుడు సైలెంట్ గా ఉండే కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ సైతం కారుమూరి వ్యాఖ్యలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నరసాపురంలో జరిగిన సభలో మాట్లాడుతూ.. రాజకీయ నాయకులు ఇలాంటి వ్యాఖ్యలు చేయడం మంచిది కాదన్న హెచ్చరించిన వర్మ.. ఆ తర్వాత పాలకొల్లు నియోజకవర్గంలో జరిగిన సభలో మాత్రం కారుమూరిపై అగ్గిమీద గుగ్గిలం అయ్యారు. ఎన్డీఏ కూటమి పార్టీల కార్యకర్తల జోలికి వస్తే చేతులు, కాళ్లు నరికేస్తానంటూ కేంద్రమంత్రి ఘాటుగా వ్యాఖ్యలు చేశారు.ఎవరినైనా చంపడానికి చేతులు లేకుండా, నడవడానికి కాళ్లు లేకుండా చేస్తానంటూ కారుమూరిని హెచ్చరించారు. TDR బాండ్ల స్కాంలో వందల కోట్లు అవినీతి చేసిన కారుమూరి నాగేశ్వరరావు త్వరలో జైలుకెళ్లడం ఖాయం అన్నారు. అయితే వర్మ చేసిన వ్యాఖ్యలు చూస్తుంటే ఇక కారుమూరి నాగేశ్వరరావు జైలుకి వెళ్లడం తప్పుదంటూ రకరకాల టాక్స్ పొలిటికల్ సర్కిల్స్ లో విన్పిస్తున్నాయి. నెక్స్ట్ లిస్టులో కారుమూరి పేరు ఉందంటూ ఇప్పుడు అంతా చర్చించుకుంటున్నారట. TDR బాండ్ల స్కాంలో వందల కోట్లు అవినీతికి కారుమూరి పాల్పడ్డారంటూ కేంద్ర మంత్రి వర్మ చేసిన కామెంట్లు ఇప్పుడు హాట్ టాపిగ్గా మారాయి. టీడీఆర్ బాండ్ల స్కాంలో అసలేం జరిగిందంటూ ఇప్పుడు అంతా ఆరా తీస్తున్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో పౌరసరఫరాల శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన కారుమూరి..తన సొంత నియోజకవర్గమైన తణుకు పట్టణంలో అభివృద్ధి పేరుతో భారీ ఎత్తున సేకరించిన భూములపై ప్రస్తుత తణుకు ఎమ్మెల్యే అరిమిల్లి రాధాకృష్ణ ఆరా తీస్తున్నారంట.తణుకు మున్సిపాలిటీలో టీడీఆర్ బాండ్ల స్కాంపై ఇప్పటికే ఏసీబీ దర్యాప్తు చేస్తోంది. వాస్తవానికి 2014 నుండి 19 వరకు అప్పటి తణుకు ఎమ్మెల్యే రాధాకృష్ణ తణుకు పట్టణ అభివృద్ధి కోసం 6వేల గజాలకు బాండ్లు ఇచ్చారు. అయితే 2019 నుండి 24 వరకు అప్పటి ఎమ్మెల్యేగా ఉన్న కారుమూరి నాగేశ్వరరావు ఏకంగా 6 లక్షల గజాల వరకూ బాండ్లు ఇవ్వడంతో తీగలాగితే డొంక కదిలింది అన్నట్లు రాష్ట్రంలోనే భారీగా టీడీఆర్ బాండ్స్ స్కాం బయటపడేందుకు కారణమైందట.ఈ స్కాంలో మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు మొత్తం 754 కోట్ల రూపాయల విలువచేసే బాండ్లు జారీ చేస్తే అందులో దాదాపు 691 కోట్ల రూపాయల మేర అవినీతికి పాల్పడినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీనిపై ఇప్పటికే ఏసీబీ విచారణ పూర్తయిందని..త్వరలోనే నివేదికను ప్రభుత్వానికి సమర్పించే అవకాశం ఉందట. అయితే ఏసీబీ నివేదికలో కారుమూరి అవినీతికి పాల్పడినట్లు రుజువైతే ఆయన జైలుకెళ్లడం తప్పదనే చర్చ జరుగుతోంది. అయితే ఏసీబీ సమర్పించే నివేదికలో ఏముందనే దానిపై ఇప్పుడు సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# పెద్దిరెడ్డికి టీడీపీ నేతల అండలు...?

**తిరుపతి, ఏప్రిల్21( వెలుతురు):**
ఏంటో వీళ్లు పట్టించుకోవడం లేదా.. లేక చేతకావడం లేదా.. లేక క్యాష్ కొట్టినోడిని క్షమించేస్తున్నారా.. ఇదే కూటమి ప్రభుత్వంపై ఆ పార్టీల కార్యకర్తలే విసురుతున్న మాటలు. మొదటి ఆరు నెలలు అయితే ఏకిపారేశారు. తర్వాత కాస్త కేసులు ఒక్కోరిపై పెడుతున్న కొద్దీ .. కొంచెం కొంచెం చల్లబడ్డారు. కాని ఆ కేసులు నడుస్తున్న తీరు చూసి మళ్లీ ఫైరవుతున్నారు. అదేమంటే టీడీపీ నేతలేమో మేం పద్ధతిగా వెళుతున్నాం.. వైసీపీలాగా అరాచకంగా, కక్షగట్టి చేయం అంటూ సుభాషితాలు చెబుతున్నారు. లేటెస్టుగా పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి వ్యవహారంలో ప్రభుత్వంపై ఇలాంటి విమర్శలే వస్తున్నాయి.హైకోర్టు ముందస్తు బెయిల్ ఇస్తే.. సుప్రీంకోర్టులో కేవియెట్ ఎందుకు వేయలేదని.. అసలు బెయిల్ ఇచ్చే సమయంలో ప్రభుత్వం తరపు లాయర్ సరిగా వ్యవహరించలేదని.. సోషల్ మీడియాలో కూటమి కార్యకర్తల మధ్యే పెద్ద వార్ నడుస్తుంది. సమర్ధించుకునేవారు కొందరు.. ప్రశ్నించేవారు మరికొందరు.. మొత్తం మీద రచ్చ నడుస్తోంది. ఇప్పుడు మిథున్ రెడ్డి లిక్కర్ స్కామ్ కేసులో విచారణకు హాజరవుతున్నారు. తన విచారణను లాయర్ల సమక్షంలో చేయాలని.. వీడియో రికార్డింగ్ చేయించాలని హైకోర్టులో పిటిషన్ వేశారు మిథున్ రెడ్డి. దీనిపై కూడా ప్రభుత్వం తరపు లాయర్లు సరిగా వాదించలేదనేదే విమర్శ. అసలు పెద్దిరెడ్డి ఫ్యామిలీతో కుమ్మక్కయ్యారా అంటూ సోషల్ మీడియాలో సర్క్యులేషన్ నడుస్తోంది.ఇక్కడ సమస్య ఏంటంటే%ా% కేసులు ఎదుర్కొంటున్న వైసీపీ పార్టీ నేతలంతా క్యాష్ పార్టీలే. మామూలు క్యాష్ పార్టీలు కాదు%ా% ఎవరిని కొట్టాలన్నా క్యాష్ తోనే కొట్టే బ్యాచ్. క్యాష్ కొడితే దెబ్బ తగిలినా నవ్వుతూ తీసుకునే బాపతు మన వ్యవస్థలో చాలా ఎక్కువ మంది ఉన్నారు. పోలీసులు, లాయర్లు, అధికారులు.. అన్ని చోట్లా ఈ కల్చర్ ఉంది. బోరుగడ్డ అనిల్ విషయంలో అదే జరిగింది. పోలీసులు డబ్బులు తీసుకుని వాడికి రాచమర్యాదలు చేశారు.. ఆ వీడియోలు బయటకు రావడంతో జాగ్రత్తపడ్డారు. ఆఖరికి బోరుగడ్డ బెయిల్ కోసం పెట్టిన పేపర్లు కూడా ఫేక్ అని హైకోర్టు తేల్చింది కాని.. పోలీసులు కాదు.అంతెందుకు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిపై భూకబ్జా ఆరోపణలు ఎన్ని వచ్చాయి? అటవీ భూములు, అసైన్డ్ భూములు ఆక్రమించినట్లు కంప్లయింట్లు చాలామంది చేశారు. మదనపల్లి తహశీల్దార్ ఆఫీసులో అగ్ని ప్రమాదం జరిగితే హెలికాప్టర్ లో అధికారులను పంపిన ప్రభుత్వం.. తర్వాత మాత్రం దాని గురించి పెద్దగా పట్టించుకున్నది. నెలల తర్వాత పెద్దిరెడ్డికి నోటీసులు ఇవ్వడానికి వెళ్లారు.. ఆయన లేరని వెనక్కి వచ్చేశారు. అలా నడుస్తోంది వ్యవహారం. అసలు భూములు ఆ రేంజులో కొట్టేసిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని.. అది కూడా ఆయన భార్య పేరు మీద



డాక్యుమెంట్లు దొరికాక కూడా .. ఆయనను టచ్ చేయకపోవడం ఎలాంటి సిగ్నల్స్ ఇస్తుందని కొందరు ప్రశ్నిస్తున్నారుపెద్దిరెడ్డి కుటుంబం వరకు టీడీపీలోనే ఓ పెద్ద ఫ్రెండ్ ఉన్నాడన్నది చాలామందికి తెలుసు. ఆయనో టీడీపీ అనుకూల మీడియా అధినేత. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడే ఆయన చానెల్ లో పెద్దిరెడ్డిపై ఈగ వాలనివ్వలేదు. ఇక కూటమి వచ్చాక ఆయనను కాపాడే లాబీయింగ్ నడిపించారని ప్రచారం జరుగుతోంది. అయితే మరో పెద్ద టీడీపీ అనుకూల మీఢియా ఈ విషయం తెలిసి.. పెద్దిరెడ్డిని టార్గెట్ చేసి వార్తలు వరుసగా ఇచ్చింది. దీంతో అందరూ అది ఇవ్వక తప్పలేదు.. ప్రభుత్వం, అధికారులు స్పందించక తప్పలేదు. కాని పెద్దిరెడ్డి ఫ్రెండ్ లాబీయింగ్ గట్టిగానే పని చేస్తున్నట్లు ఉంది. అందుకే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని టచ్ చేయడం ఇంకా లేటు అవుతుంది.ఎందుకంటే ఈ స్కామ్ లో జగన్ ను అరెస్ట్ చేయడమే కూటమి ప్రభుత్వ టార్గెట్. అందుకే అలా జరుగుతోంది. లేదంటే మిథున్ రెడ్డిని కూడా పెద్దాయన రామచంద్రారెడ్డి కోరిక మేరకు వదిలేసేవారేమో. ఏమైనా క్యాష్ కొడితే ఎలాంటివాడినైనా వదిలేస్తారు అనే నానుడి మాత్రం కూటమి ప్రభుత్వంలో గట్టిగా వినిపిస్తోంది. కాకపోతే క్రిమినల్ కేసులు మాత్రమే దానికి మినహాయింపు. అందులోనూ కొందరు నేతలకు మాత్రమే ఆ మినహాయింపు. మరి తప్పు చేసిన వైసీపీ నేతలకు శిక్షలు వేయించి తన ప్రాతివత్యం టీడీపీ నిరూపించుకుంటుందో లేదో చూడాలి మరి.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com